గత వారం రోజులు పై విశ్లేషణ (vertical)
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

6-12-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 306, పేజీలు : 10+4 వెల : 6.50

'ఇండియా' కూటమి భేటీకి పలు పార్టీలు డుమ్మా 5లో

అత్యంత సురక్షిత నగరం కోల్‌కతా



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో పైకప్పులు ఎగిరిపోయిన ఇండ్లు



కృష్ణాజిల్లాలో వరదనీటిలో మునిగిన పంటపొలాలు



జంగారెడ్డిగూడెంలో నీట మునిగిన వరిపంట

## తేరుకున్న తిరుపతి జిల్లా

**తిరుపతి, డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** నాలుగురోజులు తిరుపతిజిల్లా ప్రజల జనజీవనంస్తంభింపజేసి, కాలువలు,చెరువులు, నదులు పొంగి ప్రవహించేలా జలమయం చేసిన మిచౌంగ్ తుఫాన్ మంగళవారం ఉదయం తీరం దాటడంతో తిరుపతి జిల్లాలో వర్షం వీడింది. మంగళవారం నెల్లూరు-బాపట్లవద్ద తీరం దాటడంతో తిరుపతి జిల్లా వర్షం బారినుండి తేరుకుంది. ఉదయం నుండి మేఘావృతమైనప్పటికీ చినుకుపడలేదు. మధ్యాహ్నం 3గంటల ప్రాంతంలో సూర్యుడు కనిపించడంతో ప్రజలు కొంత వరదనుండి తేరుకున్నారు. ముఖ్యంగా తుఫాన్‌తో భారీ వరదలతో తిరుమల కొండల్లోంచి వరదనీరు ఉధృతంగా ప్రవహించడంతో తిరుమలలోని ఐదు జలాశయాలు నిండాయి. గేట్లు ఎత్తివేయడంతో వరదనీరు తిరుపతిలోని కపిలతీర్థం జలాశయంకు ఉధృతంగా చేరుతోంది. ఈ నీరు తిరుపతి చుట్టుపక్కల చెరువుల్లోకి చేరింది. లోతట్టు ప్రాంతాలన్నీ పూర్తిగా జలమయంగా మారాయి. కాలనీలు నీటిలో మునిగాయి. గతం కంటే ఈవరదలకు కొన్ని కాలనీలు వర్షంనీటి నుండి విముక్తి లభించింది. గత రెండురోజులుగా కురిసిన భారీ వర్షాలకు తిరుపతి పరిసరాల్లోనే 30సెంటీమీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి జిల్లాలో 5,994మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి నగరంలోనే 120.2 మిల్లీమీటర్లు, రూరల్‌లో 98.4 మిల్లీమీటర్లు, రేణిగుంట 104.2, గూడూరులో 271.6మిల్లీ మీటర్లు, నాయుడుపేట 241.4, శ్రీకాళహస్తి 226.4 మిల్లీ మీటర్లు, సూళ్లూరు ≫2

# మిచౌంగ్ తుపాను కల్లోలం

స్తంభించిన జనజీవనం - రవాణా వ్యవస్థ అస్తవ్యస్తం

వంద కి.మీ వేగంతో ఈదురుగాలులు

రెండు లక్షలకు పైగా హెక్టార్లలో పంట నష్టం

134 రైళ్లు, 50 విమాన సర్వీసులు రద్దు

ఉద్యాన పంటలకు తీరని నష్టం

నాలుగు మీటర్ల ఎత్తు ఎగసిన సముద్రపు అలలు

విద్యుత్‌కు తీవ్ర అంతరాయం

5 జిల్లాల్లో తుపాను విధ్వంసం

బాపట్లకు సమీపంలో తీరం దాటిన తుపాను



ఏలూరు జిల్లాలో నీట మునిగిన వరిపనలు



అన్నమయ్య జిల్లాలో తుపాను ధాటికి నేలకొరిగిన అరటితోటలు

**విజయవాడ, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** మిచౌంగ్ తుఫాను రాష్ట్రాన్ని కుదిపివేసింది. రెండు రోజుల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలకు ఐదుజిల్లాలు అల్లాడిపోయాయి. చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు భారీ నష్టం సంభవించింది. రహదారులు కొట్టుకుపోవడంతో అనేక ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. సముద్రతీర ప్రాంతంలో సుమారు నాలుగు మీటర్ల మేర రాకాసి అలలు ఎగసి పడ్డాయి. గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడంతో విద్యుత్ స్థంభాలు నేలకొరిగిపోగా,ఇళ్ల పైకప్పులు లేచిపోయాయి. ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రారంభమైన వర్షం ఏకధాటిగా మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. మచిలీపట్నం, నిజాంపట్నం పోర్టుల్లో పదో నెంబరు, కాకినాడ పోర్టులో 9వనెంబరు ప్రమాద హెచ్చరిక సూచిక ఎగురవేశారు. బాపట్లకు సమీపంలో తీరందాటడంతో తుఫాను తీవ్రత కొంతతగ్గింది. ఎన్‌డిఆర్‌ఎఫ్, ఎస్‌డిఆర్‌ఎఫ్ దళాలు రంగంలోకి దిగి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. విశాఖ పట్నం నుంచి నేవీ బృందాలు రంగంలో దిగాయి. కృష్ణా జిల్లాలో 25మండలాల్లో తుఫాను ప్రభావం చూపించింది. 68 వేల హెక్టార్లలో వరి, 212 హెక్టార్లలో పత్తి, 162 హెక్టార్లలో మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నట్లు అంచనా. ప్రభుత్వ ఆదేశాల మేరకు తుఫాను ప్రభావం ఉన్న అన్ని జిల్లాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటుచేశారు. 11వేల మందిని ఈ కేంద్రాలకు తరలించారు. 22 కోట్ల రూపాయలను తక్షణ సహాయక చర్యలకు కేటాయించారు. నాలుగు లక్షల టన్నుల ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నట్లు చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి తెలిపారు. భారీ వర్షాలతో తిరుమల ఘాట్ రోడ్డు మార్గంలో ఆంక్షలు విధించారు. ద్విచక్రవాహనాలను రాత్రి 8 గంటల వరకు మాత్రమే అనుమతి ఇచ్చారు. తుఫానుతో రైల్వే శాఖ అప్రమత్తం అయ్యింది. హైదరాబాద్ నుంచి దక్షిణాదికి వెళ్లే రైళ్లను రద్దు చేశారు. ఉత్తరాది నుంచి వచ్చే రైళ్లను హైదరాబాద్‌లో నిలిపివేశారు.మొత్తం 134రైళ్లను పాక్షికంగాను, పూర్తిగాను రద్దు చేశారు. నెల్లూరుజిల్లాలో సోమశిలకు వరదనీరు పోటెత్తింది. ఈ జలాశయానికి సాయంత్రం వరకు సుమారు 32 టిఎంసిల నీరు చేరింది.

తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు, మంత్రులు, శాసన సభ్యులు సహయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. సీఎం జగన్ తుఫాను పరిస్థితులపై ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నారు. సమాచారశాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, జోగి రమేష్ తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, ఉమ్మడి కృష్ణాజిల్లాల్లో వర్షం ప్రభావంతో పంటల కు తీరని నష్టం వాటిల్లింది. తుఫాను ≫2

# దెబ్బతిన్న ధాన్యానికి పరిహారం



రైతులకు భరోసా ఇచ్చిన సీఎం జగన్

తుపాను సహాయక చర్యలపై అధికారులతో సమీక్ష

211 సహాయక శిబిరాల్లో 9,500 మందికి ఆశ్రయం

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాను ప్రభా విత జిల్లాలతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లో భారీ వర్షాలు కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం కచ్చితంగా నష్ట పరిహారాన్ని అందిస్తుందని సీఎం జగన్ స్పష్టం చేసారు. ధాన్యం విషయంలో రైతులు ఆందోళన చెందనవసరం లేదని,ఏ స్థితిలో ఉన్నా ప్రభుత్వం కొనుగోలు చేస్తోందన్నారు.చేతికి అంది వచ్చిన ఇతర వ్యవసాయ ఉత్పత్తులను ప్రభుత్వం తగిన గిట్టుబాటు ధరను చెల్లించి కొనుగోలు చేస్తోందన్నారు.ఈ విషయంలో రైతులు ఆందోళన చెందకుండా గట్టి భరోసాను ఇవ్వా లన్నారు.సైక్లోన్ ఎఫెక్ట్ ఉన్న చోట్ల సహాయక చర్యలు ముమ్మరం గా ఉండాలన్నారు. తుఫాను బాధిత ప్రాంతాలో సహా యకార్యక్రమాలపై మంగళవారం ఉదయం సీఎం జగన్ తన మజిలీ కార్యాలంలో ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తుఫాను పరిస్థితులపై ఆయన అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. నెల్లూరు-కావలి మధ్య సగం ల్యాండ్‌పాల్, సగం సముద్రంలో తుఫాను గమనం ఉందని అధికారులు తెలిపారు,చీరాల బాపట్లమధ్య పయనించి అక్కడ తీరం దాటుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. తిరుపతి.నెల్లూరు జిల్లాలో తుఫాను ప్రభావం నేటి ఉదయం నుంచి తగ్గుముఖం పడుతుందన్నారు. తిరుపతి,నెల్లూరు జిల్లాలో తుఫాను సహాయక చర్యలు జోరుగా కొనసాగుతున్నాయని తెలిపారు.ప్రకాశం,గుంటూరు, కృష్ణా తదితర జిల్లాల కలెక్టర్లును అప్రమత్తం చేసామన్నారు. ఇప్పటి వరకు 211 సహాయక శిబిరాల్లో సుమారు 9500 మంది ఉన్నారని వెల్లడించారు.వారందరికి మంచి సదుపాయాలు అందించాలని సీఎం ఆదేశించారు.నెల్లూరు.తిరుపతి సహా తుఫానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో కరెంటు సరఫరా వ్యవస్థను యుద్ధప్రతిపాదికన పునరుద్ధరించాలని సీఎం ఆదేశించారు. మనుషులు,పశువులు మరణించినట్లు సమాచారం అందితే 48గంటల్లో పరిహారం అందించాలని సీఎం జగన్ ఆదేశించారు.తుఫాను తగ్గిన వెంటనే వెంటనే పంట నష్టానికి సంబంధించి ఎన్యుమరేషన్ కుడా ప్రారంభం కావాలన్నారు. గ్రామ,వార్డు సచివాలయాల, వాలంటీర్ వ్యవస్థలను వాడుకుని రేషన్ పంపిణీ సమర్ధవంతంగా చేపట్టాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశించారు. తుఫాను సహయక శిబిరాల్లో ఉన్న పునరావాశితలకు మంచి ఆహారం, నీరు, పాలు అందించాలన్నారు. విధిగా ప్రతి శిబిరంలో వైద్యుసేవలు అందుబాటులో ఉండా లన్నారు.తక్షణ సహాయక చర్యల కోసం రూ.రెండు కోట్లు చొప్పున తుఫాను ప్రభావిత జిల్లాలకు కేటాయించామని తెలిపారు.తుఫాను ప్రాంతాలో రవాణా వ్యవస్థ దెబ్బతినకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు.రెవెన్యూ, విపత్తునిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి,సాయిప్రసాద్,సీసీఎల్‌ఏ కార్యదర్శి ఇంతియాజ్, సీఎంవో అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.



## తుపాను బాధితులకు అన్నం పెట్టలేరా?

ప్రభుత్వానికి సన్నద్ధతా లేదు... బాధితులకు సాయమూ లేదు: చంద్రబాబు

**అమరావతి, డిసెంబర్ 5, ప్రభాతవార్త ప్రతినిధి:** తుఫాన్ బాధిత ప్రజలకు తక్షణమే అవసరం అయిన ఆహారం, నీరు, షెల్టర్ ఇవ్వటంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు అన్నారు. తుఫాన్‌పై ప్రభుత్వ సన్నద్ధతా లేదని బాధితులకు సాయం లేదని అన్నారు. మిచౌంగ్ తుఫాన్ బాధిత గ్రామాలకు చెందిన కొందరు ప్రజలతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. ప్రభుత్వ సాయంపై ఆరా తీశారు.తమకు కనీసం భోజనం కూడా పెట్టలేదని, ప్రభుత్వం స్పందన సరిగాలేదని వివిధ ప్రాంతాల్లోని ప్రజలు చంద్రబాబుకు తెలిపారు. తుఫాన్ ప్రభావంపై దాదాపు 12వేలమంది పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులపై నాయకులతో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ఉన్న నాయకుల ద్వారా పలు గ్రామాల ప్రజలతో చంద్రబాబు మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడకుండా, పార్టీ నాయకులు, కార్యకర్తలు, బాధిత ప్రజలకు అండగా ఉండాలని సూచించారు. వెంటనే భోజనం, మంచినీరు అందేలా చూడాలని నేతలకు చెప్పారు. ఈ కష్ట సమయంలో చేతనైన సాయం ద్వారా ప్రజలకు అండగా నిలవాలన్నారు. ఈ ప్రభుత్వం మాటలు కోటలు దాటుతున్నా.. చేతలు గడప దాటడం లేదన్నారు. దీనికి క్షేత్రస్థాయి పరిస్థితులే నిదర్శనమని మండిపడ్డారు. ఈ స్థాయి విపత్తు అని ముందే తెలిసినా ప్రజలను అలర్ట్ చేయటంలో విఫలమయ్యారని, వ్యవస్థల నిర్వీర్యం వల్లనే నేడు ఈ దుస్థితి అన్నారు.

**హుద్‌హుద్, తిత్లీ తుఫాన్ల సమయంలో ప్రత్యేక జీవోలతో సాయం:** విపత్తుల సమయంలో రైతులను ఆదుకోవటానికి టిడిపి ≫2

## తెలంగాణ కొత్త సీఎంగా రేవంత్



పలువురు సీనియర్లు పోటీపడినా ఆయన్నే ఎంపిక చేసిన కాంగ్రెస్ అధిష్టానం

**హైదరాబాద్,డిసెంబర్5,ప్రభాతవార్త:** తెలంగాణ కొత్త ముఖ్యమంత్రి ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. తెలంగాణ కొత్త ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని ఎంపిక చేస్తూ కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తీసుకొంది. ముఖ్యమంత్రి గా రేవంత్‌రెడ్డి పేరు ప్రకటించగానే ఆయన ఢిల్లీకి బయలుదేరారు. తెలంగాణ సిఎల్‌పి నేతగా రేవంత్‌రెడ్డి ఎంపిక చేశామని కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ కెసి వేణుగోపాల్ ≫2

# జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

### ఆరోగ్యశ్రీ కొత్తకార్డులు 18 నుంచి

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్‌క్యాంపుల్లో గుర్తించిన రోగుల విషయంలో వైద్యఆరోగ్యశాఖ ప్రత్యేక దృష్టిని పెట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. ఆ రోగులకు సకాలంలో మందులు అందించడం ముఖ్యమైన విషయమన్నారు.అంతేకాకుండా ఆస్పత్రుల్లో మందులకు కొరత లేకుండా చూడాలని ఆదేశించారు.జనవరి1 నుంచి రాష్ట్రంలో జగనన్న ఆరోగ్య సురక్ష -2ప్రారంభించాలన్నారు.ఈ రెండో దశ కార్యక్రమంలో గుర్తించని దీర్ఘకాలిక రోగులుంటే వారికి అన్ని వైద్య సహకారం అందించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి వైద్య ఆరోగ్యశాఖపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న సందర్భంలో పలు అంశాలు ప్రస్తావించారు.రాష్ట్రంలో పేదలకు మెరుగైన వైద్య,,ఆరోగ్యసేవలు అందించే విషయంలో ఎక్కడా తగ్గొదన్నారు. ఆరోగ్మశ్రీపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కమ్యూనిటీ హెల్ ఆఫీసర్లు,ఎఎన్‌ఎంలు,ఆశావర్కరులు ఈ విషయంలో విస్తృత ప్రచారం సాగించాలన్నారు.డిసెంబరు10 నుంచి కొత్త ఆరోగ్యశ్రీకార్డులు ఇవ్వాలన్నారు.కొత్త ఆరోగ్యశ్రీకార్డులను ఈ నెల 20 నుంచి ఇవ్వాలని భావించామన్నారు..అయితే ముందస్తు షెడ్యూల్‌ను అనుసరించి 18నుంచే ఇవ్వాలని నిర్ణయణం తీసుకున్నామని తెలిపారు.1,42,34,464 మందికి కొత్తగా కార్డులు ఇచ్చే ఏర్పాట్లుప్రతి ఒక్కరి ఫోన్లో ఆరోగ్యశ్రీ, దిశ యాప్‌లు ఉండాలన్నారు,జగనన్న ఆరోగ సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు వైద్యచికిత్సలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు.దీర్ఘకాలిక రోగులతో బాధనడుతున్న వారికి సకాలానికి మందులు అందించాలన్నారు.ఆస్పత్రుల్లో ఎక్కడా సిబ్బంది లేదనే మాట వినపడకూడదన్నారు, ఖాళీలు ఉండకూడదన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో గుర్తించిన రోగులకు చేయూత నిచ్చే కార్యక్రమం ఎలా జరుగుతుందన్న అంశంపై నిరతరం సమీక్ష చేయాలన్నారు. దిగువ స్ధాయి వైద్య సిబ్బంది నుంచి సకాలానికి ఇండెంట్ వస్తే వారికి తగిన సమయానికి మందులు ఇచ్చేందుకు వీలు అవుతుందన్నారు.ఫ్యామిలీ డాక్టర్ ప్రతి గ్రామానికి వెళ్తున్నందురన అదే సమయంలో వారికి మందులు అందాయా?, లేవా? అనే దానిపై పరిశీలన చేయాలన్నారు. చైనాలో ప్రస్తుతం విస్తరిస్తున్న హెచ్9 ఎన్‌వైరస్ దృష్ట్యా ఇక్కడా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఆయన అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసారు. ఆస్పత్రుల వారిగా ఉన్న మౌలిక సదుపాయాలపై సమీక్ష జరగాలన్నారు. జగనన్న ఆరోగ్య సురక్షకు సంబంధించి మూడు అంశాలు ప్రధానంగా అమలు చేయాలన్నారు. చికిత్స అవసరమై వారిని ఆస్పత్రులకు పంపించే రోగులకు రూ.500లు ఖర్చులకు ఇవ్వాలన్నారు.అధికారుల నివేదికలను అనుసరించి ప్రస్తుత అంచనాలను బట్టి కంటి చికిత్సలు కాకుండా ఇతర వైద్య చికిత్సలు అవసరమైనవారు 86,690మంది ఉన్నారన్నారు.ఇందులో ≫2


నెల్లూరు జిల్లాలో కనుపురు కాల్వ కట్టతెగి పంట పొలాలను ముంచెత్తిన దృశ్యం


బాపట్ల జిల్లా సూర్యలంక బీచ్ వద్ద ఈదురుగాలులకు దెబ్బతిన్న పోలీసు చెక్‌పోస్టు

# మిచౌంగ్ తుపాను కల్లోలం

>> తీరందాటినప్పటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తుల సంస్థ చైర్మన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరికలు జారీ చేశారు. పలు చోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. తిరుమలలో వర్ష ప్రభావిత ప్రాంతాల్లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి పర్యటిస్తూ పర్యవేక్షిస్తున్నారు. తుఫాను ప్రభావంతో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైంది. మచిలీ పట్నంలో 14.9 సెంటీ మీటర్లు, బాపట్ల 21 సెంటీమీటర్లు, ఎద్దలలో 24 సెంటీ మీటర్లు, నాయుడుపేటలో 28.7 సెంటీ మీటర్లు, చిల్లకూరులో 33 సెంటిమీటర్లు, తిరుపతి జిల్లా చిట్టేడులో అత్యధికంగా 39 సెంటీమీటర్లు, నెల్లూరు జిల్లా మనుబోలులో 36.8 సెంటీమీటర్లు, తిరుపతి జిల్లా అల్లంపాడులో35 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.

వైఎస్సార్ కడప జిల్లా కలసపాడు మండలంలో రెండు రోజులుగా ఎడతెరిపి లేని వర్షం కురుస్తోంది. పలు గ్రామాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఎగరామాపురం ప్రాంతాల్లో 80 ఎకరాల్లో వరి, 500ల ఎకరాలకు పైగా మొక్కజొన్న, 100 ఎకరాల వరకు మిర్చి, రెండువేల ఎకరాలకు పైగా పొగాకు, 30 ఎకరాల్లో పసుపు, 100 ఎకరాల్లో మినుము, ఉలవ పంటలు దెబ్బతిన్నట్లు రైతులు తెలిపారు. బాపట్ల జిల్లా సూర్యలంక తీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. సముద్రం 20 మీటర్ల ముందుకు వచ్చింది. తుఫాను రక్షిత భవనంలో స్థానిక గిరిజనులకు పునరావాసం కల్పించారు. వర్షం, ఈదురుగాలుల తీవ్రతకు సూర్యలంక బీచ్ పోలీస్ అవుట్ పోస్టు కూలిపోయే స్థితికి చేరుకుంది. భారీ వర్షాలకు బాపట్ల పట్టణంలో రోడ్లపైకి రెండు అడుగుల లోతులో నీరు వచ్చి చేరింది. రోడ్లపై చెట్లు, విద్యుత్తు స్తంభాలు కూలడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అప్పికట్లలో వేలాది ఎకరాల వరిపంట నీట మునిగింది, కర్లపాలెంలో వర్షిమిర్చి, కొరిసపాడులో పొగాకు పంటలు నీటమునిగాయి. కృష్ణా జిల్లా దివిసీమలో పంటలకు తీవ్రనష్టం జరిగింది. అరటి, తమలపాకు తోటలు దెబ్బతిన్నాయి. వరితో పాటు ఇతర పంటలకు నష్టం వాటిల్లింది. నెల్లూరు జిల్లా కావలి రైల్వే స్టేషన్ సెంటర్‌లో ఈదురుగాలులకు భారీ వృక్షాలు, విద్యుత్తు స్తంభాలు కూలిపోయాయి. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అన్నమయ్య జిల్లా చిట్వేలు మండలంలో అరటి తోటలకు తీరని నష్టం జరిగింది. నేతివారిపల్లి, నగిరిపాడు పరిధిలో 25వేల ఎకరాల్లో అరటి చెట్లు నేలకూలాయి. నెల్లూరు జిల్లాల్లో వెంకటాచలం మండలం పులితిగలపాడు వద్ద కనుపురు కాలవ తెగి పంట పొలాలను ముంపుకు గురిచేసాయి. ఈ ప్రాంతాన్ని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, ప్రత్యేకాధికారి హరికిరణ్, జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణ్ పరిశీలించారు. కడప నగరంతో పాటు జిల్లాలోని ఇతర పట్టణాలు గ్రామాల్లో రోడ్లు కాల్వలను తలపిస్తున్నాయి. తుపాను కారణంగా ప్రభుత్వం ఎక్కడిక్కడ సహాయక శిబిరాలు ఏర్పాటు చేసింది.

# తేరుకున్న తిరుపతి జిల్లా

>> పేట 222.2,తడ 199 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అన్ని చోట్ల మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో జలమయంగామారింది. మంగళవారం ఉదయం మళ్లీ వర్షం కురిస్తే జనజీవనం స్తంభించిపోయే ప్రమాదం కనిపించింది. అయితే తుఫాన్ తీరందాటడంతో తిరుపతి జిల్లా వాసులు కొంతవరకు ఊపిరిపీల్చుకునే పరిస్థితులు వచ్చాయి. కాగా రోడ్లన్నీ జలమయంగా మారడం, వంకలు, నదులుపొంగి ప్రవహించడంతో చాలా వరకు వాహనాలు రాకపోకలకు పూర్తిగా స్తంభించిపోయాయి. రెండురోజులు వరదనీటితో తిరుపతి జిల్లాను ముంచెత్తింది. రేణిగుంట విమానాశ్రయం రన్‌వే కూడా నీటమునిగింది. రెండురోజులు విమానాశ్రయం మూసివేసి విమానాలు రద్దయ్యాయి. మంగళవారం వర్షం లేకపోవడంతో బుధవారం పరిస్థితులు పూర్తిగా తేరుకునే సూచనలు కనిపిస్తున్నాయి.

# తుపాన్ బాధితులకు అన్నం పెట్టలేరా?

>> ప్రభుత్వ హయాంలో ప్రత్యేక జీవోలు ఇచ్చి సాయం అందించామని, హుద్‌హుద్ సమయంలో జీఓ 9 ద్వారా , తిత్లీ సమయంలో జీఓ 14 ద్వారా నష్టపరిహారం పెంచి రైతులకు అండగా నిలబడ్డామన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు ప్రభుత్వం లెక్కలు వేసుకోకుండా, ఉదారంగా వ్యవహరించాలన్నారు. టిడిపి హయాంలో విపత్తుల సమయంలో సాయం పెంచి ఎలా ఇచ్చింది. వైకాపా ప్రభుత్వం ఎలా కోతలు పెట్టింది.. అనే విషయాన్ని నేతలకు చంద్రబాబు వివరించారు.. నాటితో పోల్చుకుంటే నేడు పెరిగిన సాగు ఖర్చులు, ఇతరు భారాలను దృష్టిలో పెట్టుకుని పరిహారం మరింత పెంచి ఇవ్వాలని చంద్రబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి నేతలు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని సూచించారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో
# అప్రూవర్‌గా ఏ-13 నిందితుడు చంద్రకాంత్

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్త ప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ13 నిందితుడు చంద్రకాంత్‌షా అప్రూవర్‌గా మారారు. ఆయనను మంగళవారం సీఐడీ విజయవాడ ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచింది. స్కిల్ స్కామ్ కేసులో తాను అప్రూవర్‌గా మారుతున్నట్లు నిందితుడు చంద్రకాంత్‌షా న్యాయమూర్తి కి వివరించారు. ఈ కేసులో తాను అప్రూవర్‌గా మారి స్కిల్ స్కాంకు కీలక బాధ్యులు,చోటు చేసుకున్న పరిణామాలు తెలియజేస్తానని చంద్రకాంత్ కోర్టుకు తెలిపారు. తనను ఈ కేసులో సాక్షిగా పరిగణించాలని కోరారు. చంద్రకాంత్‌షా వాంగ్మూలాన్ని నమోదు చేస్తామని ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను జనవరి5కి వాయిదా వేసింది. అప్రూవర్‌గా మారే అంశంపై చంద్రబాబు గత నెల్లో ఏసీబీ కోర్టులో పిటిషన్ వేసారు. ఈ కేసులో నిందితునిగా ఇప్పటికే చంద్రకాంత్ అరెస్టయి బెయిల్‌పై వచ్చారు. ఆయన గతంలోను స్కిల్ స్కాం కేసులో బోగస్ ఇన్వాయిస్‌ల ద్వారా నిధులను ఎలా కొల్లగొట్టింది వివరిస్తూ గుంటూరులోని న్యాయస్థానంలో వాంగ్మూలం ఇచ్చారు. స్కిల్ స్కామ్‌లో విపక్షనేత చంద్రబాబు కీలక నిందితునిగా ఉన్నారు. ఈ కేసులో ఆయన 52 రోజులు జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. గత నెలలో బెయిల్‌పై బయటకు వచ్చారు. ఈ పరిణామాల నడుమ కేసులో ఏ-13 నిందితుడు అప్రూవర్‌గా మారేందుకు ముందుకు రావడం చర్చనీయాంశంగా మారింది.

## చంద్రబాబుపై పిటి వారెంట్లను
# తిరస్కరించిన ఏసిబి కోర్టు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** టీడీపీ అధినేత చంద్రబాబుపై సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్లను విజయవాడ ఏసీబీ కోర్టు మంగళవారం తోసిపుచ్చింది. ఈ పిటిషన్లపై విచారణ అర్హత లేదని స్పష్టం చేసింది. చంద్రబాబు స్కిల్‌డెవలప్‌మెంట్ స్కాంలో నిందితునిగా అరెస్ట్ అయ్యారు. ఈ కేసులో ఆయనకు విజయవాడ ఏసీబీ కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు జ్యుడిషియల్ రిమాండ్‌ను విధించింది. 52 రోజుల పాటు ఆయన రిమాండ్‌లో ఉండి, తరవాత ఆరోగ్య కారణాలరీత్యా ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో ఆయన ప్రస్తుతం బయట ఉన్నారు. ఆయనకు తొలుత ఏపీ హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చినా తరువాత సాధారణ బెయిల్ ఇచ్చింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం సవాల్ చేసింది. ఆ కేసు సుప్రీంకోర్టు విచారణ పరిధిలో ఉంది. చంద్రబాబు రిమాండ్‌లో ఉండగానే ఇన్నర్‌రింగ్ రోడ్డు, ఫైబర్‌నెట్ కేసుల్లో విచారించాలని సీఐడీ ఏసీబీ కోర్టులో పీటీ వారెంట్లు కోసం పిటిషన్ దాఖలుచేసింది. ఈ కేసుల్లో చంద్రబాబు ముందస్తు బెయిల్ బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు. తొందరపడి ఈ కేసుల్లో చంద్రబాబును అరెస్ట్ చేయవద్దని ఏపీ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ పరిణామాల నడుమ చంద్రబాబు బెయిల్‌పై సామాన్య జీవితంలో ఉన్నందున ఆయన కేసుల విషయంలో పీటీ వారెంట్లు వర్తించవని విజయవాడ ఏసీబీ కోర్టు స్పష్టం చేసింది. వాటికి విచారణ అర్హత లేదని ఏసీబీ కోర్టు వెల్లడించింది.

# రాయలసీమ వర్సిటీ విసి, రిజిస్ట్రార్‌లకు
# హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు

**విజయవాడ,డిసెంబరు5,ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు ఏపీ హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వలేదని, గతంలో కళాశాలల యాజమాన్యాలు ఏపీ హైకోర్టులో వ్యాజ్యం వేసాయి. దీనిపై విచారణను హైకోర్టు చేపట్టింది. విద్యా సంవత్సరం నష్టం కాకుండా ఎంఈడీ కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని పిటిషన్‌దారులు హైకోర్టులో అభ్యర్థించారు. అన్ని సదుపాయాలు నిబంధనలను అనుసరించి తమ కళాశాలలకు ఉన్నాయని తెలిపాయి. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా కళాశాలకు గుర్తింపు ఇవ్వాలని వారు హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో న్యాయ స్థానానికి విజ్ఞప్తి చేసారు. ఈ కేసును విచారించిన హైకోర్టు కళాశాలలకు గుర్తింపు ఇవ్వాలని ఆదేశించింది. ఆ మేరకు రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ ఆదేశాలను రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లకు అమలు చేయ లేదు. దాంతో కళాశాలల యాజమాన్యాలు మరోసారి ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఈ కేసును విచారణను చేపట్టిన హైకోర్టు మంగళ వారం రాయలసీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు న్యాయస్థానం ముందుకు హాజరు కావాల్సి ఉందని స్పష్టం చేసింది. అది తప్పని సరైన పరిస్థితుల్లో రాయల సీమ విశ్వవిద్యాలయం వైఎస్ చాన్సలర్, రిజిస్ట్రార్‌లు కోర్టుకు రానందున ఇరువురికి హైకోర్టు నాన్‌బెయిలబుల్ వారెంటును జారీ చేసింది.

## జనవరి నుంచి జగనన్న ఆరోగ్యసురక్ష-2

>> 73,602 మందిని ఇప్పటికే చికిత్సకు పంపారు. వీరందరికి పరీక్షలు చేసిన తరువాత వీరిలో చాలా మందికి వైద్యులు మందులు ఇచ్చారన్నారు. వైద్య పరీక్షల తరువాత 16,128 మందిని అడ్మిట్ చేసినట్లు అధికారులు తెలిపారని వారందరికి మంచి చికిత్స అందాలన్నారు. ఇందులో 15,786 మందికి సర్జరీలు, ట్రీట్‌మెంటులు పూర్తయ్యాయని అధికారుల వెల్లడించారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, సీఎస్ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సీఎస్ ముఖ్యా తిరుమల కృష్ణ బాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ జె. నివాస్, వైద్య,ఆరోగ్యశాఖ కార్యదర్శి మంజుల. డిహెచ్‌నమణి. ఏపీఎంఎస్‌డీఐడీసీ వీసీ అండ్ ఎండీ డి.మురళీధర్‌రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్,ఆరోగ్యశ్రీ సీఈఓఎస్ వెంకటేశ్వర్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/12/23

DAY - SINGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 562279
2nd Prize Rs.7000/- 97168
3rd Prize Rs.3500/-
05015 16608 32537 34667 58625
62042 66320 69725 82557 87111
4th Prize Rs.200/-
1075 2186 3168 6963 7838 7931 8826
9384 9421 9661
5th Prize Rs.100/-
1168 1260 1619 2137 2464 5039 5968
6255 8921 9635
6th Prize Rs.50/-
0235 1263 3058 4559 6147 7281 8794
0315 1313 3563 4572 6221 7420 8866
0551 1426 3614 4748 6242 7513 9193
0575 1494 3722 4786 6308 7538 9371
0611 1508 3747 4942 6529 7777 9377
0699 1549 3927 4972 6582 8000 9539
0757 1695 3930 4987 6772 8050 9586
0848 1818 4044 5121 6804 8086 9601
0921 2049 4119 5199 7007 8251 9652
0943 2066 4200 5375 7053 8257 9957
0973 2293 4222 5457 7084 8373
1011 2441 4294 5719 7097 8382
1078 2596 4380 5960 7098 8424
1195 2747 4487 6085 7151 8673
1232 2961 4489 6095 7252 8769

DAY - KUIL SERIES Dr No:216
1st Prize Rs.100000/- 635909
2nd Prize Rs.7000/- 65061
3rd Prize Rs.3500/-
03154 10322 19529 29968 39953
45112 50851 51521 58837 83342
4th Prize Rs.200/-
0551 0854 1631 3000 3114 3747 3858
4567 6807 7572
5th Prize Rs.100/-
0187 0813 0865 1804 2601 3285 3608
7745 9095 9567
6th Prize Rs.50/-
0141 1608 3462 4610 5865 7040 8695
0257 1663 3524 4638 5932 7097 8951
0381 2020 3582 4711 5963 7102 9126
0408 2050 3646 5012 5971 7107 9151
0517 2165 3757 5016 6050 7202 9177
0539 2212 3800 5022 6070 7231 9184
0568 2389 3845 5043 6282 7245 9237
0590 2426 4040 5176 6504 7415 9307
0621 2788 4156 5234 6586 7525 9780
0738 2841 4257 5249 6615 7759 9899
0978 2941 4366 5368 6681 7782
1091 3011 4391 5388 6707 7817
1250 3090 4447 5634 7008 7854
1316 3188 4467 5704 7027 8516
1399 3247 4509 5754 7031 8647

## ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/12/23

DAY - ROSA SERIES Dr No:216
1st Prize Rs.100000/- 839737
2nd Prize Rs.7000/- 41335
3rd Prize Rs.3500/-
03791 03820 18802 20337 29008
37986 53652 62853 80224 99946
4th Prize Rs.200/-
0424 2871 3464 3625 4332 4528 5173
8013 8743 9876
5th Prize Rs.100/-
1471 2255 4183 4239 4350 7976 8336
9037 9203 9434
6th Prize Rs.50/-
0089 1426 3185 4234 6258 7815 9036
0178 1490 3283 4303 6260 7943 9211
0187 1594 3318 4521 6520 8077 9253
0200 1848 3483 4663 6543 8089 9267
0222 2013 3556 4712 6646 8163 9520
0388 2126 3588 5046 6746 8222 9658
0521 2171 3658 5594 6894 8242 9663
0635 2311 3698 5677 6953 8412 9699
0930 2377 3935 6000 7024 8470 9794
0961 2545 4091 6010 7110 8494 9949
1008 2711 4170 6047 7329 8561
1081 2886 4177 6064 7443 8586
1109 2920 4220 6075 7510 8767
1210 3114 4222 6079 7529 8798
1327 3125 4229 6144 7690 8825

DAY - DEAR SERIES Dr No:216
1st Prize Rs.100000/- 481628
2nd Prize Rs.7000/- 53397
3rd Prize Rs.3500/-
18123 28732 32946 33782 59984
62251 72018 81890 87304 97051
4th Prize Rs.200/-
0753 1241 1930 2657 4249 4329 4884
7053 7801 8703
5th Prize Rs.100/-
2038 4614 4926 5319 5365 6679 8194
8614 8870 9462
6th Prize Rs.50/-
0003 1912 3355 4654 5771 6730 8605
0105 2007 3369 4707 5786 6735 8628
0169 2008 3395 4785 5890 6850 8734
0194 2107 3557 4817 5905 6934 8738
0427 2129 3617 4954 5971 7006 8792
0522 2512 3749 5119 5977 7105 8942
0630 2519 3876 5170 6010 7141 9023
0749 2549 3947 5226 6013 7373 9439
0758 2555 4058 5254 6382 7409 9639
1080 2619 4210 5366 6414 7472 9744
1102 2844 4448 5467 6424 7574
1165 2967 4500 5486 6451 7746
1184 3107 4601 5505 6559 7966
1321 3341 4630 5535 6599 8357
1669 3345 4634 5645 6703 8565

## THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - THANGAM SERIES Dr No:216
1st Prize Rs.100000/- 276263
2nd Prize Rs.7000/- 04271
3rd Prize Rs.3500/-
09366 09548 22983 30171 33481
40599 53404 73903 75103 97561
4th Prize Rs.200/-
0871 1131 2042 3904 4177 7965 9167
9340 9649 9922
5th Prize Rs.100/-
0966 1286 1380 1614 2266 3960 5510
6869 6908 7582
6th Prize Rs.50/-
0164 1546 3118 5137 7267 8328 9311
0167 1747 3218 5191 7271 8331 9338
0180 1796 3239 5195 7307 8367 9394
0184 1877 3448 5289 7488 8428 9722
0288 1987 3505 5341 7568 8445 9728
0448 2024 3598 5343 7599 8505 9743
0462 2114 3947 5401 7674 8624 9762
0510 2204 3966 5580 7700 8831 9820
0786 2207 4125 6270 7709 8835 9901
0854 2396 4157 6451 7788 8851 9972
1143 2502 4258 6763 7929 8871
1171 2579 4400 6983 7979 8974
1235 2864 4542 7030 8071 9045
1311 2950 4668 7048 8253 9132
1391 2973 4678 7139 8319 9210

DAY - VAIRAM SERIES Dr No:75
1st Prize Rs.50000/- 187586
2nd Prize Rs.7000/- 90216
3rd Prize Rs.3500/-
01414 08353 16468 35402 39987
60582 77562 83755 93147 96794
4th Prize Rs.200/-
0243 0690 1910 2248 2444 5777 6808
7222 9364 9898
5th Prize Rs.100/-
0008 0141 0788 1347 2405 4259 4864
5728 6960 8494
6th Prize Rs.50/-
0207 1740 3545 4914 5818 7092 8498
0261 1916 3677 5054 5829 7160 8609
0267 2011 3718 5145 5838 7479 8720
0350 2101 3818 5149 6023 7503 8725
0445 2366 3989 5154 6061 7512 8740
0720 2392 4043 5158 6103 7642 8804
0806 2533 4088 5168 6373 7701 9175
0919 2598 4309 5173 6406 7992 9423
1108 2629 4312 5249 6422 8054 9607
1296 2705 4343 5352 6440 8058 9664
1304 2897 4434 5359 6737 8121
1312 3023 4525 5420 6876 8179
1506 3088 4650 5435 6932 8261
1592 3422 4711 5533 6994 8396
1693 3526 4812 5572 7055 8405

## NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/12/23

DAY - NALLANERAM SERIES Dr No:216
1st Prize Rs.50000/- 315223
2nd Prize Rs.7000/- 20243
3rd Prize Rs.3500/-
01455 02007 24414 24650 29348
61591 62148 64438 77199 82086
4th Prize Rs.200/-
0181 0708 1604 1718 1806 5548 5677
6151 8881 9626
5th Prize Rs.100/-
2044 2172 3695 3737 4467 5341 7245
7915 8075 9221
6th Prize Rs.50/-
0145 1932 3189 4379 5058 7159 8845
0152 1976 3355 4392 5221 7309 9051
0673 2197 3435 4446 5343 7396 9225
0752 2302 3477 4490 5367 7442 9250
0788 2462 3588 4511 5674 7485 9256
1062 2596 3648 4541 5679 7537 9565
1089 2614 3865 4575 6023 7559 9645
1151 2616 3948 4619 6135 7870 9738
1194 2689 3964 4688 6389 7906 9765
1249 2829 4022 4711 6420 8151 9902
1346 2890 4141 4719 6564 8411
1424 2898 4221 4851 6603 8453
1583 2928 4276 4936 6623 8457
1726 2937 4298 4945 6900 8711
1735 3056 4304 4950 7016 8712

DAY - MANI SERIES Dr No:75
1st Prize Rs.50000/- 913133
2nd Prize Rs.7000/- 62564
3rd Prize Rs.3500/-
01761 02080 18307 30792 39379
61165 75716 77055 89895 90043
4th Prize Rs.200/-
1805 2252 2794 3738 4167 5406 7452
8345 8507 9286
5th Prize Rs.100/-
2140 2262 3417 4146 6045 7830 8225
9594 9958 9970
6th Prize Rs.50/-
0106 1572 3154 4762 5726 7715 9243
0130 1699 3283 4849 6069 7757 9409
0202 2047 3515 4943 6127 7809 9484
0266 2131 3870 4979 6251 7824 9494
0422 2233 3898 5253 6391 7833 9502
0428 2326 3946 5282 6393 7840 9676
0452 2378 3973 5287 6539 7851 9811
0720 2526 4080 5305 6753 8417 9837
1146 2668 4109 5313 6784 8450 9925
1265 2720 4292 5328 6878 8678 9985
1313 2893 4301 5337 6936 8722
1329 2974 4494 5472 7048 8737
1393 2981 4584 5541 7147 9171
1457 3112 4610 5561 7508 9182
1569 3137 4680 5579 7677 9227

## KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/12/23

DAY - KUMARAN SERIES Dr No:216
1st Prize Rs.50000/- 653600
2nd Prize Rs.7000/- 44830
3rd Prize Rs.3500/-
04379 05707 12225 23878 34126
55328 57711 60236 84940 95704
4th Prize Rs.200/-
1676 1731 2198 3006 3625 4516 5023
5175 7086 9886
5th Prize Rs.100/-
0109 1114 1974 2637 4807 5327 5822
5922 6974 9686
6th Prize Rs.50/-
0222 1095 2160 3932 5618 7037 8894
0333 1202 2274 3958 5926 7187 9112
0360 1326 2386 4213 5971 7303 9134
0394 1393 2515 4255 6054 7353 9218
0485 1721 3000 4293 6182 7655 9331
0519 1767 3010 4426 6331 7782 9525
0578 1773 3031 4429 6496 7989 9568
0592 1834 3048 4435 6582 7992 9826
0598 1875 3351 4682 6590 8116 9926
0764 1907 3494 4936 6612 8141 9972
0836 1961 3674 4945 6756 8174
0867 2009 3731 5132 6822 8282
0956 2068 3750 5203 6928 8328
0999 2116 3779 5497 7014 8393
1074 2133 3829 5577 7032 8562

DAY - VISHNU SERIES Dr No:216
1st Prize Rs.50000/- 734336
2nd Prize Rs.7000/- 54998
3rd Prize Rs.3500/-
18930 24405 26761 36634 43154
53076 60334 70004 70747 94448
4th Prize Rs.200/-
0462 4038 4289 6550 6664 6708 8751
9198 9452 9918
5th Prize Rs.100/-
0811 0894 1431 2497 4187 5468 7060
7955 8236 9861
6th Prize Rs.50/-
0179 1177 2343 3873 5982 7697 8789
0219 1214 2528 3931 6065 7709 8886
0274 1299 2554 3989 6492 7744 8929
0353 1366 2669 4161 6530 7783 8957
0492 1370 2676 4420 6671 8075 9253
0575 1417 2880 4432 6705 8189 9351
0661 1538 2896 4575 6750 8292 9396
0666 1585 3168 4918 6842 8293 9705
0705 1602 3351 5054 6844 8318 9732
0726 1701 3374 5143 6980 8343 9763
0841 1706 3404 5180 7249 8347
0870 1708 3557 5258 7385 8441
0922 1855 3583 5800 7458 8476
1089 2109 3727 5927 7554 8675
1165 2248 3797 5969 7573 8723

## SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/12/23

SWARNALAXMI SERIES Dr No:216
1st Prize Rs.50000/- 546268
2nd Prize Rs.7000/- 57621
3rd Prize Rs.3500/-
13289 24114 35752 46848 68108
68638 79222 79909 81319 92254
4th Prize Rs.200/-
1192 1515 1705 2734 6950 7422 8025
8026 8325 9519
5th Prize Rs.100/-
0761 4831 7372 7498 7611 7951 9277
9450 9563 9954
6th Prize Rs.50/-
0000 1532 3137 4748 6201 7524 8966
0025 1600 3305 4795 6204 7544 9007
0229 1747 3337 4806 6228 7613 9152
0236 1812 3513 4890 6230 7623 9180
0287 1878 3611 4911 6338 8004 9208
0564 1981 3831 5118 6452 8028 9630
0609 2047 4049 5137 6472 8099 9669
0697 2092 4362 5232 6495 8141 9777
0732 2485 4395 5381 6567 8480 9896
0736 2517 4398 5406 6822 8544 9967
1047 2636 4413 5770 7261 8587
1099 2920 4470 5879 7288 8607
1100 2930 4516 5952 7314 8729
1322 2935 4555 5974 7462 8883
1333 3035 4572 5983 7499 8930

DAY - LION SERIES Dr No:75
1st Prize Rs.50000/- 434942
2nd Prize Rs.7000/- 67645
3rd Prize Rs.3500/-
12570 23903 34244 45673 56844
67309 67837 78823 89449 91447
4th Prize Rs.200/-
1145 4274 4463 4758 4944 6692 6746
8601 8857 9742
5th Prize Rs.100/-
0108 0313 0749 2441 2669 3222 4125
5011 5870 5910
6th Prize Rs.50/-
0111 1140 2868 5052 6288 8257 9246
0175 1172 2946 5143 6298 8308 9399
0276 1334 3001 5196 6781 8396 9441
0281 1451 3302 5325 6986 8478 9500
0367 1463 3444 5350 7077 8540 9503
0438 1472 3467 5412 7185 8660 9799
0457 1478 3835 5431 7227 8696 9814
0479 1928 3987 5495 7615 8785 9893
0484 1953 4182 5632 7834 8792 9991
0534 2022 4238 5647 7869 8824 9993
0605 2086 4300 5695 7934 9085
0692 2298 4421 5747 8137 9157
0776 2402 4850 5795 8156 9210
0793 2763 4949 6073 8204 9211
0846 2764 5051 6136 8222 9242

# తెలంగాణ కొత్త సిఎంగా రేవంత్

>> అధికారికంగా మంగళవారం సాయంత్రం ఆరున్నరకు ప్రకటించారు. తెలంగాణ సిఎంగా గురువారం రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని చెప్పారు. సీనియర్స్ అందరికి న్యాయం జరుగుతుందని కెసి వేణుగోపాల్ ప్రకటించారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైనప్పటి నుంచి తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా వినిపించింది. కానీ అదిష్ఠానం నుంచి స్పష్టమైన ప్రకటన మంగళవారం సాయంత్రం వరకు వెలువడకపోవడంతో ప్రతిష్ఠంభన కొనసాగుతూ వచ్చింది. ముఖ్యమంత్రి పదవి కోసం సీనియర్ల మధ్య పోటి పెరగడంతో అనిశ్చితి కొనసాగుతోన్నది. కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు ఏఐసిసి అధ్యక్షుడికి సిఎల్‌పి నాయకుడి ఎంపిక బాధ్యత అప్పగిస్తూ ఏక వాక్యతీర్మానం చేయడంతో ఢిల్లీ కోర్టులో బాల్‌పడింది. ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరనే దానిపై కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయించిందని మధ్యాహ్నం నుంచి ప్రచారం జరుగుతున్నా ఎవరు అధికార పీఠం అధిరోహిస్తారనే దానిపై ఇంకా స్పష్టత లేదు. సోమవారం రాత్రి ఏడుగంటలకు ముఖ్యమంత్రి ప్రమాణస్వీకారం వుంటుందని ఏర్పాట్లు చేసుకున్నా కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వల్ల అది వాయిదా పడింది. తెరవెనుక ప్రయత్నాలు ముఖ్యమంత్రి పదవి ఆశించేవారు తీవ్రంగా ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌అధికారంలోకి వస్తే రేవంత్‌రెడ్డికి పాలనపగ్గాలు అందిస్తారని అందరు భావించినప్పటికి సిఎల్‌పి సమావేశానికి ముందు మాజీ సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క ,మాజి పిసిసి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కొమటిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు కొమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి కూడా తమ పేర్లను పరిశీలించాలని మొండిగా వారు వ్యవహరించడంతో అదిష్ఠానం కూడా అడుగు ముందుకు సాహసంగా వేయలేని పరిస్థితి నెలకొంది. గెలిచిన ఎమ్మెల్యేలలో 54 మంది మాత్రమే రేవంత్‌రెడ్డిని బలపరుస్తూ సంతకాలు చేశారని ఏఐసిసి పరిశీలకులు తెలుపుతున్నారు..ఢిల్లీలో మంగళవారం సాయంత్రం వరకు ఉత్కంఠభరింగా అనేక పరిణామాలు చోటు చేసుకున్నాయి.

రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రముఖ నాయకులైన భట్టి విక్రమార్క, ఉత్తమకుమార్‌రెడ్డి ఢిల్లీకి చేరుకొని మల్లిఖార్జునఖర్గేను కలిసారు. మొదట ఉదయం పదిన్నరకు ఢిల్లీలో కర్ణాటక ఉపముఖ్యమంత్రి ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్‌తో ఉత్తమ్ కుమార్ సమావేశమైనారు. సిఎం అభ్యర్థిగా ఎవరి పేరు ప్రకటించినా తనకు ఆమోదమని ఉత్తమ్ తెలిపారు. మధ్యాహ్నం మల్లికార్జున ఖర్గేతో రాహుల్‌గాంధీ, కెసి వేణుగోపాల్ శివకుమార్ భేటి అయ్యారు. రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాహుల్‌గాంధీ మొగ్గు చూపారు అంతేకాదు ఆయన పేరును ఖరారు చేయాలని కూడా సూచించారు. అనంతరం మంత్రి వర్గం కూర్పుతో సహా ముఖ్యమంత్రి అభ్యర్థిత్వంపై చర్చించారు. తొలుత శివకుమార్‌ను హైదరాబాద్‌కు పంపి అక్కడ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ అదిష్ఠానం నిర్ణయం తెలిపి అనంతరం రేవంత్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలనే నిర్ణయం చేశారు. అయితే సీనియర్ల ఈ నిర్ణయం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో హైదరాబాద్‌లో జరుగాల్సిన ముఖ్యమంత్రి ప్రకటన ఢిల్లీలోనే జరిపినారు. మంగళవారం మధ్యాహ్నం నిర్ణయం జరిగినప్పటికి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తీవ్రంగా వ్యతిరేకించారు ఇప్పటికి సిఎం అభ్యర్థినిర్ణయం కాలేదనిసాయంత్రం ఐదు వరకు ఖరాఖండిగా ఆయన చెపుతూనే వచ్చారు. ముఖ్యమంత్రి రేసులో నేను ఇప్పటికీ వున్నానని ఉత్తమ్ ప్రకటిస్తూ ఎంతకు వెనక్కి తగ్గలేదు. దశాబ్దాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతున్నానని ఏనాడు పార్టీలు మారలేదని ఏడుసార్లు వరుసగా గెలిచానని ఆయన ప్రకటించారు. భట్టీవిక్రమార్కనా పీపుల్స్ మార్చ్ కారణంగానే కాంగ్రెస్ పునర్జీవమైందనీ,నేటి విజయానికి కారణం అంటూ ఒత్తిడి పెంచారు. ఢిల్లీలో కెసి వేణుగోపాల్ నివాసంలో సాయంత్రం ఆరున్నర వరకు శివకుమార్, మాణిక్‌రావ్‌ఠాక్రే ఉత్తమ్ కీలక భేటి జరిగింది. రాహుల్‌గాంధీ మొదటి నుంచి రేవంత్ ఒక్కపేరును మాత్రమే ప్రకటించారని విశ్వసనీయసమాచారం. ఏఐసిసి పరిశీలకుడు శివకుమార్, మురళీధర్ కూడా రేవంత్ పేరు మాత్రమే ఎంపిక చేశారనితెలిసింది. ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే దీపాదాస్ మున్షీ, కర్నాటక మంత్రి కెజార్జ్ లు భట్టివిక్రమార్కవైపు మొగ్గుచూపారని తెలిసింది. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అజయ్‌కుమార్ మొగ్గుచూపారు. దీపాదాస్ మున్షి కెజార్జ్‌లు భటికి మొదటి ప్రాధాన్యత ఇచ్చి దామోదర రాజనర్సింహ పేరును సూచించారు. రాహుల్ గాంధీ రేవంత్‌కు మద్దతు పలకడంతో సీనియర్లు వెక్కి తగ్గారు. రేవంత్‌రెడ్డితో చర్చించి మంత్రి వర్గంకూర్పు చేయడానికి అదిష్ఠానం ఆయను ఢిల్లీకి పిలిపించింది. దీనితో ఆయన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వెళ్ళారు. సీనియర్‌లు రేవంత్‌కు సిఎం పదవి రాకుండా విశ్వప్రయత్నం చేసినా చివరకు ఆయనకే ముఖ్యమంత్రి పదవి వరించింది.

**ముఖ్యమంత్రిగా ఎంపిక చేసిన నేతలకు కృతజ్ఞతలు : రేవంత్‌రెడ్డి:** తెలంగాణ ముఖ్యమంత్రిగా నన్ను ఎంపిక చేసినందుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ, ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గేకు, కాంగ్రెస్ జనరల్‌సెక్రటరీ కెసివేణుగోపాల్‌కు, రాహుల్‌గాంధీ, ప్రియాంక వధేరాకు ఏఐసిసి పరిశీలకులు తెలంగాణ ఇంచార్జ్ మాణిక్ రావుఠాక్రే, డికెశివకుమార్‌లకు టిపిసిసి అధ్యక్షుడు సిఎల్‌పి నేత రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. సోనియాగాంధీ కలలు కన్న ప్రజాస్వామిక తెలంగాణ నిర్మాణంకు కృషిచేస్తానని ఆయన ప్రకటించారు. తెలంగాణ ముఖ్య మంత్రిగా పారదర్శకంగా వ్యవహరించి వారి నమ్మకంను నిలబెట్టుకుంటానని ఆయన తెలిపారు.

**రేవంత్‌రెడ్డి ఇంటివద్ద నెలకొన్న సందడి :** ముఖ్యమంత్రి ప్రకటన కెసి వేణుగోపాల్ చేయగానే రేవంత్ రెడ్డి ఇంటి వద్ద సందడి నెలకొంది. పెద్ద ఎత్తున ఆయన అభిమానులు కొడంగల్ నుంచి ఆయన ఓటర్లు ఇంటికి చేరి కుటుంబసభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లుపంచుకున్నారు. టపాకాయలు కాల్చి ఆనందం వ్యక్తంచేశారు.

**రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల శుభాకాంక్షలు :** రేవంత్‌రెడ్డి పేరు ఖరారుకాగానే హోటల్‌లో గత 48గంటలుగా బసచేస్తున్న ఎమ్మెల్యేలు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హోటల్‌లో రేవంత్‌రెడ్డి ఉండే గది వద్ద పోలీసులు భద్రతను పెంచారు.

## వారం - వర్జ్యం

తేది : 06-12-2023, బుధవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
నవమి రా.3.04, ఉత్తర పూర్తి,
వ.ఉ.11.40-1.28,
దు.ఉ.11.35-12.20
శుభసమయం లేదు, జ్యేష్ఠ కార్తె
రాహుకాలం మ.12.00-1.30 వరకు

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్పమైన వాగ్వివాదాలు చోటు చేసుకుంటాయి. వాహన యోగం.

**వృషభం :** అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు. ఆర్థికపరమైన పురోగతి బాగుంటుంది.

**మిథునం :** ప్రతి విషయాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తారు. సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**కర్కాటకం :** మీపై పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్న వారిని గుర్తించి వారికి దూరంగా ఉంటారు.

**సింహం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారం సానుకూల పడుతుంది. ఆరోగ్యం సాధారణంగా ఉంటుంది

**కన్య :** మీ హోదాను పెంచే విధంగా సంతానం అభివృద్ధిపథంలో పయనిస్తారు. దైవదర్శనం.

**తుల :** నూతన వ్యక్తితో పరచయం మిత్రత్వానికి దారి తీస్తుంది. మిత్ర వర్గంలో కొంతమంది మీతో విభేదిస్తారు.

**వృశ్చికం :** కార్యాలయంలో ఉన్నతాధికారుల మెప్పు లభిస్తుంది. దైవ చింతన కలిగి ఉంటారు.

**ధనుస్సు :** ఎదుటి వారికి మీరు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటారు. చేబదుళ్ళను అధికంగా చేస్తారు.

**మకరం :** సెల్ఫ్‌డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించండి. వాహన సౌఖ్యం పొందుతారు.

**కుంభం :** ఆదాయ, వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. స్వల్ప ధనలాభ సూచన. దైవదర్శనం.

**మీనం :** సాంప్రదాయాలకు విలువనిచ్చి ఆధునిక పోకడలకు దూరంగా ఉంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మిచౌంగ్ తుపాను భీభత్సం - కుదేలైన అన్నదాత

## నేలకొరిగిన కొబ్బరి, అరటి, మునగ పంటలు





విరిగిపడిన విద్యుత్ స్తంభాలు

### - అప్రమత్తమైన అధికారులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రతిపక్షనేతలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ భీభత్సం సృష్టించడంతో ఈదురు గాలులకు అధిక వర్షపాతంతో కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాలోని వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగిపోయి నష్టపోగా, పలు చోట్ల చెట్లు నేలకొరిగాయి. విద్యుత్ స్తంభాలు విరిగిపోయి విద్యుత్‌కు అంతరాయం కల్గింది. అధికారులు అప్రమత్తమై సకాలంలో సహాయక చర్యలు చేపట్టారు. కాట్రేనికోన మండలం కొప్పికుంట గ్రామంలో విద్యుత్ వైర్లపై విరిగిపడిన కొబ్బరి చెట్లు, విద్యుత్ స్తంభాలు, కొప్పికుంట కుంట గ్రామంలో ఒక పెంకుటిల్లుపై పడిన కొబ్బరిచెట్లులను కోత మిషన్లతో రెస్క్యూటీమ్ తొలగించారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు కురవడం వల్ల సావరం విద్యుత్ నగర్ రోడ్లన్నీ జలమయంగా మారాయి. ప్రజలు బయటకు రావాలంటే ఈ రోడ్లపై చాలా ఇబ్బందులు పడుతున్నారని సమాచారం తెలిసిన మున్సిపల్ కమీషనర్ వి అయ్యప్ప రాయుడు మంగళవారం నీట మునిగిపోయిన రోడ్లను డ్రైనేజీలను పరిశీలించి తక్షణమే డ్రైనేజీ వ్యవస్థ బాగు చేయించి నీటిని మళ్లించే ఏర్పాట్లు చేస్తానని తెలియజేశారు. డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి టెండర్లు పిలిచినట్లు తొందర్లోనే డ్రైనేజీ నిర్మాణం చేపడతామని తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా అతలాకుతలం అయ్యింది. ఎడతెరిపి లేని వర్షాలు, బలమైన గాలులు జిల్లాను గత మూడు రోజులుగా కుదిపేస్తున్నాయి. జిల్లాలో వరి కోతలు జోరుగా సాగుతున్న వేళ మిచౌంగ్ తుఫాను రైతులను కోలుకోని దెబ్బతీసింది. మరోవైపు సహాయక చర్యల్లో అధికార యంత్రాంగం నిమగ్నమయ్యారు. రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ప్రత్యేకాధికారి జయలక్ష్మి, కలెక్టర్ హిమాన్షు పలువురు ముంపు ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలను పరిశీలించారు. ముంపు ప్రాంతాల్లో పంట రైతులను ఆదుకునేందుకు తక్షణ రక్షణ చర్యలు చేపట్టారు. రాజోలు ప్రాంతంలో టోర్నడో ఏర్పడటంతో స్థానికులు కలవరం చెందారు. తుఫానుతో సముద్ర తీరంలో అలల ఉద్రుతి ఆందోళన కలిగించింది. దాదాపుగా పది అడుగుల ఎత్తు వరకూ కెరటాలు ఎగసిపడుతున్నాయి. దీనికితోడు శబ్దం కూడిన గాలులతో సమీప గ్రామాల్లో కూడా కలకలం రేపింది. అయితే ముందస్తు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పి శ్రీధర్ అధికార యంత్రాంగంని అప్రమత్తం చేశారు. తుఫాను రక్షణ ప్రత్యేకాధికారి జయలక్ష్మి పరిస్థితులను సమీక్షించారు. తుఫాను ప్రభావంతో ఆదివారం సాయంత్రం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వీస్తున్న ఈదురుగాలులకు వరిచేలు నేలకొరిగాయి. అంబాజీపేట అమలాపురం, అయినవిల్లి, మామిడికుదురు తదితర మండలాల్లో కోత కోసిన పనలతో ఉన్న వరిచేలు భారీ వర్షాలకు పూర్తిగా ముంపు బారిన పడ్డాయి. జిల్లాలో 1.60 లక్షల ఎకరాల్లో రైతులు వరిసాగు చేయగా 60వేల ఎకరాల్లో ఇంకా వరి కోతలు పూర్తి కావాల్సి ఉంది. కళ్లాల్లో ఉన్న ధాన్యం రాశులు కూడా ఈ వర్షాలకు మొలకలు వచ్చే అవకాశం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరాకు 30వేలు పైనే పెట్టుబడి అయిందని పంట చేతికి వచ్చే సమయంలో తుఫాన్లతో అన్నదాత కోలుకోలేని దెబ్బ తగులుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం తమను ఆదుకోవాలని పంట నష్టపరిహారం, ఇన్‌పుట్ సబ్సీడీ ఇప్పించాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం దళారులు అయిన కాడికి దండుకోవడానికి చూస్తారని ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం రంగు మారినా, మొలక వచ్చినా తేమ శాతం కూడా ఉన్న నిబంధనలు సడలించి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు. పంట పొలాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. అల్లవరం మండలం రెల్లిగడ్డలో తుఫాన్ కారణంగా నష్టపోయిన వరి పంటను రాష్ట్ర మంత్రి పినిపే విశ్వరూప్, జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా ప్రత్యేకాధికారి జయలక్ష్మితో కలిసి పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని ఆయన హామీ ఇచ్చారు. మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షానికి పి.గన్నవరం నియోజకవర్గంలో దెబ్బతిన్న వరి పంటలను మంగళవారం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పరిశీలించారు. మామిడికుదురు మండలం నగరం గ్రామంలో అధికారులతో కలిసి పంట పొలాల్లోకి వెళ్లి నేలకొరిగిన వరి పంటను పరిశీలించారు. అన్నదాతలు అధైర్యపడవద్దని, ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని వారికి భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని తేమ శాతం చూడకుండా వెంటనే కొనుగోలు చేసి, మిల్లులకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బలమైన గాలులకు కొన్ని చోట్ల వృక్షాలు, మరికొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. సఖినేటిపల్లి మండలం మోరి గ్రామం శ్రీ ముసలమ్మ తల్లి ఆలయం వద్ద తుఫాన్ భీభత్సం వల్ల భారీ వృక్షాలు నేలకొరిగాయి. ముంపు ప్రాంతాల్లో డ్రైన్లలోని తూడు, గుర్రపు డెక్కను ప్రభుత్వ యంత్రాంగం, ఉపాధి హామీ పథకం కింద కూలీలు ద్వారా సహాయక చర్యలు చేపట్టారు. ట్రాన్స్‌కో, రోడ్ల భవనాలు, పంచాయతీలు, రెవెన్యూ తదితర శాఖల ద్వారా సహాయక చర్యలను ముమ్మరం చేశారు.



## మిచౌంగ్ తుపాన్‌తో డిస్కంకు రూ.13కోట్లు నష్టం

### విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం

**తిరుపతి,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడిన చిత్తూరు, తిరుపతి, కడప, నెల్లూరు జిల్లాల్లో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పునరుద్ధరణ పనులు వేగవంతం చేసినట్లు ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు తెలిపారు. ఆయన నెల్లూరు జిల్లాలోనే ఉండి జిల్లాలోని పలు ప్రాంతాల్లో తుఫాన్‌కు దెబ్బతిన్న విద్యుత్ లైన్లు, చెట్లు విరిగి సరఫరా ఆగిపోవడం ప్రాంతాలను పరిశీలించారు. మంగళవారం ఈ పనులను పరిశీలిస్తూ యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పనులకోసం కర్నూలు, అనంతపురం, కడప సర్కిళ్ళ నుండి 360మంది విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు నెల్లూరు సర్కిల్‌కు చేరుకున్నా యన్నారు. భారీ వర్షాల కారణంగా సంస్థ పరిధిలోని చిత్తూరు, నెల్లూరు, కడప జిల్లాల్లోని 6పట్టణాలకు, 1,119గ్రామాలకు సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. సంస్థ పరిధిలోని 33 కెవి సబ్‌స్టేషన్లు 305, 33కెవి ఫీడర్లు 184, 11కెవి ఫీడర్లు 1,220 మరమ్మతుకు గురయ్యాయని, 33 కెవి విద్యుత్ స్తంభాలు 835, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బ తినడంతో 11.52లక్షల విద్యుత్ సర్వీసులు, 1,56లక్షల వ్యవసాయ విద్యుత్ సర్వీసుల సరఫరాలో అంతరాయం ఏర్పడిందన్నారు. కొంతవరకు విద్యుత్ పునరుద్ధరణ పనులు చేపట్టామని, నేటి సాయంత్రానికి అన్నిచోట్లా సరపరా పునరుద్ధరణ పనులు పూర్తిచేస్తామని సంతోషరావు తెలిపారు. ప్రజలు విద్యుత్ స్తం భాలను తాకవద్దని, విద్యుత్ లైన్లక్రింద నిలబడ వద్దని సూచించారు.

## నష్టపరిహారం ఇచ్చి రైతులను ఆదుకోవాలి

### గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ కారణంగా కురుస్తున్న భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ యార్లగడ్డ వెంకట్రావ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ప్రస్తుతం కురుస్తున్న తుఫాన్ వర్షాలకు గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పంటలు నీటమునిగి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. 17శాతం తేమ ఉందనే సాకుతో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవటంతో ధాన్యం తడిసిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. అలాగే రెండవపంటగా సాగుచేసిన అపరాలు వర్షాలకు నీటమునిగి మొక్కలు కుళ్ళిపోయాయని రైతులకు ఉచితంగా అపరాల విత్తనాలు అందించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా గతంలో హుద్‌హుద్, తిత్లీ తుఫాన్‌లు వచ్చినపుడు టిడిపి ప్రభుత్వం హెక్టారుకు వరికి రూ.20వేలు, అరటికి రూ.30వేలు, పత్తికి రూ.15వేలు, మామిడికి రూ.30వేలు చొప్పున పరిహారం ఇవ్వగా ప్రస్తుత వైసిపిప్రభుత్వం తక్కువ పరిహారం ప్రకటించటం శోచనీయమన్నారు. వరికి హెక్టార్‌కు రూ.30వేలు, అరటికి రూ.40వేలు, మిమిడికి రూ.40వేలు, పత్తికి రూ.20వేలు పరిహారంగా ఇవ్వాలని ఆంక్షలు సడలించి రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని పూర్తిగా ప్రభుత్వం కొనుగోలు చేయాలని వెంకట్రావ్ డిమాండ్ చేసారు.



గన్నవరం నియోజకవర్గంలో నీటమునిగిన వరిపనలు

# తిరుమల సమాచారం

## అయోధ్యకాండ అఖండపారాయణంతో మార్మోగిన తిరుమల గిరులు

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** తెల్లనిమంచుతెరల నడుమ,శేషగిరులే హిమగిరులను తలపిస్తున్న వేళ మంగళవారం ఉదయం లోకకల్యాణార్థం తిరుమలలోని నాదనీరాజనం వేదికపై అయోధ్యకాండ అఖండపారాయణం సాగింది. అయోధ్యకాండ లోని 14వ సర్గ నుండి 17వ సర్గ వరకు ఉన్న మొత్తం 186 శ్లోకాలను వేదపండితులు ఉదయం 7గంటల నుండి 9గంటలవరకు నిరంతరాయంగా పారాయణం చేశారు. యోగ వాసిష్టం-ధన్వంతరి మహామంత్రం 25 శ్లోకాలు పారాయణం చేశారు. మనపూర్వీకులు మనకు అందించిన దివ్యశక్తి మంత్రోచ్చరణ అని,దీంతో సమస్తరోగాలను నయం చేయవచ్చని తెలిపారు. కొన్ని వందల సంవత్సరాలుగా మానవులు రామాయణం విన్న, పారాయణం చేయడం వల్ల బాధలు తొలగి సుఖసంతోషాలతో ఉన్నట్లు నిరూపితమైందన్నారు. ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారంలో కోట్లాదిమందిభక్తులు ఒక్కసారి పారాయణం చేస్తే ఫలితం అనంతంగా వుంటుందని పండితులు రామానుజాచార్యులు, అనంత వేణుగోపాల్, మారుతి, మధుసూదన్ తెలిపారు.



## శ్రీవారి అనుగ్రహంతోనే జలాశయాలకు నీరు

### - డ్యామ్‌ల గేట్లు ఎత్తివేసిన టిటిడి అధికారులు



**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఎడతెరపి లేకుండా గత నాలుగురోజులుగా కురుస్తున్న వర్షాలతో తిరుమల,తిరుపతిలో భారీగా వరదనీరు జలాశయాలకు చేరిందని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. మిచౌంగ్ తుఫాన్ కారణంగా భారీగా కురిసిన వరదతో నిండుకున్న తిరుమలలోని జలాశయాలను మంగళవారం టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహకిశోర్, సిఇ నాగేశ్వరరావు, ఎస్‌ఇ జగదీశ్వర్‌రెడ్డి, ఇఇ5 శ్రీహరి,విఎస్‌ఒ నందకిశోర్‌తో కలసి ఛైర్మన్ సందర్శించారు. స్వామివారి అనుగ్రహంతో భారీగా కురిసిన వర్షానికి జలాశయాలు నిండుకోవడం, గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనం,ఆకాశగంగ డ్యామ్‌ల గేట్లు తెరిచి నీటిని విడుదల చేశారు. ఈ డ్యామ్‌లను కరుణాకర్‌రెడ్డి పరిశీలించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.

## అత్యున్నత ప్రమాణాలతోనే నాణ్యమైన రుచికర అన్నప్రసాదాలు

### - టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు విచ్చేస్తున్న లక్షమందిభక్తులకు ఆకలి అనేది తెలియకుండా నిరంతరాయంగా రుచిగా,నాణ్యతతో అన్నప్రసాదాలు టిటిడి అందిస్తున్నట్లు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తెలిపారు. అత్యున్నత ప్రమాణాలతో ..నాణ్యతతో అన్నప్రసాదాలు తయారుచేసి అందించడం జరుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్న ఆలయాల్లో టిటిడి ప్రథమస్థానంలో నిలుస్తుందన్నారు. తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో బియ్యం సరిగా ఉడకలేదని కొందరు భక్తులు ఆందోళన చేయడం మంచిదికాదన్నారు. ఇది దుష్ప్రచారం మాత్రమేనని, దాదాపు 700మంది ఉన్న హాల్‌లో కేవలం 15మంది మాత్రమే భోజనం చేస్తున్న మిగిలిన భక్తులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం అనుమానం కలిగిస్తోందన్నారు. ఇప్పటివరకు టిటిడిపై చిన్నఫిర్యాదు కూడా లేకుండా నిరంతరాయంగా అన్నప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. సాధారణంగా కొండకు వచ్చిన భక్తుల్లో ఒక్కొక్కరి ఆహారపు అలవాట్లు ఒక్కోరకంగా ఉంటుందన్నారు. స్వామివారి దగ్గర ప్రతి ఒక్కరూ సంయమనంతో ఉండాలని, అన్నప్రసాదంలో ఏదేని పొరబాట్లు జరిగిఉంటే సరిదిద్దుకుంటామని ఛైర్మన్ భూమన వెల్లడించారు. అంతేగానీ రుచికరంగా, శుభ్రంగా అన్నప్రసాదాలను అందించడం జరుగుతోందన్నారు.

## 16 నుండి పశ్చిమగోదావరి జిల్లాలో శ్రీనివాస కల్యాణం

**తిరుమల,డిసెంబర్ 5ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఈనెల 16వతేదీ నుండి 19వరకు పశ్చిమగోదావరి జిల్లాలో పలుచోట్ల శ్రీనివాస కల్యాణాలు నిర్వహించనున్నారు. టిటిడి శ్రీనివాస కల్యాణం ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిసెంబర్ 16వతేదీ పాలకొల్లు మండల కేంద్రంలోని పెనుమాడం రోడ్డులో ఉన్న ఆర్ఆర్ రైస్‌మిల్ మైదానంలో శ్రీనివాసకల్యాణం జరుగుతుంది. 17వతేదీ యలమంచిలి మండలం కట్టుపాళెం గ్రామంలోని కోదండరామాలయం పక్కన ఖాళీస్థలంలో శ్రీవారి కల్యాణం,


18వతేదీ తణుకు మండలం దువ్వగ్రామంలోని శశి సెకండరీ పాఠశాల మైదానంలో స్వామివారి కల్యాణం, 19వతేదీ తాడేపల్లిగూడెం మండలంలోని పడాల మార్కెట్ యార్డులో శ్రీనివాస కల్యాణం నిర్వహిస్తారు.

తిరుమల ఆలయంలో జరిపించే తరహాలోనే నాలుగుచోట్ల స్థానిక భక్తుల సౌకర్యార్థం టిటిడి ఈ కల్యాణాలు జరిపిస్తుంది.

# తిరుమలలో నిండుకుండలా జలాశయాలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్‌తో నాలుగురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు శేషాచలంకొండల్లోని ఐదు ప్రధానజలాశయాలు వరదనీటితో పూర్తిగా నిండుకున్నాయి. ఎడతెరపి లేని భారీ వర్షాలకు తిరుమలలోని గోగర్భమ్ డ్యామ్, ఆకాశగంగ,పాపవినాశనమ్, కుమారధార, పసుపుధారతీర్థాలు ప్రధాన జలాశయాలకు భారీగా వరదనీరు వచ్చిచేరుతోంది. సోమవారం సాయంత్రానికే జలాశయాలన్నీ దాదాపు పూర్తిస్థాయి నీటిసామర్థ్యం వరకు వరదనీటితో నిండిపోయి నిండుకుండల్లా ఉన్నాయి. మంగళ వారం తెల్లవారుజామున 1.05గంటల ప్రాంతం లో గోగర్భమ్‌డ్యామ్, పాపవినాశనమ్ డ్యామ్ గేట్లను తెరిచి నీటిని బయటకు వదలిపెట్టారు. గత రెండురోజులుగా తిరుమలలో 24సెంటీ మీటర్లు వర్షపాతం నమోదైంది. తిరుపతి అలిపిరిలో నవంబర్ 23వతేదీ నుండి చేపట్టిన శ్రీనివాస అనుగ్రహ దివ్యవిశేష హోమంతో ఆరోజు నుండే స్వామివారి అనుగ్రహంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. మంగళవారం ఉదయం మిచౌంగ్ తుఫాన్ బాపట్ల వద్ద తీరం దాటడంతో ఉదయం నుండి తిరుపతి జిల్లాలో తిరుపతి,తిరుమల,శ్రీకాళహస్తి,సత్యవేడు ప్రాంతాల్లో వర్షం తగ్గుముఖం పట్టింది. మధ్యాహ్నం 3గంటలకు సూర్యుడు కనిపించాడు. తిరుమలకు ప్రధాన తాగునీటి జలాశయమైన గోగర్భండ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 2,894 అడుగులు కాగా పూర్తిస్థాయిలో నీరు చేరింది. దీంతో గేట్లను తెరిచి నీటిని వదిలారు. గోగర్భండ్యామ్‌లోనే నిండిన నీటితో తిరుమల అవసరాలకు నాలుగైదునెలలు సరిపడే నీరు చేరింది. పాపవినాశనం 697.14అడుగులు పూర్తి స్థాయిలో నీటితో కళకళలాడుతోంది. పాప వినాశనం గేట్లు మంగళవారం తెల్లవారుజామున తెరిచి నీటిని బయటకు విడుదలచేశారు. ఆకాశగంగ జలాశయమ్ కూడా 685లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యంతో నిండుకుంది. ఈ గేట్లను తెరిచారు. ఇక తిరుమలలో మరో రెండు ప్రధాన పెద్దజలా శయాలు కుమారధార, పసుపుధార తీర్థాలు. ఈరెండు జలాశయాలను తిరుమలలో వర్షపు నీటిని నిల్వకోసం 2005లో అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ,అప్పటి టిటిడి పాలకమండలి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్మించారు. ఈ రెండు జలాశయాల్లో పసుపుధార2,833లక్షల గ్యాలన్లనీటి సామర్థ్యం,కుమారధారతీర్థం 4,258లక్షల గ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ రెండు కూడా పూర్తిగా వరదనీటితో నిండిపోయాయి. తిరుమలలోని ఐదు జలాశయాలు కలిపి 14, 304, 49లక్షలగ్యాలన్లు నీటిసామర్థ్యం. ఈ జలాశయాలు నిండుకోవడంతో రానున్న ఏడాదిన్నర వరకు నీటిసమస్యతలెత్తే అవకాశం లేదు. కాగా తిరుమలకు తాగునీటి అవసరాలకు తెలుగుగంగ నుంచి కూడా 18నుంచి 20లక్షల గ్యాలన్లనీటిని సరపరాచేసుకుంటున్న టిటిడి అవసరాల మేరకు వినియోగించుకోంటోంది. 2014వ సంవత్సరం తరువాత మళ్ళీ ఇప్పుడు తిరుమలలోని జలాశయాలన్నీ వరదనీటితో నిండుకోవడంతో టిటిడి అధికారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా భక్తులసంఖ్య రోజుకు లక్షమంది వరకు తిరుమలకు వస్తుండటంతో నీటివాడకం కూడా అధికంగానే ఉంది. తిరుమలలో మంచినీటి సమస్య ఇబ్బం దులు తప్పినట్లేనని టిటిడి అధికారులు భావిస్తున్నారు.



## తుపాన్ బాధితులకు అన్ని సదుపాయాలు

### రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా



**మచిలీపట్నం(గన్నవరం), డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాన్ బాదితులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సదు పాయాలు కల్పించాలని కృష్ణాజిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్రగృహనిర్మాణసంస్థ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీశా అధికారులను ఆదేశించారు. మంగళవారం మచిలీపట్నంలోని కలెక్టర్ చాంబర్‌లో ఆయన కలెక్టర్ రాజబాబుతో తుఫాన్ సహాయకచర్యలపై సమావేశమయ్యారు. ఈసందర్భంగా లక్ష్మీశా మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు తగు సూచలను సలహాలు ఇవ్వాలన్నారు. ఎద్దైనా ఇబ్బంది కలిగినట్లు అధికారుల దృష్టికి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా మత్యకార గ్రామాల్లో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, విద్యుత్ స్తంబాలు పడిపోయే ప్రమాదం ఉన్నందున విద్యుత్‌శాఖ, మున్సిపల్, పంచాయతీ, రెవెన్యూ, ఆరోగ్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని విపత్కర పరిస్థితులు వస్తే వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జిల్లాలో తుఫాన్ ప్రభావం 7తీరప్రాంత మండలాల్లో ఎక్కువగా ఉందని, 67సహాయపునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి బాధితులకు అహారం, మంచినీటి వసతితోపాటు, టాయ్‌లెట్స్ వంటి కనీస సౌకర్యాలు అందిస్తున్నట్లు కలెక్టర్ రాజబాబు వివరించారు.

## తడిసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

### - కడియం మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటన

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, డిసెంబర్ 5, ప్రభాతవార్త :** మిచౌంగ్ తుఫాను తీవ్రతను ఎదుర్కొనుటకు జిల్లా యంత్రాంగం శుక్రవారం నుండి పూర్తి స్థాయిలో సమాయత్తం అయ్యిందని, రైతులు ఎటువంటి ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. మంగళవారం మద్యాహ్నం కడియం మండలం మురమండ గ్రామంలో ఆర్డీఓ కలిసి కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులతో ముఖాముఃసంభాషించారు. వారిలో ధైర్యాన్ని నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాటాడారు. వాతావరణ శాఖ హెచ్చరిక అందిన వెంటనే జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. వివిధ శాఖలు చేపట్టాల్సిన పనులను స్పష్టంగా తెలియజేసి, క్షేత్రస్థాయికి పంపడం జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంతో సహా రెవెన్యూ డివిజినల్ కార్యాలయాలు, అన్ని మండల కార్యాలయాల్లో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమస్యలు తెలుసుకుంటూ అప్రమత్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కళ్ళాలలో ధాన్యం ఉండటంతో అయోమయ స్థితిలో ఉన్న రైతాంగాన్ని దృష్టిలో పెట్టుకుని తక్షణం సురక్షిత ప్రాంతాలకు తరలించాలని వ్యవసాయ, పౌర సరఫరాల సంస్థకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యాన్ని మిల్లుల్లకి చేరేచ విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంకా ఎక్కడైనా కోతలు పూర్తి చేసిన ధాన్యం నిల్వ ఉంటే వ్యవసాయ సహాయకుని ద్వారా, లేదా కంట్రోల్ రూంకి సమాచారం అందించాలని కోరారు. నేడు తుఫాను తీరం దాటుతుందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ మంగళవారం ఉదయం నుండే మిచౌంగ్ తుఫాను తీవ్రత దృష్ట్యా క్షేత్రస్థాయిలో పర్యటన చేసి, రైతుల్లో భరోసా కల్పించడం జరుగుతున్నట్లు తెలిపారు. కడియం మండలంలో తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితులను తనిఖీ చేశారు. అధికారులు పూర్తి అప్రమత్తంగా ఉండాలని, పంట నష్టం, మానవ, జంతు ప్రాణ నష్టం జరగరాదని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడారు. అన్ని మండలాల్లో కొనుగోలు చేసిన ధాన్యం మిల్లులకు తరలించే క్రమంలో రహదారుల క్లియరెన్స్ బృందాలు, విద్యుత్ పునరుద్ధరణ బృందాలు జేసిబిలు, ట్రాక్టర్లు, విద్యుత్ రంపాలు తదితర సామాగ్రితో సిద్ధంగా ఉన్నాయన్నారు. తడిసిన ధాన్యం కొనుగోలుకి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, యదాస్థితిలో మిల్లులకు పంపనున్నట్లు తెలిపారు. రానున్న రెండు మూడు రోజులు కోతలు చేయరాదని రైతులకి విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ ఎ.చైత్ర వర్షిణి, తహసీల్దార్ ఎం.సుజాత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



వార్త

రాజకీయాలలో తప్పులు చేస్తే వాటి ఫలితాలు లక్షలు, కోట్ల మంది అనుభవించవలసి వస్తుంది.

- గోథే

# చదువులను మార్చాలి!

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు. మన విద్యాలయాల్లో ఎంతోకొంత మేధస్సును అందిస్తున్నారు. కానీ మనసును పంచేవారే కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతోఉజ్వల భవిష్యత్తును పొందవలసిన విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతున్నాయి. ఆందోళన కలిగిస్తున్నాయి. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావి భారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు,ఇద్దరు కాదు యేటా దేశవ్యాప్తంగా వేలాదిమంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం అత్యంత బాధాకరం. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటివారు, భవిష్యత్తులో దేశాభివృద్ధికి భాగస్వాములు కావాల్సినదివ్వెలు అర్థాంతరంగా ఆకస్మికంగా ఆరిపోతున్నారు.కని పెంచిన వారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక కారణాలు పైకిఎన్ని కన్పిస్తున్నా ఒత్తిడి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 నుంచి 2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షా డెబ్బైరెండువేల అరవైమంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టం చేసింది.దేశంలో ప్రతిగంటకు సగటున ఒకవిద్యార్థి ఆత్మహత్య చేసుకుంటున్నాడు. ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది.పది,ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులతోపాటు పోటీపరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటి, మెడిసిన్ లాంటి సీట్లు పొందిన వారు సైతం ఈచదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటిలో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. మొన్న ఆ మధ్య ఐఐటిలో చదువుతున్న హైదరాబాద్ విద్యార్థి విశాఖపట్నం వెళ్లిసముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు.ఆతర్వాత మరొక విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటిలో ఇప్పటివరకు 39మంది విద్యార్థులు కేంద్రీయ ఇండస్ట్రీయల్‌లో 25 మంది, ఎన్‌ఐటిలో 25 మంది, ఐఐఎంలో నలుగురు,ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిలో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికార విభాగాలే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధాన మంత్రి నరేంద్రమోడీని సైతం కదలించాయి.పరీక్ష ఒత్తిడిని ఎలాఎదుర్కోవాలనే తెలియ చేస్తూ'ఎగ్జామ్స్ వారియర్స్'అనే పుస్తకాన్ని ప్రధాని స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు ఒత్తిడి ఎలాతట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో వివరించారు. మార్కుల కన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలతో విద్యార్థులు దృష్టిసారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులు ఎందరోఉన్నారు.ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటిస్థానం ఉండేది.ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద,తక్షశిల తదితర ప్రతిష్టాకరమైన విశ్వవిద్యాలయ పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాలనుంచి విద్యార్థులు తరలి వచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు.ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు.స్వాతంత్య్రం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్‌బడులు అంతగా ఉండేవి కావు. ఏదోఒకటి, రెండుఉన్నా వాటినిర్వాహకులు లాభాపేక్ష లేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపే వారు.కానీ రానురాను ఒకవిద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాలమాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయనే చెప్పొచ్చు.విధానాలు, ఆలోచనలు ఎన్నోఉన్నాయి. కానీ అమలుకు నోచుకోవడం లేదు.ఫలితంగా ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొక పక్క పిల్లలచదువులకై తల్లిదం డ్రులకు అంతకంతకు ఆరాటం, ఆసక్తిపెరిగి వారిని చది వించుకోవడం ఒక్కటే జీవిత లక్ష్యంగా మారింది. అందు కోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటేవిస్తు పోవాల్సి వస్తుంది. కార్పొరేట్ కాలేజీల్లో చదివించితే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనేప్రచారం పెరిగిపోయింది. మరొకపక్క ఇంజినీరింగ్ ఐఐటి మెడికల్ లాంటి ఉన్నత విద్యను అభ్యసించిన పిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో,లేక విదేశాల్లో జీవనోపాధి లభించడం చూస్తున్న తల్లిదండ్రులు తమపిల్లలకు కూడా అలాంటి జీవన సుఖాన్ని అందించాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ము చేసుకోవడంలో కొన్ని కార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఈపరిస్థితుల్లో పిల్లలపై పెరుగు తున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక నలిగినలిగి టెన్షన్‌కు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాము ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు ఆలోచించాలి. ఈ బలవంతపు చావుల నుంచి విద్యార్థి లోకాన్ని బయటపడేసేందుకు పాలకులు యుద్ధ ప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది.

ఉన్నత స్థానానికి ఎదగడానికి సాధనంగా ఉపయోగపడటమే రాజకీయాల లక్షణం.




శామ్యూల్ జాన్సన్

రాజుచేతి కత్తి రక్తాన్ని వర్షిస్తుంది. సుకవి చేతి కలం సుధలు కురుస్తుంది. అతడు యావత్ ప్రపంచాన్ని పాలిస్తాడు. ఇతడు ఇహపరాలను ఏలుతాడు.



గుర్రం జాషువా

## ప్రజావాక్కు



### ఒడిదుడుకులను తట్టుకోవాలి

నిజమే తెలంగాణా కొత్త ప్రయాణమే చేయాలి. ఒక ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన పార్టీ తన రెండవ ప్రభుత్వకాలంలో ముఖ్యంగా గ్రామీణ ప్రజలతో తన కనెక్షన్‌ని కోల్పోయారు అందుకేనేడు ఈపరిస్థితి ఉన్నదిఅయితే ముఖ్యంగా దళిత బంధు, గృహలక్ష్మి లాంటి పథకాలు పార్టీ అనునాయులకే దక్కాయి అనే ప్రచారం విస్తృతంగా ప్రజలలో జరగడం కూడా తెరాస పార్టీ ఓటమికి ముఖ్యకారణంగా తెలుస్తుంది.హైదరాబాద్ అభివృద్ధిపైనా పెట్టినదృష్టి గ్రామీణ ప్రాంత ప్రజలతో సంబంధాలు నెరపడంతో విఫలం అవ్వడం కూడా ఒక కారణం. అంతేకాదు ఉద్యమ సమయంలో ప్రముఖపాత్ర పోషించిన పౌరసంఘాలు సామాజికవేత్తలను రాష్ట్ర అభివృద్ధిలో భాగం చేయకపోవడం అంతేకాదు కనీసం కలిసేందుకు కూడా ప్రయత్నం చేయకపోవడం హరగోపాల్ సహా వివిధ ప్రజాసంఘాల నేతలపైన ఉపా కేసులు పెట్టడం విద్యార్థులకు నోటిఫికేషన్ ఇచ్చిన లీకేజీల పరంపర కొనసాగడం కూడా ముఖ్యకారణం.

-భారత అవినాష్, జనగామ

### ఉద్యమకారులను ఆదుకోవాలి

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాతభారతరత్న, డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ రాజ్యాంగంలో ఆర్టికల్ మూడులో చిన్నరాష్ట్రాల ఏర్పాటు గురించి వివరించడం జరిగింది. ఆ ఒక్కమాట స్ఫూర్తితో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోపాల్గొనిన దళితతెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర మూడోవ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే వారు తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం కృషి చేయాలి, నిధులు కేటాయించాలి. సంక్షేమ పథకాలను ప్రారంభించాలి. వారికి ఇంటి స్థలాలను మంజూరు చేయాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, నెక్కొండ

### టాటూ కల్చర్‌తో కేన్సర్

ఈమధ్యకాలంలో టాటూ కల్చర్ విపరీతంగా పెరిగిపోవడమేకాదు. నేటియువత దానిని వెలంవెర్రిలా ఆరాధించడంమరీ శృతిమించిపోయిందని నిస్సందేహంగా చెప్పవచ్చు.ఒకప్పుడు కేవలం సూదితో పొడిచే పచ్చబొట్లు చాలా ప్రత్యేకంగా ఉండేది. కానీ నేడువేసే టాటూలలో రకరకాల ఫిగ్మెంట్స్‌తో తయారైన కెమికల్ ఇంకును వాడుతున్నారు. ఈఇంకుల్లో కేన్సర్ కారకం ఉందని అమెరికా నిపుణుల పరిశోధనల్లో తేలింది.

- ఎన్.రాజేష్, నల్గొండజిల్లా

### ఎన్నికలలో గెలుపు

కెసిఆర్ పాత సచివాలయపు వాస్తు బాగులేదని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చుపెట్టి కొత్త సచివాలయాన్ని నిర్మించారు. చిన్నజీయర్‌స్వామితో కలిసికొన్నిసార్లు, ఆయనను వదిలేసి కొన్నిసార్లు యాదాద్రి నరసింహస్వామిని దర్శించారు. కోట్లు ఖర్చు చేసి ఆ ఆలయాన్ని బహుఅందంగా పునర్నిర్మించారు. మరెన్నో పూజాపునస్కారాలు చేశారు.అయినా ఎన్నికల్లో ఘోర పరాజయంపొందారు.ఎన్నికల్లో గెలవటానికి వాస్తు, జ్యోతిష్యం,ఆలయదర్శనాలు, పీఠాధిపతుల ఆశీర్వాదాలు తోడ్పడుతాయా? పోనీ కెసిఆర్‌కు పరిపాలన దక్షత లేదనగలమా? తలలు పండిన రాజకీయ నిపుణులే కెసిఆర్ మంచి పరిపాలనా దక్షత కలవాడని అంటారు.మరి ఎందుకు ఓడారు? గెలుపునకు ఉపకరించేవి సత్యం, ధర్మం, సేవాభావమని పెద్దలంటారు. చేసిన వాగ్దానాలను నెరవేర్చటం, అత్యధిక ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలను అవినీతిరహితంగా అమలు పరచడం, అహంకారాన్ని వదలి సద్విమర్శను సంతోషంగా స్వీకరించడం ఇలాంటివి విజయాన్ని చేకూర్చిపెట్టగలవు.

-రాచమడుగు శ్రీనివాసులు,అనంతపురం జిల్లా

### శాంతిభద్రతలు

ఎంత అభివృద్ధిచేసినా, మరెన్నిసంక్షేమ కార్యక్రమాలు చేపట్టినా శాంతి భద్రతలు లోపించిననాడు అన్నీబూడిదలో పోసిన పన్నీరే అవుతాయి.శాంతిభద్రతలు లోపిస్తే అరాచకం ప్రబలుతుంది. ప్రస్తుతం కొన్నిరాష్ట్రాలలో జరుగుతున్న సంఘటనలు ఇందుకు అద్దంపడుతున్నాయి. కొందరుసభ్యసమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్నారు. వాళ్ల తప్పు చేస్తున్నట్లు వాళ్లకు తెలుసు. కానీ వాళ్ల నాయకుడి మెప్పుపొందడం కోసం ఇలా ప్రవర్తిస్తున్నారు. కొన్ని సంఘటనలు జరుగుతున్నప్పుడు యావత్ భారతదేశాన్ని ఆలోచింపచేస్తోంది. అరాచకాన్ని కట్టడి చేయనప్పుడు ప్రభుత్వాలుఉండి లాభమేమిటి? అధికార పార్టీ సేవలో పులకించిపోతున్న పోలీసులు శాంతిభద్రతలను గాలికి వదిలేస్తున్నారు. యుగాలు మారినా,మానవ మృగాలు మాత్రం మారటం లేదు.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### ప్రాణాలు హరిస్తున్న పొగమంచు

ఉష్ణోగ్రతల్లో ఈవారం ప్రారంభంనుంచి మార్పు కనిపిస్తుంది.ఎండ తీవ్రతతగ్గి సాయంత్రం వేళల్లో చలిగాలులు, తెల్లవారుజామున పొగమంచు కురుస్తుంది.ఉదయం 7 గంటల వరకు పొగమంచు దట్టంగా అలముకుంటుంది.దీంతో రోడ్లపై ప్రయాణించే వాహనడ్రైవర్లకు ఇబ్బందులు కలగడమే కాక జాతీయ రహదారులుమరింత ప్రమాదమయ్యాయి.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com


# అంబేద్కర్ మార్గమే రాజ్యాధికారానికి దిక్సూచి

**తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలా ఉంది.అయితే ఇప్పుడు వారు సామాజిక న్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు, మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుక క్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయనపాదయాత్రలో వాళ్లుపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది.**



డాక్టర్ కత్తి పద్మారావు

భారతదేశంలో 140 కోట్ల మందిని ప్రభావితం చేసే ఎన్ని కలు ఇప్పుడు జరిగాయి. ఈ ఎన్నికలు 2024 ఏప్రిల్ లో జరిగే భారతపార్లమెంటు ఎన్నికలకు సెమీ ఫైనల్స్ అని చెప్పుకుంటున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ ఎన్నికలలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లో బిజెపి విజయం సాధించింది. తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించింది. రాజ స్థాన్‌లో బిజెపికి 115 సీట్లు రాగా, కాంగ్రెస్‌కు 69 వచ్చాయి.మధ్యప్రదేశ్‌లో 163బిజెపికి రాగా కాంగ్రెస్‌కు 66 వచ్చాయి. ఛత్తీస్‌గఢ్‌లో 54 బిజెపికి కాగా, 35కాంగ్రెస్‌కు వచ్చాయి. తెలంగాణలో కాంగ్రెస్‌కు 64 సీట్లు రాగా బిఆర్‌ఎస్‌కు 39, బిజెపికి ఎనిమిది వచ్చాయి. ఇకపోతే ఓట్లశాతం కాంగ్రెస్‌కు 39.40 శాతం, బిఆర్‌ఎస్‌కు 37.35 శాతం,బిజెపికి 13.90శాతం ఉంది. రాజ స్థాన్‌లో ఓటింగ్‌శాతం బిజెపి 41.69శాతం, కాంగ్రెస్ 39.53 శాతం, ఇతరులు 18.78శాతంగా ఉంది. అలాగే మధ్యప్రదేశ్‌లో బిజెపికి 48.55శాతం, కాంగ్రెస్ 40.40శాతం, ఇతరులు 11.05 శాతంగా ఉంది. ఛత్తీస్‌గఢ్‌కి వస్తే బిజెపి 46.27శాతం, కాంగ్రెస్ 42.23 శాతం, ఇతరులు 11.5శాతంగా ఉంది ఈ ఎన్నికల ఫలితాలను కనుక మనంచూస్తే అంతకు ముందు వచ్చిన ఎగ్జిట్‌పోల్స్ కు భిన్నంగా కనిపిస్తుంది. తెలంగాణ విషయానికి వస్తే కెసిఆర్ కుటుంబ పాలనను, తెలంగాణ ప్రజలు తిప్పికొట్టారు. ఆయన అంతర్గతంగా వెలమలను కూడా ఆర్గనైజ్ చేసి వెలమల సామ్రాజ్య పత్యంగా నడిపాడు. కులం,కుటుంబం ఈ రెండే రాజకీయ నాయ కుల వ్యక్తిత్వాలను భారతదేశంలో విధ్వంసం చేశాయి. కెసిఆర్ ఒక ఉద్యమ నాయకుడిగా ముఖ్యమంత్రి అయ్యారు.ముఖ్యమంత్రి అయిన తర్వాత ఆ ఉద్యమ నాయక లక్షణాలన్నీ అంతరించిపో యాయి.ఒకనాడు మోడీని ఎదిరించిన ఒక ముఖ్యమంత్రిగా భారత దేశానికి వచ్చాడు. అప్పుడు బిజెపియేతర ముఖ్యమంత్రులు అందరూ కెసిఆర్‌ను అభినందించారు. నరేంద్రమోడీ కార్పొరేట్ శక్తులకు బానిస అని, మతోన్మాద చర్యలకు పాల్పడుతున్నాడని, భారతదేశాన్ని అదానీ గ్రూపులకు అమ్ముతున్నాడని, కాంగ్రెస్ కూడా నిలవేయలేనంత బలంగా మోడీని నిలవేశాడు. భారతదేశం మొత్తం ఒక్కసారిగా కెసిఆర్‌వైపు చూసింది. మోడీని నిలవేయగలిగిన ఒక ముఖ్యమంత్రి తెలంగాణ నుండి వచ్చాడు అని. నిజానికి కెసిఆర్ తెలంగాణ సెంటిమెంటుని దెబ్బకొట్టి బిఆర్‌ఎస్ పెట్టినప్పు డే తెలంగాణ ప్రజల హృదయాలనుండి అప్పుడే తొలగపోవడంప్రారంభించాడు. అంతర్గతంగా వెలమ పారిశ్రామిక, భూస్వాములు, తెలంగాణ సంపదనంతా తమ కులం దురాక్రమించడానికి అనేక వ్యూహాలు రూపొందించారు. నిజానికి ధర్నాచౌక్‌ను పరిపాలనకు వచ్చిన వెంటనే మూసివేయడంతో ఆయన అప్రజాస్వామిక, నియంతృత్వపాలనా బయటకు వచ్చేసింది. ప్రజలకు మాట్లాడే హక్కు, పోరాడే హక్కు చర్చించే హక్కును కాలరాశాడు. కెసిఆర్ రాజ్యాంగం రాసిన హక్కులను కాలరాసిన ఇందిరా గాంధీనే గద్దె దించారు ప్రజలు. భారతదేశంలో ప్రజలకు నియంతను భరించే శక్తి లేదు. అందుకే తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికలల్లో చైతన్యవంతంగా వ్యవహరించారనక తప్పదు.అందుకే అంబేద్కర్ పాలకులకు ఉండవలసిన రాజనీతి గురించి పలుసార్లుచెప్పారు. ముఖ్యంగా రాజకీయ నాయకుడికి నీతి ఉండాలి. ఇకపోతే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు సూత్రాలు ఎంతో కొంత పనిచేశాయి. ముఖ్యంగా సోనియా గాంధీ నుండిస్త్రీని కేంద్రంగా చేసుకున్నహామీలు కొంత ప్రభావితం చేశాయి. ప్రధానంగా స్త్రీలకు ఉచిత బస్సు సౌకర్యం అనేది, ప్రభుత్వ ఉద్యోగాలు దళిత బహుజనులకు ఇస్తాం అనేది బాగా ప్రభావితం చేశాయి.ఈ విషయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గుణపాఠం నేర్చుకోవలసి ఉంది.ముఖ్యమైన పదవుల్లో రెడ్డి కులమే ఆధిపత్యం వహించడం ఆంధ్రరాష్ట్రంలో కూడా జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి, పెద్దిరెడ్డి, విజయసాయిరెడ్డి, సుబ్బారెడ్డి ఇలా కీలకమైన



పదవులన్నింటిలోనూ నిర్ణయాలన్నింటిలోనూ రెడ్డిలే ఉన్నారు. ముఖ్యంగా తెలంగాణలో మొదటగా ఎదురు తిరిగింది ఉద్యోగులు. ఉద్యోగులను నిర్లక్ష్యంచేయడమే కాకుండా అవమానించాడుకెసిఆర్. ఇదే ఇక్కడ జగన్‌కూడా చేశాడు. ఉద్యోగులను అవమానించాడు. ఉద్యోగులకు జీతాలివ్వలేనివారు, మద్యపాన నిషేధం చేయలేని వారు, రోడ్లు వేయలేని వారు పాలకునిగా తనను తాను గొప్పలు ఎలా చెప్పుకుంటారని విజ్ఞులు ప్రశ్నిస్తున్నారు. అయితే తెలంగాణలో తొమ్మిదిన్నర సంవత్సరాలు కెసిఆర్‌కి అవకాశం ఇచ్చారు. జగన్‌మోహన్‌రెడ్డికి కూడా పదేళ్లు అవకాశం రావాలంటే పరిపాలకునిగా గుణాత్మకమైన మార్పురావాలి. ముఖ్యంగా నిరుద్యోగులు బియస్సీ, బిఎడ్‌లు చేసి బియస్సీ, ఎమ్మెస్సీలు, బి.టెక్, ఎంటెక్‌లు చేసి గ్రూప్-1,గ్రూప్-2లకు కోచిం గులు తీసుకుని ఎటువంటి అవకాశాలు రాక, పెళ్లిళ్లు కాక, పెళ్లియినా ఇంట్లో జీవన భృతి లేక కారణం ఎవరో తెలీకా, మానసిక స్థైర్యాన్ని కోల్పోతున్న సందర్భాలు వస్తున్నాయి. అతను విమానం లో వెలితే కర్నూలు నుండి అనంతపురం వరకు అంతా వలసవెళ్లే వాహనాలే. బెంగళూరు నుంచి కొచ్చిన్‌వరకు ప్రయాణం చేసి వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. తిరుచ్చివరకు వెళ్లి రాళ్లుఎత్తుతున్నారు. అన్నపూర్ణగా భావించే ఆంధ్రా ప్రజలు ఇలా వలసపక్షులై, కుటుంబాలు, కుటుంబాలుగా ఊర్లువదిలి వెళ్లిపోతుంటే ముఖ్యమంత్రి వ్యథ చెందాల్సిన బాధ్యత లేదా? అని ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాదులందరూ జగన్మోహన్‌రెడ్డి గురించి ఆలోచిస్తున్నారు.ఇకపోతే ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు కులతత్వం ఉన్నవాడు కాబట్టే ఆయనకెసిఆర్ చేసిన తప్పులన్నీ అంతకుముందు చేశాడు. కమ్మకులాన్ని ఇంటర్నల్‌గా ఆర్గనైజ్ చేశాడు. అమరావతిని కమ్మవారికి కట్టబెట్టాలని ప్రయత్నం చేశాడు.రాష్ట్రంలో కులతత్వాన్ని రెచ్చగొట్టాడు. విద్యా పునాదులు తవ్విపారేశారు. కొడుక్కి ఎమ్మెల్సీ ఇచ్చి మంత్రిపదవి ఇచ్చాడు.డిజైన్స్ పేరుతో అమరావతిలో ముఖ్యపట్టణం కట్టడం ఆలస్యం చేసి సొంత కులం క్వార్టరీతో రాజ్యాధికారం చేశాడు. ఎన్నోస్కాములు చేశాడు. స్కిల్స్ మేనేజ్‌మెంటును డెవలప్ చేసుకుని తాను చేసిన తప్పుల నుండి తప్పుకునే ఒక యంత్రాంగాన్ని కనిపెట్టాడు. ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు డా॥బిఆర్ అంబేద్కర్ నిర్మించిన భారత రాజ్యాంగం ప్రకారం అవినీతిపరులు జైలుకి వెళ్లాల్సిందే అని భావించారు. ఆయనతో పోల్చుకున్నప్పుడు జగన్మోహన్‌రెడ్డికి కొన్ని మార్కులు ఎక్కువ వస్తున్నాయి. జగన్మో హన్‌రెడ్డి ఎంచుకునే వారి సంఖ్య తగ్గుతూ వస్తుంది. ఇకపోతే బిజెపి మళ్లీ మూడు రాష్ట్రాల్లో రావడానికి కారణం కాంగ్రెస్‌పార్టీలో అనంత కాలంగా కొనసాగుతున్న అనైక్యత అనిచెప్పవచ్చు.రెండోది రాహుల్ గాంధీకి ప్రత్యామ్నాయంగా మోడీ రాజకీయ విన్యాసాలను దాటిన వ్యక్తిత్వనిర్మాణం జరగట్లేదు.ఆయన పాదయాత్ర దగ్గర నుండి ఇప్పటివరకు కుల నిర్మూలన గురించి ఆయన మాట్లాడడం లేదు.ముఖ్యంగా రాజ్యాంగ పరిరక్షణ అంటే స్త్రీ పరిరక్షణ,అస్పృశ్యుల పరిరక్షణ అని మైనార్టీల పరిరక్షణ అని రాహుల్ ఎలుగెత్తి చాటలేకపోయారు. అసలు భారత రాజ్యాంగం రాహుల్ గాంధీకి అర్థమైందా అనేది ప్రధాన అంశం.ఒకపక్క నరేంద్రమోడీ రాజ్యాంగంలోని ప్రధానసూత్రాలను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నాడు.నిజానికి భారతరాజ్యాంగం లౌకిక రాజ్యాంగం. అధికారిక మతం అంటూ ఏదీలేదు. భారత దేశం మతరాజ్యం కాదు. మతం కేవలం వ్యక్తిగత విశ్వాసం.ఒక రకంగా అంధ విశ్వాసంకూడా. ఎవరి మత విశ్వాసాలు,నమ్మకాలు వారివి.కానీ ఏ మతానికీ చెందని వారిని గురించి ఈరాజ్యాంగంలో ఎక్కడా ప్రస్తావన లేకపోవడం గమనార్హం. నిజానికి మతేతరమైన సమాజం పెరుగుతుంది.పాలకవర్గం మతాల కోరలు నూరాలని చూస్తున్నాయి.దానికి భిన్నంగా వైజ్ఞానిక,సాంస్కృతిక, సాంకేతిక విప్లవజ్ఞానులు కూడా పెరుగుతున్నారు.అయితే ఓట్లు వేయడంలో వీరిపాత్ర ఎంతఉన్నది అన్నది చెప్పలేంకానీ మోడీహిందూవాద రాజకీయాలకు కాంగ్రెస్‌పార్టీ నిజమైన ప్రత్యామ్నాయ రాజకీయ అజెండాలు ఎలుగెత్తి చాటలేకపోతుంది.కారణం హిందూ, మతకుల భావాలు వీరిలో కూడా ఉన్నాయి. ఇకపోతే కాంగ్రెస్‌పార్టీ తెలంగాణలో వచ్చింది. సీట్లు ఇచ్చేటప్పుడే సామాజిక న్యాయం పాటించలేదు. స్త్రీలకు 33శాతంఅన్నారు. అతి తక్కువ సీట్లు ఇచ్చారు. అలాగే రెడ్లకు సీట్లు ఎక్కువ ఇచ్చారు. బిసిలకు తక్కువ సీట్లు ఇచ్చారు.నిజానికి తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ రెడ్ల రాజకీయ ఆధిపత్య పార్టీలాఉంది.అయితే ఇప్పుడు వారు సామాజికన్యాయం చేస్తాం అంటున్నారు.దళితులు, స్త్రీలు,మైనార్టీలు కాంగ్రెస్‌కు గిరిజనులు, ఆదివాసీలు కూడా ఓటింగ్ ఎక్కువవేశారు.దళిత క్రిస్టియన్లుఅయితే కాంగ్రెస్‌ను సొంతం చేసుకున్నారు. దీనికి కారణం రాజీవ్‌గాంధీ వెనుకక్రిస్టియన్ ఎన్‌జీవోలు ఉన్నమాటనిజం. ఆయన పాదయాత్ర లో వాళ్లుపాల్గొన్నారు.అటు కాంగ్రెస్‌ను నమ్ముకున్నా, ఇటు బిజెపి ని నమ్ముకున్నా దళితులకు విముక్తి లేదు. దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం దళిత బహుజనులే అంబేద్కర్ ఆలోచన లతో ముందుకు వెళ్లాల్సిన చారిత్రక సందర్భం ఇది. ●

# రైతు రాజైనప్పుడే దేశం సస్యశ్యామలం

జోస్యుల వేణుగోపాల్

అన్నదాతయో మనకు ఆదిలో రాజాయో' మనదేశంలో అత్యధిక మందిపల్లె ప్రజలు వ్యవసాయం మీదఆధారపడి జీవిస్తున్నారు. తరతరాలుగా పెద్దల నుండి వచ్చిన వారసత్వపు భూమిలో తన భవిష్యత్తును పండించుకు బతుకుతున్నాడు రైతు. వ్యవసాయ వృత్తిపై మక్కువతో సొంత పొలం లేకున్నా భూస్వాముల దగ్గర కౌలుకు తీసుకుని అయినా అవనితో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నాడు. తొలకరి వానలు కురిస్తే రైతు శరీరం పులకించిపోతుంది. పాడిపశువుల పెంపకం అతనికి పరవశాన్నిస్తుంది. పశువుల పెంపకం, వ్యవసాయం, గౌరవప్రదమైన వారసత్వపు వృత్తులుగా ఒకనాడు తలెత్తుకు తిరిగిన మన ఆకలిని పారద్రోలిన అన్నదాత ఠీవి నేడు చిన్నబోయింది. తన సంతానానికి కాడి భుజనా పెట్టడానికి కూడా సాహసించడం లేదు. మొలకెత్తని నకిలీ విత్తనం, చెలరేగే చీడపురుగులను చీల్చి చెండాడని వెకిలి నకిలీ మందులు, తుఫానులు, అకాల వర్షానికి వరదలో మునిగిపోతున్న కోతకు వచ్చిన పంటలు. పల్లెల ముంగిట్లో ముగుస్తున్న రైతు బతుకులకు కొన్ని కారణాలు.మొదటి పంచవర్షప్రణాళిక నాటికి మన స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయం వాటా సుమారు 60 శాతం ఉండగా తరువాత ప్రభుత్వాలు అవలంభించిన విధానాల వల్ల వ్యవసాయ దీనావస్థకు చేరుకుంది. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా ఖర్చు రైతుకు భారమైంది. ప్రకృతిపైన, ప్రభుత్వంపైన భారం వేసి అదృష్టాన్ని పరిశీలించుకునేది ఒక్క రైతు మాత్రమే. పంటలు పండకపోతే దిగులు, ఎక్కువపండితే గుబులు. ఏదైనా కష్టమే. ఖర్చు ఎక్కువ, పంటల దిగుబడి తక్కువ. నిల్వ పెట్టుకునే సౌకర్యం కోసం ఎదురు చూడడం, గిట్టుబాటు ధర తన చేతిలో లేకపోవడం, ప్రభుత్వాలు సరైన సమయంలో స్పందించకపోవడంతో రైతు కుదేలైరోజువారి కూలీగా మారుతున్నాడు. ఇక మార్కెట్ ప్రకటనల మాయాజాలంలో నకిలీ విత్తనాలతో శ్రమంతా వృథా. ప్రైవేట్ వ్యాపారుల వద్ద ఎక్కువ వడ్డీకి తీసుకున్న రుణాలు చెల్లించలేక, ఒత్తిళ్లకు తట్టుకోలేక, చేతులకు బేడీలు వేసుకొని జైళ్లకు వెళ్లలేక, పరువు పోగొట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడుతున్నారు.పండిన వెంటనే అమ్ముకోకపోతే పాడైపోయే పండ్ల రకాలు, చెరకు, తమలపాకు, అరటి, లాంటి పంటలు కోసివెంటనే పొలంలోనే తక్కువ ధరకైనా తెగనమ్మేసుకుని అప్పులుతీర్చి ఖాళీ కడుపుతో ఇంటికి చేరుతున్నాడు. పండించే రైతే పశువుల దాణాసైతం అధిక ధరలకు కొనాల్సిరావడం శాపం. రైతుల పేరుతో లైసెన్సుపొంది రైతుబజార్లలోను, మార్కెటింగ్ శాఖల్లోను ఆక్రమించిన దళారుల వలన రైతు నష్టపోతున్నాడు. దేశవ్యాప్తం గా ఉన్న పంట భూముల్లో 40శాతం మాత్రమే ప్రాజెక్టుల కింద సాగులోఉన్నాయి. విత్తనాలు, నారు,ఎరువులు, పురుగుమందులు ఇవన్నీ విపరీతంగా రేట్లు పెరిగి రైతుకు ఆర్థిక భారమయ్యాయి. సబ్సిడీలు సకాలంలో అందడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు పంటలకు బీమాపథకాలు అమలు చేస్తున్నా బీమా పొందడా నికి రికార్డు పనులు కొంత సులభతరం చేసినా, నష్టానికి తగ్గ పరిహారం వస్తుందన్న ధీమా లేకపోవడంతో ఈ పథకాల పట్ల కూడా రైతులు ఆసక్తి చూపడం లేదు. ●

# స్వచ్ఛమైన గాలికి కరవొచ్చిందా?

దుంగ జయరాం

ఈ భూమిపై నివసించే ప్రతి జీవి మనుగడకు గాలి అవసరం. ఈ గాలి ఎంత స్వచ్ఛంగా, నాణ్యంగా ఉంటే ఆ జీవులు అంత ఆరోగ్యంగా ఉంటాయి. అయితే అనేక రకాల కాలుష్యాల వలన ఆరోగ్యకరమైన గాలి కరవైపోతుంది.ఎ.క్యుఐ అనేది గాలి నాణ్యత సూచిక. ఇది ఒక ప్రాంతంలో ప్రస్తుతం గాలి ఎంత కలుషితమై ఉందనే దాని సూచిక విలువ తెలియచేస్తుంది. గాలి కాలుష్యం మన ఆరోగ్యంపై ఎంత మేర ప్రభావం చూపుతాయో ఈ సూచికల విలువలను బట్టి తెలుసుకోవచ్చు.గాలిలో ఉన్న ఎనిమిది ప్రధాన కాలుష్య కారకాల ఉద్గారాలను కొలవడం ద్వారా గాలి నాణ్యత సూచికను పొందవచ్చు.అవి పర్టిక్యులేట్ పదార్థం పి.యం 2.5, పి.యం 10 (పి.యం 2.5 అనేది 2.5 మైక్రాన్ల కంటే తక్కువవ్యాసం కలిగిన పి.యం 10అనేది 10మైక్రాన్ల కంటే తక్కువ వ్యాసం కలిగిన కణాల సాంద్రతను సూచిస్తుంది) ఓజోన్, కార్బన్ మోనాక్సైడ్, నైట్రోజన్ డయాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, లెడ్, అమ్మోనియా ఉద్గారాలు.వీటి రీడింగ్‌లు ప్రతి గంటకు గుర్తింబడతాయి. ప్రతిదేశం వాయు నాణ్యతా ప్రమాణాల ఆధారంగా వాయు నాణ్యత సూచికలను కలిగి ఉంటుంది. పర్టిక్యులేట్ మేటర్ (పి.యం) అనేది గణనీయమైన కాలుష్య కారకం. గాలిలో పి.యం 2.5,పి.యం 10లను కొలవడం ద్వారా గాలి నాణ్యతను తెలుసుకోవచ్చు. ఇది క్యూబిక్ మీటరుకు మైక్రోగ్రాములలో కణాలను కొలుస్తుంది.ఇది గాలిలో ఉండే ఘనకణాలు,ద్రవ బిందువుల మిశ్రమం. ధూళి, పొగ,మసి వంటి కొన్ని కణాలు మన కళ్లకు కనిపిస్తాయి. మరికొన్ని ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్ ద్వారా మాత్రమే కనిపిస్తాయి. పవర్‌ప్లాంట్లు, పరిశ్రమలు, ఆటోమొబైల్స్ మొదలైన వాటి ద్వారా విడుదలయ్యే కాలుష్యకారకాలు గాలిలో సంక్లిష్ట రసాయన ప్రతిచర్యలను ఏర్పరుస్తాయి. తద్వారా రేణువులు ఉత్పత్తి అవుతాయి. వాయుకాలుష్యాన్ని నియంత్రించేందుకు 1981లో వాయు చట్టం ఆమోదించబడింది. నిబంధనలను సరిగా అమలు చేయకపోవడం వల్ల కాలుష్యాన్ని తగ్గించడంలో ఈ చట్టం విఫలమైంది. స్వచ్ఛ భారత్ మిషన్ కింద భారతదేశ వాయు నాణ్యత సూచికను కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వైద్యనిపుణులు, ఎయిర్ క్వాలిటీ నిపుణులు, విద్యావేత్తలు, అడ్వకేసీ గ్రూపులు, ప్రత్యేక నిపుణులతో బృందాన్ని ఏర్పాటు చేసింది. దీనికి ఐఐటి కాన్పూర్‌సాంకేతిక అధ్యయనాన్ని అందించింది. 2014 సంవత్సరంలో ఐఐటి కాన్పూర్, నిపుణుల బృందం భారతదేశానికి ఎ.క్యూ.ఐ పథకాన్ని సిఫార్సు చేసింది. 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం ఐఐటి కాన్పూర్‌తో కలిసి నేషనల్ ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్‌ను ప్రారంభించింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డులు దేశంలోని 20 నగరాలను కవర్ చేస్తూ నేషనల్ ఎయిర్ మానిటరింగ్ ప్రోగ్రామ్‌ని నిర్వహిస్తున్నాయి.ఈ నెట్‌వర్క్ దేశంలోని 25 రాష్ట్రాలు, నాలుగు కేంద్రపాలిత ప్రాంతాలలో 115 నగరాలు, పట్టణాలు, కవర్ చేసే 308 ఆపరేటింగ్ స్టేషన్‌లను కలిగిఉంది. ఇవి నిజ, సమయ



ప్రాతిపదికన డేటాను అందించే నిరంతర పర్యవేక్షణ వ్యవస్థలు కూడా కలిగి ఉన్నాయి. 2017 సంవత్సరం బేస్ ఇయర్‌గా తీసుకొని 2024 సంవత్సరం నాటికి పి.యం 2.5, పి.యం 10 సాంద్రతలలో 20 శాతం నుంచి 30 శాతం తగ్గించే తాత్కాలిక జాతీయ లక్ష్యంతో 'ది నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రామ్'ను కేంద్రం ప్రారంభించింది.నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ స్టాండర్డ్స్ కంటే అధ్వాన్నంగా గాలి నాణ్యతను కలిగి ఉన్న 102నగరాల్లో ఇది అమలు చేయబడింది. డిసెంబరు 2019 సంవత్సరంలో ఐఐటి బాంబే, సెయింట్లూయిస్‌లోని వాషింగ్టన్ యూనివర్సిటీకి చెందిన మెక్‌కెల్వీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ భాగస్వామ్యంతో భారత దేశంలో వాయుకాలుష్యాన్ని అధ్యయనం చేయడానికి ఏరోసోల్, ఎయిర్ క్వాలిటీ రీసెర్చ్ ఫెసిలిటీని ప్రారంభించింది. ఎ.క్యూ.ఐ విలువ కేటగిరి , ఆరోగ్యంపై దాని ప్రభావం వరుసగా ఇలా ఉంటుంది. 0-50 మంచిది, కనిష్ట ప్రభావం 51-100 సంతృప్తికరం, సున్నితమైన వ్యక్తులకు చిన్న శ్వాస అసౌకర్యం కలిగించవచ్చు. 101-200 మధ్యస్థం ఉబ్బసం వంటి ఊపిరితిత్తుల వ్యాధి ఉన్నవారికి శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గుండెజబ్బులు ఉన్నవారికి పిల్లలు వృద్ధులకు అసౌకర్యం కలిగించవచ్చు.201-300 పూర్ దీర్ఘకాలం ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసతీసుకోవడంలో అసౌకర్యం,గుండెజబ్బులు ఉన్నవారికి అసౌకర్యం కలిగించవచ్చు. 301-400 వెరీ పూర్ ఎక్కువసేపు ఎక్స్‌పోజర్‌లో ఉన్న వ్యక్తులకు శ్వాసకోశ అనారోగ్యాన్ని కలిగించవచ్చు. ఊపిరితిత్తులు, గుండెజబ్బులు ఉన్నవారిలో దీని ప్రభావం ఎక్కువగా కనిపిస్తుంది.401-500తీవ్రమైనది.ఆరోగ్యకరమైన వ్యక్తులపై కూడా శ్వాసకోశ ప్రభావం, ఊపిరితిత్తులు గుండెజబ్బు ఉన్నవారిపై తీవ్రమైన ఆరోగ్య ప్రభావాలను కలిగించవచ్చు. తేలికపాటి శారీరక శ్రమ సమయంలో కూడా ఆరోగ్య ప్రభావాలు అనుభవించవచ్చు. గాలి నాణ్యత మానిటర్లు నిర్దిష్ట కాలుష్య కారకాలను గుర్తించేందుకు రూపొందించబడిన సెన్సార్‌లతో అమర్చబడి ఉంటాయి. లేజర్‌లను లేదా శాటిలైట్ ఇమేజింగ్‌లను ఉపయోగిస్తూ క్యూబిక్ మీటర్ గాలిలో నలుసు పదార్థాల సాంద్రతను గణిస్తారు.ఐక్యరాజ్యసమితి పర్యా వరణ కార్యక్రమం ఐ.క్యు.ఎయిర్ సహకారంతో 2021లో మొట్ట మొదటి నిజ-సమయ వాయుకాలుష్య ఎక్స్‌పోజర్ కాలిక్యులేటర్‌ను అభివృద్ధి చేసింది.వాయుకాలుష్యం కారకాల ఉద్గారాల పెరుగుదల, భారీట్రాఫిక్ లేదా అటవీ అగ్నిసమయంలో కారణంగా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది. యాంటీసైక్లోన్ లేదా ఉష్ణోగ్రత విలోమం కారణంగా గాలి స్తబ్దత, గాలిలో కాలుష్య కారకాల అధిక సాంద్రతలకు దారితీస్తుంది.ఇది వాయుకాలుష్య కారకాలు మబ్బుగా ఉన్న పరిస్థితుల మధ్య రసాయన ప్రతిచర్యలకు కలుగచేస్తుంది. తద్వారా ఎ.క్యూ.ఐ పెరుగుతుంది.ఇంధన చెక్కముక్కలు, ఎండు గడ్డి, ఆకులు,పశువుల పేడ తడిమిశ్రమ నుండి తయారుచేయబడే వంట ఇంధనాలు, గోధుమలను నాటడానికి భూమిని త్వరగా సిద్ధం చేయడానికి పంటకోత తర్వాత అవశేషాలను కాల్చడం, బయోమాస్ బర్నింగ్, చుల్హాస్ వాడకం, టైర్ ఫైరోలిసిస్‌ప్లాంట్లు, ఇంధన కల్తీ, ట్రాఫిక్ రద్దీ వంటి వాటివలన వెలువడే కాలుష్య కారకాలు గాలి నాణ్యతను దెబ్బతీస్తున్నాయి. వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గించుకోవాలి. ప్లాస్టిక్, సింథటిక్ వస్తువులను నిషేధించాలి. విరివిగా చెట్లు నాటాలి. కాగితాల నుండి డిజిటలికి మారాలి. పర్టిక్యులేట్ మాటర్ ఎక్కువగా ఉండే ఎయిర్ ఫ్రెషనరులు, డియోడరెంట్లు వాడకం తగ్గించాలి. గ్యాసోలిన్ యంత్రం వాడకాన్ని పరిమితం చేయాలి. క్రమం తప్పకుండా ఎయిర్ కండిషనింగ్ వ్యవస్థలను తనిఖీ చేయించుకోవాలి. ●



చెన్నైలోని పలుప్రాంతాల్లో పడవలపై వెళుతున్న ప్రజలు



పెనుగాలుల ధాటికి విరిగిపడిన చెట్లను తొలగిస్తున్న దృశ్యం

# తమిళనాడును చుట్టుముట్టిన మిచౌంగ్ విలయం

## రూ.5వేల కోట్లు సాయం చేయాలని వినతి

**చెన్నై, డిసెంబరు 5:** మిచౌంగ్ తుపాను సృష్టించి భీభత్సంతో తమిళనాడు కోస్తా జిల్లాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. ప్రజలు సాయం తుఫాను పునరుద్ధరణ పనులు చేపట్టేందుకు రాష్ట్రానికి కనీసం ఐదువేల కోట్ల కేంద్ర సాయం అవసరం అవుతుందని డిఎంకె సభ్యుడు తిరుచి శివ తెలిపాడు. రాజ్యసభలో జీరో అవర్‌లో తమిళనాడు నష్టాన్ని ప్రస్తావించారు. సుమారు 12 మందివరకూ చనిపోయారని, వారిలో చిన్నారులు కూడా ఉన్నట్లు తెలిపారు. కార్లు కూడా కొన్ని కొట్టుకుపోయాయని, ఎయిర్‌పోర్టు కార్యకలాపాలు పూర్తినిలిచిపోయాయని, చెన్నై నలుమూలల వర్షపునీటి దిగ్బంధంలో ఉందని తెలిపారు. రోడ్లు కూడా భారీగా దెబ్బతిన్నాయని శివ తెలి-ారు. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్, పూర్తి కేబినెట్, మున్సిపల్ అధికారులు అగ్నిమాపకశాఖ, శానిటేషన్ కార్మికులు, వైద్యులు సహాయ బృందాలు, విద్యుత్‌శాఖ 24గంటలు పనులు చేస్తున్నారని తెలిపారు. ముందస్తు జాగ్రత్తలుగా విద్యుత్ సరఫరాను సస్పెండ్ చేసారు. రాష్ట్రప్రభుత్వం తన వంతుసాయం చేస్తున్నా మౌలికవసరులకు భారీ విఘాతం కలిగిందని, అందువల్లకేంద్రం ఐదువేల కోట్లు సాయం అందించాలని కోరుతున్నట్లు సభలో ప్రస్తావించారు. ప్రత్యేకించి ఐదు కోస్తా జిల్లాలు మిచౌంగ్ తుఫానుకు భారీ నష్టం చవిచూసాయని అన్నారు. తాత్కాలిక సాయంగా ఐదువేల కోట్లు అందించాలని కోరారు. కాగా ఇప్పటికీ చెన్నైలోని వర్షపునీటినుంచి సురక్షితప్రాంతాలకు వెళ్లేందుకు ప్రజలు చేపలు పట్టే పడవలనున వినియోగిస్తున్నారు. ఎస్‌డిఆర్‌ఎఫ్, డిడిఆర్‌ఎఫ్ బృందాలు సహాయ కార్యక్రమాలు చేపట్టారు. కొత్తూరుపురంలోని ఒక స్కూలులో 250 కుటుంబాలకు సహాయ శిబిరం ఏర్పాటుచేసారు. స్థానిక బస్సులో చిక్కుకున్న 22 మంది ప్రయాణీకులను ఎస్డీఆర్‌ఎఫ్ బృందాలు రక్షించాయి.

## చెన్నై ఎయిర్‌పోర్టులో రాకపోకల పునరుద్ధరణ

మిగ్‌జాం తుపాను ప్రభావంతో స్తంభించిన చెన్నై నగరం వరద ప్రభావం నుంచి కాస్త తేరుకుంటోంది. మంగళవారం తెల్లవారుజాము నుంచి నగరంలోని చాలా చోట్ల వర్షం లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు ఉండకపోవచ్చని అటు వాతావరణ శాఖ కూడా అంచనా వేసింది. అయితే తమిళనాడు ఉత్తర తీర ప్రాంతాలు, పుదుచ్చేరిలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండి తెలిపింది. భారీ వర్షాల కారణంగా చెన్నై ఎయిర్‌పోర్టు రన్‌వేపై సోమవారం భారీగా నీరు నిలిచి విమానాశ్రయాన్ని మూసివేసిన విషయం విదితమే. ప్రస్తుతం వర్షాలు కాస్త తెరిపినివ్వడంతో పాటు, రన్‌వేపై నీటిని అధికారులు తొలగించారు. దీంతో మంగళవారం ఉదయం ఎయిర్‌పోర్టులో విమానాల రాకపోకలను పునరుద్ధరించారు. సోమవారం ఉదయం నుంచి చెన్నైలో చోటు చేసుకున్న వర్ష సంబంధిత ఘటనల్లో 8 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. కొన్ని ప్రాంతాల్లో గోడలు కూలి పలువురు గాయపడ్డారు. వర్షం తగ్గుముఖం పట్టినప్పటికీ, చెన్నైలో ఇంకా కొన్ని చోట్ల వరద నీరు నిలిచి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూవమ్ నది ఉప్పొంగి ప్రవహిస్తుండడంతో పరిసర ప్రాంతాల్లోకి భారీగా నీరు చేరింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ పర్యటించి పరిస్థితులను తెలుసుకున్నారు. వరద ప్రభావం తగ్గిన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నారు.

తుపాను హెచ్చరికల నేపథ్యంలో చెన్నై, చెంగల్పట్టు, కాంచీపురం, తిరువళ్లూరు జిల్లాల్లో విద్యా సంస్థలు, ఆఫీసులకు మంగళవారం కూడా సెలవు ప్రకటించారు. తమిళనాడులో వర్షాల కారణంగా చోటు చేసుకున్న మరణాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వరద సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆయా రాష్ట్రాల్లోని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు. గజపతి జిల్లాలోని అన్ని పాఠశాలలకు బుధవారం సెలవు ప్రకటించారు.




# పాక్‌లో మరో ఖలిస్థానీ ఉగ్రవాది మృతి!

**ఇస్లామాబాద్, డిసెంబరు 5:** పాకిస్థాన్‌లో మరో ఖలి స్థానీ ఉగ్రవాది మృతి చెందాడు. ఖలిస్థానీ లిబరేషన్ ఫోర్స్, ఇంటర్నేషనల్ సిఖ్ యూత్ ఫెడరేషన్ (ఐఎస్‌వైఎఫ్) సంస్థలకు చీఫ్ అయిన లఖ్‌బీర్ సింగ్ రోడే డిసెంబరు 2న గుండెపోటుతో మరణించాడు. అతడిని భారతప్రభుత్వం గతంలోనే ఉగ్రవాదిగా ప్రకటించింది. రోడే మరణాన్ని భారత్‌లో ఉంటున్న అతడి సోదరుడు జస్‌బీర్ సింగ్ ధ్రువీకరించాడు. కెనడాలో ఉంటున్న లఖ్‌బీర్ కుమారుడి నుంచి తనకు ఈ సమాచారం అందిందని పేర్కొన్నాడు. పాక్‌లోనే అతడి అంత్యక్రియలను పూర్తిచేసినట్లు వెల్లడించాడు. ఖలిస్థానీ ఉగ్రవాది భింద్రన్‌వాలేకు లఖ్‌బీర్ సమీప బంధువు. ఇటీవల అతడికి చెందిన భూమిని స్వాధీనం చేసుకోవాలని మొహాలీలోని ఎన్ఐఎ న్యాయస్థానం ఆదేశాలు జారీచేసింది. 2021లో ఫాజిల్కా జిల్లా జలాలబాద్‌లోని పంజాబ్ నేషనల్ బ్యాంకు సమీపంలో జరిగిన పేలుడుకు సంబంధించి ఇతడిపై కేసు నమోదైంది. 1984లో ప్రారంభమైన ఐఎస్‌వైఎఫ్ సంస్థ కెనడా, యుకెలో చురుగ్గా కార్యకలాపాలు కొనసాగిస్తోంది. అమెరికా విదేశాంగశాఖ దీనిని ఉగ్రసంస్థగా ప్రకటించింది. 2002లో పోటా చట్టం కింద భారత్ దీనిపై నిషేధం విధించింది. ఉగ్రసంస్థ లష్కరేతో దీనికి సంబంధాలున్నాయి. చాలా దేశాలు దీనిపై నిషేధం విధించడంతో సిఖ్ ఫెడరేషన్‌గా పేరు మార్చుకొంది. పంజాబ్‌లో శాంతిభద్రతలకు ఆటంకం కలిగించేందుకు రోడే పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐతో కలిసి పనిచేశాడు. గత కొన్నేళ్లుగా పంజాబ్‌లో చోటు చేసుకొన్న టిఫిన్ బాంబు ఘటనల్లో రోడే హస్తం ఉన్నట్లు దర్యాప్తు సంస్థలు గుర్తించాయి. పంజాబ్‌లో స్వాధీనం చేసుకున్న ఆర్డీఎక్స్, టిఫిన్ బాంబులకు సంబంధించిన కేసులో ఇతడి సోదరుడు జస్‌బీర్ సింగ్‌ను కూడా గతంలో పోలీసులు అరెస్టు చేశారు. 2020లో శౌర్యచక్ర గ్రహీత బల్వీందర్ సింగ్ హత్య లఖ్‌బీర్ సూచనలతోనే జరిగింది. పంజాబ్‌లో ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను చేరవేస్తున్నారని రాష్ట్ర స్పెషల్ ఆపరేషన్ సెల్ ఈ యేడాది రోడేతో పాటు మరో ఎనిమిది మందిపై కేసులు నమోదు చేసింది. ఇక పాక్‌లో నక్కిన చాలా మంది ఉగ్రవాదులు ఇటీవల హఠాత్తుగా ప్రాణాలు కోల్పోతున్నారు. మే నెలలో ఖలిస్థానీ కమాండో ఫోర్స్ అధినేత పరంజీత్ సింగ్ పన్వార్‌ను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు లాహోర్‌లో కాల్చిచంపారు.

# రాజస్థాన్ కర్ణిసేన చీఫ్ కాల్చివేత

## ఆయన నివాసంలోనే దుండగుల దుశ్చర్య



**జైపూర్, డిసెంబరు 5:** రాజస్థాన్‌లోని ప్రముఖ రాజ్‌పుత్ నాయకుడు కర్ణిసేన చీఫ్‌ను ఆయన నివాసంలోనే ఆగంతకులు కాల్చి చంపారు. రాష్ట్రీయ రాజ్‌పుత్ కర్ణిసేన చీఫ్ సుధ్‌దేవ్‌సింగ్ గోగామేదిని ఆయన నివాసరంలో అత్యంత సమీపంనుంచి గోల్డీబ్రార్ గ్యాంగ్ కాల్చి చంపారు. గోగామేదితోపాటు ఆయన ఇద్దరు సహచరులకు కూడా బుల్లెట గాయాలయ్యాయి. వెంటనే ఆసుపత్రికి తరలించగా వైద్యులు గోగామేది చని పోయినట్లు నిర్ధారించారు. బాలివుడ్ చిత్రం పద్మావత్‌పై తీవ్రస్థాయిలో నిరసన ప్రదర్శనలు చేసిన గోగామేది కర్ణిసేననుంచి విడిపోయి ఆ తర్వాత వేరుగా సంస్థను నడిపారు. ఆ తర్వాత 2015 నుంచి కర్ణిసేనను లోకేంద్రసింగ్‌కల్వి నడిపించారు. గోగామేది ఆతని ఇద్దరు సహచరులు మరో ముగ్గురు వ్యక్తులు సుఖ్వీందర్ నివాసంలోనే ఒక గదిలో కూర్చుని ఉన్నారు. వారిలో ఒకరు రాజ్‌పుత్ నాయకుడిపై కాల్పులకు ఉపక్రమించారు. ఈక్రమంలోనే ఆయన సహచరులకు కూడా బుల్లెట్ గాయాలయ్యాయి. హంతకులు గోగామేది శరీరంలోకి నాలుగు బుల్లెట్లను దింపారని పరిశీలనలో తేలింది. మధ్యాహ్నం 12.30 గంటలకు ఈ సంఘటన చోటు చేసుకుంది. గోగామేది గార్డులు ఆగంతకులపై కాల్పులు జరిపి వారిలో ఒకరిని మట్టుబెట్టారు. ఇతర షూటర్లు ఒకబైక్‌పై తప్పించుకుని పారిపోయారు. రాజ్‌పుత్ నాయకుడు ఇంటిబయట ఉన్న బైక్‌ను పిస్టల్‌చూపించి బెదిరించి లాక్కుని పోయినట్లు తేలింది. కేంద్ర మంత్రి బిజెపినేత గజేంద్రషెకావత్ ఈసంఘటనపై దిగ్భ్రాంతిని వ్యక్తంచేసారు.

పోలీస్ కమిషనర్‌తో మాట్లాడా నని, సత్వరమే హంతకులను అరెస్టు చేయాలని కోరినట్లు తెలిపారు. కొత్తప్రభుత్వం పగ్గాలు చేపట్టినవెంటనే రాష్ట్రంలో నేరాలను కట్టడి చేస్తామని చెప్పారు. హత్యకు ప్రస్తుతం కెనడాలో ఆశ్రయం పొందుతున్న గోల్డీబ్రార్ గ్యాంగ్ సభ్యు డు ఒకరు తమదే బాధ్యత అని ప్రకటించారు. రోహిత్ గోదారా కపూరిసర్ తన ఫేస్‌బుక్ పోస్టులో వెల్లడిస్తూ గోగామేది తమ శత్రువులకు సాయం చేస్తున్నాడని అందువల్లనే హత్య చేయాల్సి వచ్చిందన్నాడు.

# జమ్ముకాశ్మీర్‌పైనే రాజ్యసభలో సుదీర్ఘ చర్చ

## తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని సభ్యుల డిమాండ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో తొలిరెండురోజులు శాంతి యుతంగానే నడిచాయి. రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు, లోక్‌సభలో న్యాయవాదుల సవరణబిల్లులు ఆమోదంపొందితే రెండోరోజు ఉభయసభల్లోను ఖతార్‌లో ఇండియన్ నేవీ అధికారులకు మరణ శిక్ష, తమిళనాడులో మిచౌంగ్ భీభత్సం, మణిపూర్‌లో మళ్లీ పెరుగుతున్న హింస వంటివాటిపై రాజ్యసభ ఛైర్మన్ జగదీప్‌థంకర్ చర్చకు అనుమతించారు. దేశంలో పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం సమస్యలపై చర్చలకు లేవనెత్తారు. మహిళా సాధికారత ఏవిధంగా అమలవుతున్నదని, ఆర్థికంగా మహిళల్లో స్వావలంబన ఎలా పెంచుతారని కాంగ్రెస్ ఎంజి డాక్టర్ అమీ యాజ్ఞిక్ ప్రశ్నించారు. మేకిన్ ఇండియా కార్యాచరణలోక ఊడా ఎంఎస్‌ఎంఇలకు రుణపరపతిలభించడంలేదని, దీనివల్ల నిరుద్యోగం పెరుగుతున్నదని వాదించారు. టిఎంసి సభునయడు జికె వాసన్ మాట్లాడుతూ చెన్నైలో మిచౌంగ్ తుపాను కారణంగా భారీ నష్టం వాటిల్లిందని, ప్రకృతి వైపరీత్యాలు రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేసాయని గుర్తుచేసారు. పెద్దమొత్తంలో వరద సాయం అందించాల్సిన అవసరం ఉందని అన్నారు. చెన్నై, ఇరుగుపొరుగు ప్రాంతాల ప్రజలను కేంద్రరాష్ట్రాలు ఆదుకోవాల్సి ఉందన్నారు. రాజ్యసభలో సభ్యుడు జివిఎల్ నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశానికి ద్రవ్యోల్బణం ఇచినచందని, వాస్తవమైన ఆర్థికవృద్ధిని తీసుకురాలేదని ఎద్దేవాచేసారు. యుపిఎ అధికారంలో ఉన్నపుడు ఉన్న ఆర్థికవృద్ధికి, ఇప్పటి ఆర్థికవృద్ధికి పోలికేలేదన్నారు. జీవన వ్యయం పెరిగిపోవడం, పెట్రోలు డీజిల్‌ధరలు పెరగడం, నిరుద్యోగం పెరుగుతుండటంవల్లనే ప్రజలు ఇతరప్రాంతాలకు వలసలు పోతున్నారన్నారు. కాంగ్రెస్ ఎంపి రాజీవ్‌శుక్లా మాట్లాడుతూ భారత్‌లో పారిశుధ్య స్థితిగతులను ప్రశ్నించారు. స్వచ్ఛత అనేది నినాదంగా మాత్రమే మిగిలిపోయిందని, స్వచ్ఛభారత్‌మిషన్‌ను బాలివుడ్ సినిమాల్లోకూడా హైలైట్‌చేసారని, అయితే వాటి స్థితిగతులుమాత్రం అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. జమ్ముకాశ్మీర్ రిజర్వేషన్ల బిల్లును సవరించేందుకు పార్లమెంటుకు ఉన్న అధికార పరిధిని ఆరాష్ట్ర సభ్యుడు హస్నయిన్ మసూది ప్రశ్నించారు. జమ్ముకాశ్మీర్ పునర్విభజన చట్టం పరిధిలో న్యాయవద్ధమైన పరిశీలన జరగాలని కోరారు. అధికారపక్షం సాధారణ స్థితికి వచ్చిందని భ్రమలు కల్పిస్తోందని, ప్రభుత్వం ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. రాజౌరి, పుంచ్ ప్రాంతాల్లో ఇటీవలి కాలంలో జరిగిన మరణాలను ఆయన సభ దృష్టికి తెచ్చారు. రిజర్వేషన్లపై ప్రభుత్వం ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని అన్నారు. చైనాలో జరుగుతున్న మానవహక్కుల ఉల్లంఘన, పర్యావరణ కార్మికచట్టాల ఉల్లంఘనపై జెడియు ఎంపి అనిల్‌ప్రసాద్‌హెగ్డే మాట్లాడారు. ఉయ్‌గర్ ముస్లింను చైనా ప్రభుత్వం వేధిస్తోందని గుర్తుచేసారు. ఎన్డీయే ప్రభుత్వంలోప్రత్యక్ష పరోక్ష పన్నుల వసూళ్లు పెరిగాయని ఆంధ్రప్రదేశ్ ఎంపి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులు 160శాతంపెరిగాయ, ఇజిఎస్టీ వసూల్లు కూడా భారీగా పెరుగుతున్నాయన్నారు. అయితే రూపియా క్షీణత, ఆదాయ అసమానతలు, వాణిజ్య లోటు వంటివాటిపైదృష్టిపెట్టాలని సూచించారు. ఆప్ ఎంపి అశోక్‌కుమార్ మిట్టల్ మాట్లాడుతూ అభివృద్ధి కాగితాలకే పరిమితం అవుతోందని, 2022 సంవత్సరంలోనే 1.7 లక్షలమంది ఆత్మహత్యలు చేసుకున్నారని, జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో ఇందుకు సాక్ష్యమని అన్నారు. ఒక దేశం ఎలా ఇద్దరుప్రధానులు, రెండు రాజ్యాంగాలు, రెండు పతాకాలు కలిగి ఉంటాయని సౌగతారాయ్ వేసిన ప్రశ్నలపై హోంమంత్రి అమిత్‌షా, అధికారపక్ష సభ్యులు తీవ్ర నిరసన వ్యక్తంచేసారు. జమ్ముకాశ్మీర్‌లో వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కోరారు. మొదటిసారి ఒక రాష్ట్రం కేంద్రపాలిత ప్రాంతంగా మారిందని, మార్పు ఏమి తెచ్చారని అన్నారు. పెట్టుబడులు వచ్చాయా అని ప్రశ్నించారు. జమ్ము కాశ్మీర్‌లో సాధారణస్థితి రాలేదని గుర్తుచేసారు. కాశ్మీరీ యువత ఉపాధికి డిమాండ్ చేస్తున్నారని, కాశ్మీర్ లోని మూడు యుద్ధాల కారణంగా 41,804 మంది ఉపాధికోల్పోయారని ఎఐటిసి ఎంపి సౌగ తారాయ్ అన్నారు. ఎన్నికలు జరిపితే తప్ప మీరు చెపుతున్న అభివృద్ధి కనిపించదన్నారు. జమ్ముకాశ్మీర్‌ను కేవలం ఆ రాష్ట్రప్రజలే పాలనచేయాలని అందువల్ల తక్షణమే ఎన్నికలు నిర్వహిం చేందుకు తేదీలుప్రకటించాలని సూచించారు.

కాశ్మీరీ వలసజీవులకు రిజర్వేషన్లు కల్పించడంలో తప్పులేదని, అయితే జమ్ముకు సంబంధించి అమిత్‌షా కార్యాచరణ తప్పుడు విధానంలో ఉంద న్నారు. కాశ్మీర్‌నుంచే పాలన సాగాలని, ఢిల్లీనుంచి పంపించిన గవర్నర్‌తో కాదని ఆయన పేర్కొన్నారు. పంజాబ్ ఎంపి డా.అమర్‌సింగ్ మా ట్లాడుతూ జమ్ముకాశ్మీర్‌లోని ఎస్సీఎస్టీలు రిజర్వే షన్లు, ఉపకార వేతనాలు పొందగలిగారా అని ప్రశ్నించారు. అంతకుముందు ఉభయసభలు రెండుసార్లు వాయిదాపడి పునరుద్ధరణ జరిగాయి. అనంతరం ఎగువసభలో స్వల్పకాలిక చర్చలు జరిగాయి.

# ఇండియా కూటమి సమావేశానికి పలువురు డుమ్మా!

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** ప్రతిపక్ష ఐక్యకూటమి ఇండియాలో భాగస్వామ్య పార్టీలమధ్య లుకలుకలు ప్రారంభం అయ్యాయన్న ప్రచారంతో కూటమి ఈనెల ఆరవ తేదీ నిర్వహించతలపెట్టిన సమావేశం ఈనెల మూడో వారానికి వాయిదా వేసారు. అంతకుముందు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే ఇండియా కూటమి సమావేశం ఈనెల 6వ తేదీ జరుగుతుందని ప్రకటించారు. దీనిపై భిన్న స్వరాలు వ్యక్తం కావడంతో 14 మంది సభ్యులు సమన్వయ కమిటీ ఖర్గే నివాసంలో బుధవారం భేటీ కావాల్సి ఉంది. అయితే ఈ సమావేశానికి కొన్ని పార్టీల అధినేతలు రాకపోవచ్చని తేలింది. బీహార్‌సీఎం నితీష్‌కుమార్ ఇప్పటికే ప్రకటించారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ బాహాటంగానే చెప్పారు. యుపి సమాజ్‌వాది అధినేత అఖిలేష్ యాదవ్ తాను కాకుండా తనప్రతినిధిని పంపుతున్నట్లు తెలిపారు. మమత అయితే ఉత్తర బెంగాల్‌లో ముందస్తుగా ఏర్పాటయిన కార్యక్రమాల వల్ల తాను కూటమి సమావేశానికి రాలేనని చెప్పారు. తనకు సమచారం అంది ఉంటే తప్పకుండా వెళ్లేవారమని చెప్పారు. అలాగే మరికొందరు ప్రతిపక్ష నాయకులు కూడా బుధవారంనాటి సమావేశానికి హాజరుకాకపోవచ్చని తేలింది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా రాకపోవచ్చు. మిచౌంగ్ తుపానుతో అనేక జిల్లాలు అతలాకుతలం అయినందున ఈసమావేశంలో పాల్గొనక పోవచ్చు.

అస్వస్థత కారణంగా రాలేకపో తున్నట్లు బీహార్ సిఎం తెలిపారు. జార్కండ్ సీఎం హేమంత్‌సోరెన్ ఇప్పటికే తాను రాలేక పోతున్నట్లు ఖర్గేకు వివరించారు. తనకురాష్ట్రంలో అత్యవసర కార్యక్రమాలునానన్నయని చెప్పారు. నాతరపున మా పార్టీప్రతినిధి వస్తారని సోరెన్ తెలిపారు. ఇండియా కూటమి పార్లమెంటరీ నాయకులు సమావేశం బుధవారం ఖర్గే నివా సంలో జరగాల్సి ఉంది. ఖర్గే కోఆర్డినేటర్ గురు దీప్‌సింగ్ పప్పల్ సమావేశం ఉందని ధృవీ కరిం చారు. కోఆర్డినేషన్‌కమిటీ సమావేశం తర్వాత పార్టీనాయకుల సమావేశం ఉంటుందని చెప్పారు. అయితే ఇపుడు లుకలుకల కారణంగా ఈ సమావేశం కూడా జరిగే అవకాశాలు లేవు. మరో నాలుగునెలల్లో జరిగే లోక్‌సభ ఎన్నికల కుగాను సీట్ల పంపకంపైనే ఈచర్చలు జరగాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీకి ఇండియా కూటమి సమావేశం కూడా ఇపుడు కీలకం అవుతోంది. రాజస్తాన్, ఛత్తీస్‌ఘర్‌లలో పార్టీ నష్టం చవిచూసింది. మధ్యప్రదేశ్‌లో కూడా అధికారపక్షమే గెలిచింది. ఇప్పటికే ఎస్‌పి చీఫ్ అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని ద్రోహం చేసిందని విమర్శలు చేస్తున్నారు. మొత్తం 28 విపక్షాల కూటమిగా ఏర్పడిన ఇండియా కూటమి పార్టీలు ఎన్డీయేను పార్లమెంటు ఎన్నికల్లో నిలువరించే కృషిలో ఉన్నాయి.

గత జూన్ 23న పాట్నాలో తొలి సమావేశం జరిగితే రెండో సమా వేశం బెంగళూరు జులై 17,18 తేదీల్లో జరిగింది. మూడో సమావేశం ఆగస్టు 31, సెప్టెంబరు ఒక టవ తేదీన ముంబయిలో జరిగింది. ముంబయి సమావేశంలోనే విపక్షనేతలు లోక్‌సభ ఎన్నికల్లో సమిష్టిగా పోటీచేయాలని తీర్మానించారు. సీట్ల పంపకం ఏర్పాట్లు కూడా సత్వరమే పూర్తి చేసు కోవాలని సూచించారు. జుడేగా భారత్, జీతేగా ఇండియా అన్న నినాదంతో సార్వత్రిక ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయించారు.

# అత్యంత సురక్షిత నగరంగా కోల్‌కతా

**కోల్‌కతా, డిసెంబరు 5:** భారత్‌లో కోల్‌కత్తానగరం వరుసగా మూడో సంవత్సరం కూడా అత్యంత సురక్షిత నగరంగా ఎంపికయింది. లక్ష జనాభాకు నేరాలనమోదు అత్యంత తకునకవగా ఉన్నట్లు జాతీయ క్రైమ్ రికార్డుల బ్యూరో వెల్లడించింది. ఈ తూర్పుప్రాంత మెట్రోపాలిస్ నగరం లక్ష జనాభాలో కేవలం 86.5 శిక్షార్హమైన నేరాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2022 సంవత్సరంలో అత్యంత తక్కువ నేరాలునమోదయిన నగరంగా కోల్‌కత్తా నిలిచింది. ఆ తర్వాత మహారాష్ట్రలోని పూణె 280.7, హైదరాబాద్ 299.2 చొప్పుననేరాలు నమోదయ్యాయి. శిక్షార్హమైన నేరాలు అంటే ఐపిసి, స్పెషల్, స్థానిక చట్టాల కింద నమోదయిన నేరాలను పరిగణిస్తారు. ఎన్సీఆర్బీ నివేదికల ప్రకారం కోల్‌కత్తాలో 2021లో ప్రతి లక్ష జనాభాకు 103.4 నేరాలు నమోదయ్యాయి. అదే 2022 సంవత్సరంలో కేవలం 86.5 నేరాలు నమోదు అయ్యాయి. 2020లో ఈసంఖ్య 129.5గా నమోదయింది. ఇక పూణె హైదరాబాద్ నగరాల్లో 2021 సంవత్సరానికి సంబంధించి 256.8, 259.9 చొప్పున శిక్షార్హమైన నేరాలునమోదయ్యాయి. దేశంలోని 20 లక్షలజనాభా పైబడిన 19 నగరాల్లో నమోదయిన నేరాలనుక్రోడీకరించి ఈ నివేదికను ఎన్సీఆర్బీ రూపొందించింది. అయితే మహిళలపై నేరాల్లో 2021లో కోల్‌కత్తాలో 1783, 2022లో 1890 చొప్పునకేసులు నమోదయ్యాయి. ఈ లెక్కన ప్రతి లక్ష జనాభాకు 27.1 చొప్పున కేసులున్నట్లు ఎన్సీఆర్బీ ప్రకటించింది. కోయంబత్తూరులో 12.9, చెన్నైలో 17.1 చొప్పున కేసులున్నాయి. ఈ ఏడాది ఈ మెట్రోపాలిటన్ నగరం హింసాత్మకమైన నేరాల్లో కూడా తగ్గుదల ఉంది. ప్రతి లక్ష జనాభాలో కేవలం 34 హత్యకేసులే ఉన్నాయి. గత ఏడాది 45 కేసులునమోదయ్యాయి. 2022లో కోల్‌కత్తాలో 11 అత్యాచారం కేసులునమోదయ్యాయి.



థాయ్‌లాండ్‌లో చెట్టును ఢీకొట్టి రెండు ముక్కలైన బస్సు

# 14 మంది మృతి, 20 మందికి గాయాలు

**బ్యాంకాంక్, డిసెంబరు 5:** ప్రయాణికులతో వెళుతున్న ఓ బస్సు అదుపుతప్పి చెట్టును ఢీ కొట్టిన ఘటన థాయ్ లాండ్‌లో చోటు చేసుకుంది. సోమవారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఈ ఘోరం జరిగింది. రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీ కొట్టడంతో బస్సు ముందు భాగంఅ రెండుగా చీలిపోయింది. కొంతభాగం నుజ్జునుజ్జుగా మారిపోయింది. ఈ ప్రమాదంలో బస్సులోని ప్రయాణికుల్లో 14 మంది స్పాట్‌లోనే చనిపోగా, మరో 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. వారిని దగ్గర్లోని ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. ప్రచౌప్ రీ ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని ప్రాథమికంగా తేల్చారు. వేగం కంట్రోల్ కాకపోవడంతో రోడ్డు పక్కనే ఉన్న చెట్టును ఢీ కొట్టిందని వివరించారు. అయితే ఈ ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. పూర్తి విచారణ తర్వాతే ప్రమాదానికి అసలు కారణం తెలుస్తుందని అధికారులు వివరించారు.

# ఇండొనేసియాలో మళ్లీ పేలిన అగ్ని పర్వతం: పెరిగిన మృతుల సంఖ్య




**జకార్తా, డిసెంబరు 5:** ఇండోనేషియాలోని మౌంట్ మరపి అగ్ని పర్వతం బద్దలైన ఘటనలో మృతుల సంఖ్య పెరిగింది. గల్లంతైన 12 మందిలో ఇద్దరు పర్వతారోహకుల మృతదేహాలను సోమవారం రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా మరణించి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. దీంతో ఈ ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. 50 మంది పర్వతారోహకులను ఆదివారం రెస్క్యూ సిబ్బంది కాపాడారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, ఆదివారం 75 మంది పర్వతారోహకులు మౌంట్ మరపి అగ్ని పర్వతం ఎక్కేందుకు వెళ్లారు. అదే సమయంలో విస్ఫోటనం జరగడంతో 11 మంది పర్వతారోహకులు మృతి చెందారు. 50 మందిని రెస్క్యూ బృందాలు కాపాడాయి. సోమవారం మరో ఇద్దరిని రక్షించాయి. మరో 12 మంది ఆచూకీ గల్లంతైంది. గల్లంతైన వారిలో ఇద్దరి మృతదేహాలను సోమవారంరాత్రి రెస్క్యూ బృందాలు కనుగొన్నాయి. మిగిలిన పది మంది కూడా ప్రమాద స్థలానికి దగ్గర్లోనే ఉన్నారనే సమాచారం ఆధారంగా వారు కూడా మృతి చెంది ఉంటారని భావిస్తున్నాం. వారి మృతదేహాలను కనుగొనేం దుకు గాలింపు ముమ్మరం చేశాం' అని స్థానిక పోలీసు అధికారి ఈదీ మర్దియాంటో తెలిపారు. ఇండోనేషియా జియోలాజికల్ శాఖ సమాచారం ప్రకారం, మౌంట్ మరపి దేశంలోనే మూడో అతిపెద్ద అగ్నిపర్వతం. దీనిచుట్టు పక్కల మూడు కిలోమీటర్ల పరిధి వరకు జన సంచారం నిషేధం. పర్వతారోహణకు వెళ్లేవారు ముందుగా ప్రభుత్వ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఆదివారం పరిమితికి మించి ఎక్కువ మంది పర్వతారోహకులు అక్కడికి వెళ్లడం వల్లనే ప్రాణ నష్టం అధికంగా ఉందని అధికారులు భావి స్తున్నారు. అగ్ని పర్వతం విస్ఫోటనం తర్వాత బూడిద మూడువేలమీటర్ల ఎత్తువరకు వ్యాపించింది.

# హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు ఏర్పాట్లు!

**కీవ్, డిసెంబరు 5:** ఇజ్రాయెల్ దళాలకు గాజాలో పెద్ద తలనొప్పిగా మారిన హమాస్ సొరంగాలను నీటితో నింపేందుకు యత్నాలు మొదలయ్యాయి. ఈఎత్తు ఫలిస్తే, సొరంగాల్లో నక్కిన హమాస్ దళాలు మొత్తం ప్రాణాలు కాపాడుకునేందుకు బయటకు రావాల్సిన పరిస్థితి తలెత్తుతుందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. తాజాగా ఈ వ్యూహంలో భాగంగా ఐడిఎఫ్ దళాలు భారీ నీటి పంపులను సొరంగాల వద్దకు చేరుస్తున్నాయి. ఈ విషయాన్ని వాల స్ట్రీట్ జర్నల్ కథనంలో పేర్కొంది. నవంబరు మధ్య నాటికి కనీసం ఐదు భారీ పంపులను అల్-షతి శరణార్థి శిబిరానికి ఒక కిలోమీటర్ దూరంలోకి చేర్చాయి. ఈ పంపులతో గంటకు వేల క్యూబిక్ మీటర్ల నీటిని సొరంగాల్లోకి పంపించొచ్చు. ఈ రకంగా కొన్ని వారాల్లోనే సొరంగాలను పూర్తిగా నింపేసే అవకాశం ఉంది. కాకపోతే బందీల విడుదల పూర్తికాక ముందే ఈ వ్యూహాన్ని ఇజ్రాయెల్ అమలు చేస్తుందా అనేది స్పష్టంగా తెలియడం లేదు. ఇప్పటి వరకు ఇజ్రయెల్ దీనిపై ఎటువంటి నిర్ణయం తీసుకోలేదు. ఎందుకంటే బందీలను సొరంగాల్లోనే సురక్షితంగా ఉంచామని గతంలో హమాస్ ప్రకటించింది. మరోవైపు అమెరికా అధికారులు కూడా ఇజ్రాయెల్ ఈ సొరంగాలను నిరుపయోగంగా మార్చా లని చూస్తోందని, దీనికి అనేక మార్గాలను పరిశీలిస్తుందని వెల్లడించారు.

హమాస్ కార్యకలాపాలకు కీలకమైన ఖాన్ యూనిస్ పట్టణసమీపానికి ఇజ్రాయెల్ బలగాలు చేరుకున్నాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మీడియా ధ్రువీకరించింది. ఈ నగరంలోని పలు లక్ష్యాలపై దాడులు చేసినట్లు ఐడిఎఫ్ దళాలు వెల్లడించాయి.



హమాస్‌లో ఖాన్‌యూనిస్ పట్టణానికి ఓ ప్రత్యేకత ఉంది. ఈ సంస్థ కీలక నాయకులైన యాహ్యా సిన్‌వార్, మహమ్మద్ డెయిఫ్ ఇక్కడి శరణార్థి శిబిరాల్లోనే పుట్టారు. వీరు ఈ నగరం కేంద్రంగానే కార్యకలాపాలు నిర్వహించి హమాస్‌లో వేగంగా ఎదిగారు. తాజాగా ఈ నగరంపై ఇజ్రాయెల్ దృష్టిసారించింది.

# కుంభవృష్టిగా పడిన వర్షం లెక్కలు ఇవే

- ఆకివీడు అత్యధికంగా వర్షపాతం నమోదయింది
- ప్రతి గంటకు సెంటీమీటర్ పైగానే వర్షం పడింది
- దీంతో ఆకివీడు నగరం చెరువుగా మారింది అసలే చుట్టూ
-చెరువులు ఊరు కూడా చెరువై జనానికి దడ పుట్టించింది.

ప్రభాత వార్త ... భీమవరం

MANDAL WISE RAINFALL IN MM OF WEST GODAVARI DISTRICT ON 05.12.2023
cumulative 8.30 AM to 8.00 P.M

| Sl.No | Mandal | 04-12-2023 upto 8.30 am | 05-12-2023 8.30 am | 05-12-2023 8.30 am to 4.00 pm | 05-12-2023 8.30 am to 8.00 pm | TOTAL |
|---|---|---|---|---|---|---|
| 1 | Akividu | 11.2 | 50.2 | 209.0 | 225.2 | 286.6 |
| 2 | Kalla | 10.2 | 48.2 | 193.6 | 203.0 | 261.4 |
| 3 | Undi | 6.2 | 55.8 | 145.2 | 170.2 | 232.2 |
| 4 | Bhimavaram | 20.2 | 54.2 | 138.6 | 149.6 | 224.0 |
| 5 | Mogalthur | 21.4 | 72.2 | 129.2 | 152.0 | 245.6 |
| 6 | Ganapavaram | 7.4 | 42.4 | 167.6 | 212.0 | 261.8 |
| 7 | Palacoderu | 26.6 | 45.4 | 109.0 | 125.6 | 197.6 |
| 8 | Tadepalligudem | 8.0 | 43.4 | 59.4 | 87.2 | 138.6 |
| 9 | Penumantra | 15.2 | 47.8 | 38.4 | 48.2 | 111.2 |
| 10 | Veeravasaram | 25.6 | 53.4 | 80.0 | 111.2 | 190.2 |
| 11 | Pentapadu | 5.8 | 39.4 | 83.0 | 103.4 | 148.6 |
| 12 | Palacole | 49.4 | 111.4 | 90.6 | 114.2 | 275.0 |
| 13 | Yelamanchili | 32.0 | 59.6 | 28.5 | 41.4 | 133.0 |
| 14 | Attili | 9.2 | 42.0 | 57.2 | 71.0 | 122.2 |
| 15 | Narasapuram | 22.4 | 46.4 | 43.4 | 62.6 | 131.4 |
| 16 | Penugonda | 13.6 | 63.4 | 21.2 | 36.4 | 113.4 |
| 17 | Achanta | 48.8 | 67.2 | 23.4 | 35.6 | 151.6 |
| 18 | Iragavaram | 12.0 | 54.4 | 34.4 | 39.8 | 106.2 |
| 19 | Poduru | 28.4 | 46.2 | 33.2 | 41.6 | 116.2 |
| 20 | Tanuku | 11.6 | 71.4 | 20.0 | 30.2 | 113.2 |
| | District Total | 391.0 | 1114.4 | 1704.9 | 2060.4 | 3565.8 |
| | District Average | 19.6 | 55.7 | 85.2 | 103.0 | 178.3 |

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త


## కష్టం నష్టం పై ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ప్రత్యేక అధికారి కన్నబాబు




నరసాపురం: ప్రభాతవార్త : తుఫానుకు ముందు, తీరం దాటిన తరువాత తీసుకోవాల్సిన చర్యలు పై రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారని పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి, మత్స్య శాఖ కమిషనరు కె.కన్నబాబు అన్నారు... మంగళవారం సబ్ కలెక్టరు కార్యాలయం అతిథి గృహంలో ఆయనను కలిసిన పాత్రికేయులతో కొద్దిసేపు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికలను దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని ప్రభావిత ప్రాంతాల్లో అన్ని ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని, జిల్లాలోని నరసాపురం, మొగల్తూరు రెండు మండలాల్లోని 12 గ్రామాలను తుఫాన్ ప్రభావిత ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందన్నారు. మొగల్తూరు మండలం పలు ప్రాంతాల పునరావాస కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఇప్పటికే వేగంగా సహాయం చర్యలు జరుగుతున్నాయని వీటిని పరిశీలించుటకు, మరింత వేగంతం చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేక అధికారి నియమించుట జరిగిందని, పశ్చిమగోదావరి జిల్లాకు నన్ను నియమించారని ఆయన తెలిపారు. జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో 25 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, 11 పునరావాస కేంద్రాలలో 1,220 కుటుంబాలు, 5,113 మందిని తరలించడం జరిగిందన్నారు. అలాగే 11 మంది గర్భిణీ స్త్రీలను ఆయా ప్రభుత్వ వైద్యశాలలకు తరలించామన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో మెడికల్ క్యాంపు ఉండేలా 14 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. పునరావాస కేంద్రాలలో తాగునీరు, భోజనం, కావలసిన మందులు, తదితర మౌలిక సదుపాయాలు కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకున్నామన్నారు. ఆచంట, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు పరిస్థితులను అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.రైతులు నుండి ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం పలు సడలింపులు జారీ చేసిందని ఆఫ్లైన్ ద్వారా జీపీఎస్ లేకపోయినా తమ స్వంత వాహనాలు వినియోగించు కోవచ్చునని ఆయన తెలిపారు. పశువులు కూడా ఏ ఒక్కటి మరణించకుండా సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారన్నారు. ధాన్యం కుప్పల మీద ఉన్నవాటిని భద్రపరుచు కునుటకు టర్పాలిన్లు సప్లై చేశామన్నారు. తేమ శాతం తో సంబంధం లేకుండా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి తమకు నచ్చిన రైసు మిల్లులకు తరలించు కోవచ్చునని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. తుఫాన్ తీరం దాటిన అనంతరం వరి, హార్టికల్చరు, తదితర వాటికి నష్టం అంచనాలు వేసి ప్రభుత్వ పరంగా సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి కె కన్నబాబు అన్నారు.

# ఊరు ఏరైపోయింది

## - కష్టం కన్నీరయ్యింది
## - తుఫాను..... ఓ పీడకల









రైతుల కష్టం కన్నీరైపోయింది. ఆగని వర్షం పలుచోట్ల సుడిగాలిలో పైకి లేచిన ఇల్లు వాహనాలు చెట్లు. కొయ్యని ఖరీఫ్ ఇక దక్కని పరిస్థితి. చాలా పైనుండి నీళ్లు ప్రవాహం. తీరం పొడవునా మండలాల్లో ప్రతి గంటకు సెంటీమీటర్ల వర్షపాతం. ఎడతెరిపి లేని వర్షంతో రోజుకు 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైన ఆకివీడు నగరం. నూజివీడు నుండి బియ్యపు తిప్ప వరకు అంతటా నష్టాలే. రాత్రి ఏడు గంటలకు మొదలైన వర్షం అతి భారీగా మారి ంది .పగలంతా కుండ పోత. రాత్రి ఏదో టాంకులతో పైనుంచి పోసినట్లుగానే వర్షం .నష్టం కోట్ల మీదే ఉంటుంది. అటు ఏలూరు ఇటు పశ్చిమ జిల్లాలో అధికారులు ప్రాణాలు సైతం తెగించి జోరు వర్షంలో తడుస్తూనే జనం వెంట నడిచారు. ప్రతి గింజను కాపాడలనే తపనతో రైతు వెంట పడ్డారు .బురదలో కాళ్లు కూరుకుపోయిన లెక్క చేయలేదు. అధికారులు కారులో సరదాగా తిరుగుతారులే అనుకునే విమర్శలకు చెక్ పెట్టారు. ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలతో అడుగడుగునా వర్షంలో నష్టాలను వడ పోశారు .ప్రజాప్రతినిధులు సైతం బాధితులకు బాసటగానిలిచ్చారు. ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ముంపు నీరు చేరింది. ఆకివీడు ఇళ్లల్లోకి వర్షం ఏరై పారింది . చెరువులకు గళ్ళు పడ్డాయి. వర్షం ఆక్వాను సైతం నష్టపరిచింది. ముఖ్యంగా మూడు రోజుల నుండి జనజీవనం స్తంభించిపోయింది. కూలి పనులు లేవు. మార్కెట్లో దుకాణాలు సగానికి సగం మూసివేశారు. సాయంత్రం 6 గంటలకు గాలి చినుకులు తో శ్రీనగర్ కర్ఫ్యూ వాతావరణం కనబడింది .పల్లెలు పట్నాలు తుఫాను ముసురుతో ముసుగుతన్నాయి. ఎప్పటికీ ఈ కష్టం తీరుతుందో డొక్కల ఆకలి నిండుతుందో అని ఎదురు చూస్తున్నారు. తుఫాను భయాన్ని కాదు కష్టాన్ని కూడా నెత్తిన పోసి వెళ్ళింది. ప్రభాతవార్త బృందం





మత్స్య శాఖ కమిషనర్ తుఫాను ప్రత్యేక జిల్లా అధికారి కే కన్నబాబు పశ్చిమ లో పలు మండలాల్లో సుడిగాలి పర్యటన రైతులకు ధైర్యం చెప్పి ప్రతి గింజ ప్రభుత్వం కొంటుందని హామీ. జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి జాయింట్ కలెక్టర్ సుందర రామిరెడ్డి సబ్ కలెక్టర్ అంబరీష్ ఆయన వెంట ఉన్నారు. ప్రభాతవార్త ..పెనుమంత్ర






జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రకృతి వైపరీత్యాలకు ఎదురు వెళతారు వెనకడుగు అనేది లేదు నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పాలి తుఫాను తో దిగులు పడవద్దు అని ప్రభుత్వం అండగా నిలుస్తుందని అధికారులు వెన్నంటి ఉంటారని జోరు వానలో రైతన్నకు ధైర్యాన్ని ఇచ్చారు ఆయన భీమడోలు పెదపాడు మండలాల్లో బురదను వర్షాన్ని లెక్కచేయకుండా తిరిగారు. ప్రభాతవార్త ఏలూరు





కాళ్ల మండలంలో తుఫాను బీభత్సాన్ని సృష్టించింది ఎటు చూసినా నీళ్లే
ప్రభాతవార్త కాళ్ళ







తుఫాన్ కారణంగా ఈదురు గాలులు ఎక్కువ ఉ ండడంతో పోలవరం మండలం పట్టిసీమ పుణ్యక్షేత్రానికి గోదావరి నదిపై తిరిగే లాంచీ ని , మరియు పాపికొండలకు విహారయాత్రకు వెళ్లే బోట్లు నిలుపుదల చేసిన అధికారులు ప్రభాతవార్త పోలవరం



చాట్రాయి మండలం నరసింహారావు పాలెం గ్రామంలో నేలకొరిగిన మిర్చి పంట
ప్రభాతవార్త చాట్రాయి











నూజివీడు డివిజన్లో తుఫాను బీభత్సం సృష్టించింది వరి వరి పంట మిర్చి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది భారీ వర్షంతో దారులన్నీ చెరువులుగా మారాయి రాకపోకలు ఇబ్బంది ఏర్పడింది
ప్రభాతవార్త నూజివీడు

# వీరవాసరంలో టోర్నడో బీభత్సం











- నిలిచిన ట్రాఫిక్ యుద్ధ ప్రాతిపదికన క్లియరెన్స్ ప్రభాతవార్త వీరవాసరం








నిడమర్రు మండలం అడవి కోల ను గ్రామ రైతులు
వేలేరుపాడు మండలంలో



ఆకివీడు మండలంలో ఒక్కరోజులో దాదాపు 30 సెంటీమీటర్ల వర్షపాతం నమోదయింది రెండు జిల్లాల్లోనూ ఇదే అత్యధికం నీరు ఇళ్లల్లోకి చేరింది గృహవాసులు అనేక ఇబ్బందులను ఎదుర్కొన్నారు
ప్రభాతవార్త కాళ్ళ









లిఖితపూడిలో ...నరసాపురం రూరల్ ప్రభాతవార్త

## ఆడమిల్లిలో భార్యను అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన



కామవరపుకోట, డిసెంబర్ 5, ప్రబాతవార్త : కుటుంబ కలహాల నేపథ్యంలో భర్త ,భార్యను అతి కిరాతకంగా హతమార్చిన సంఘటన మంగళవారం కామవరపుకోట మండలం ఆడమిల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆడమిల్లికి చెందిన టి. చిన యేసు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు.గత కొంతకాలంగా యేసు తన భార్య శిరీష తో (33)తరచూ గొడవలు పడుతూ ఉండేవారని తెలిపారు. అనుమానం పెనభూతం అయ్యి మంగళవారం బార్య శిరీష తో వాగ్వివాదానికి దిగి గొడ్డలితో అతి దారుణంగా హత మార్చినట్లు పోలీసులు తెలిపారు.చినయేసుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి నట్లు తెలిపారు. మృతురాలు శిరీష కు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు.జంగారెడ్డిగూడెం సీఐ పి. రాజేష్, తడికలపూడి ఎస్సై ఎం. జయబాబు సంఘటన స్థలానికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి నట్లు తెలిపారు.

## తుఫాన్ ప్రభావం కారణంగా ఆరు పునరావాస కేంద్రాలు ఏర్పాటు తాసిల్దార్




మొగల్తూరు డిసెంబర్ 5 ప్రభాత వార్త :బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు రక్షణ కొరకు ఆరు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని మండల తాసిల్దార్ జి అనిత కుమారి తెలిపారు పేరుపాలెం నార్త్ గ్రామంలో రెండు పేరుపాలెం సౌత్ గ్రామంలో మూడు కేపీ పాలెం గ్రామంలో ఒకటి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేస్తామని తెలిపారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తమై పునరావాస కేంద్రాలకు రావాలని ఆమె కోరారు

# ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడిగా కేదారిశెట్టి రవికుమార్



నిడదవోలు డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు రాయపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షుడిగా కేదారి శెట్టి రవికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య సేవా సంఘం రాయపేట ఆధ్వర్యంలో నిర్వహించిన వన సమారాధన కార్యక్రమంలో ఎన్నిక నిర్వహించారు. కార్యదర్శిగా కేదారి శెట్టి నెహ్రూ కోశాధికారిగా వలివేటి వెంకట సుబ్బారావు. మహిళా విభాగం అధ్యక్షురాలుగా కేదారిశెట్టి పద్మిని కార్యదర్శిగా కేదారి శక్తి సునీత కోశాధికారిగా జయవరపు లక్ష్మీ సుభద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేదారిశెట్టి వెంకటేశ్వరరావు మడిపల్లి భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఫిలిప్పీన్స్ లో డాక్టరేట్ పొందిన డాక్టర్ దాసరి సాయి శ్రీ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జయవరపు రాజా కంకిపాడు వెంకటేశ్వరరావు దాసరి శ్రీను పెనుగొండ ప్రభాకర్ నూరు సురేష్ తుమ్మలపల్లి కాశి పెనుగొండ రజిని కొత్త గీత సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భీమవరం ముంపు ప్రాంతాలలో టీడీపీ నేత కోళ్లనాగేశ్వరరావు



భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త : ఈరోజు భీమవరం నియోజకవర్గంలో వర్షం కారణంగా మునిగిపోయిన వరిసచేలను పరిశీలించిన ఏఎంసీ మాజీ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శి,టిడిపి నాయకులు కోళ్ల నాగేశ్వరరావు .వర్షం కారణంగా దెబ్బతిన్న వరిచేలను, కళ్ళాల్లో ఉన్న ధాన్యాన్ని రైతులతో కలిసి పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధికారులను రాష్ట్ర ప్రభుత్వాన్ని త్వరితగతిన ధాన్యాన్ని కొనాలని మునిగిపోయిన వరిచే లకు నష్టపరిహారం వచ్చే విధంగా రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్న డ్రైనేజ్ కాలవలను అధికారులు స్పందించి శుభ్రం చేయాలనీ రైతులకు ఇన్పుట్ సబ్సిడీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరారు .ఈ విషయాలన్నీ కూడా నారా చంద్రబాబు నాయుడు గారి ద్వారా ప్రభుత్వ దృష్టికి కూడా తీసుకెళ్తామని ఈ సందర్భం గా చెప్పడం జరిగినది.

## తడిచిన ప్రతి ఒక్క ధాన్యపు గింజను కొనుగోలు చేస్తాం : జడ్పీ చైర్మన్ పద్మశ్రీ



ప్రభాతవార్త-ఏలూరు : మిచాంగ్ తుపాను కారణంగా విస్తారముగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్క ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ చెప్పారు. అందువల్ల జిల్లాలోని రైతులు ఎవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని కోరారు. మిచాంగ్ తుఫాను నేపథ్యంలో ఏలూరు జిల్లాలో ఏడ తూర్పు లేకుండా కురుస్తున్న వర్షాలు కారణంగా పెదపాడు మండలంలోని కొత్తూరు గ్రామ పరిసర ప్రాంతాలలో నీట మునిగిన పంట పొలాలను చైర్మన్ పద్మశ్రీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను హెచ్చరిక కారణముగా జిల్లాలో పలు ప్రాంతాలలో కురిసిన ఆకాల వద్ద కారణంగా, జిల్లా యంత్రాంగం అంతా కూడా అప్రమత్తమై ఉన్నారన్నారు. జిల్లాలో ప్రస్తుత ఖరీఫ్లో 261 రైతు భరోసా కేంద్రాలను ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా గుర్తించి 133 కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా 13,142 మంది రైతుల నుంచి 224.65 కోట్ల రూపాయలు విలువైన 1,02,964 మెట్రిక్ టన్నుల ధాన్యమును కనీస మద్దతు ధరకు సేకరించడం జరిగిందన్నారు. కోతకాబడిన దాన్యమును ఆప్ లైన్ పద్ధతి ద్వారా తరలించడం జరుగుతుందని వివరించారు. ఇప్పటికి రవాణా ప్రక్రియలో ఉన్న ధాన్యం తగు జాగ్రత్తలో ఉన్న వాటిని రైసు మిల్లు వారిచే దిగుమతి చేసుకుంటామన్నారు. ఏదైతే ధాన్యం కోత కాబడి ఆరబెట్టి దశలో ఉన్న ధాన్యమును అమ్ముకొనుటకు సిద్ధంగా ఉంటే అటువంటి దాన్యాన్ని పూర్తిగా అఫ్ లైన పద్ధతిలో రవాణా చేసి తగిన జాగ్రత్తతో రైసు మిల్లులకు తరలించడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. వ్యవసాయ శాఖ అంచనా ప్రకారం గత రెండు రోజులుగా అనగా 3, 4 తేదిలలో 18,000 మెట్రిక్ టన్నుల కోత కాబడిన ధాన్యానికి కావలసిన గోనె సంచులు, వాహనములు, ముటా వారిని సమకూర్చి రైస్ మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. రెండవ పంటగా మినుములు, పెసలు విత్తనములు వేసిన రైతులకు కూడా మరల విత్తనములు అందేటట్లు చూస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏడి సుబ్బారావు, పెదపాడు తహసిల్దార్ విజయకుమార్ రాజు,మండల వ్యవసాయ అధికారి, పెదపాడు ఎంపీపీ బత్తుల రత్నకుమారి, బిసి సెల్ అధ్యక్షులు ఘంటా ప్రసాద రావు, కొత్తూరు సర్పంచ్ పద్మావతి, కడిమి గోవింద రావు మరియు రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు నిబంధనలు సడలించాలి

**- తడిసిన ధాన్యంను నిబంధనలు సడలించి ఎక్కడికక్కడే కొనుగోలు చేయాలి- ఎమ్మెల్యే నిమ్మల**

**- జోరు వానలో పర్యటించి రైతుల కష్టంలో మమేకమైన నిమ్మల**





ప్రభాతవార్త పాలకొల్లు : తుఫాను ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు తడిసిన ధాన్యమంను ప్రభుత్వం నిబంధనలు సడలించి ఓబ్బిడి చేసుకునేలా ఎక్కడికక్కడే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మలంరామానాయుడు డిమాండ్ చేశారు. ఆయన మంగళవారం పాలకొల్లు నియోజకవర్గం లో భారీ వర్షాలకు తడిసిన, నష్టపోయిన ధాన్యం రాశులను, ముంపుకు గురైన వరి చేలను పరిశీలించారు. కుండాపోతగా కురుస్తున్న భారీ వర్షం లోనే తడుస్తూ పర్యటించారు. నష్టపోయిన రైతుల కష్టాలు, బాధలను స్వయంగా చూసి చలించిపోయారు. జోరు వానలో తడిసిన ధాన్యమును కాపాడుకునేందుకు రైతులు పడుతున్న కష్టంలో ఎమ్మెల్యే రామానాయుడు మమేకమవుతూ పార చేతబట్టి బాటలు తీశారు బరకాలపై నుండి పోతున్న వర్షపు నీరును బయటకు తోడారు.పడిపోయిన వరి చేలు నుండి నీరు డ్రైన్స్ కు వెళ్లేలా అధికారులకు పలు సూచనలు చేశారు. చేతికి అందాల్సిన పంటను పూర్తిగా కోల్పోయామని ఎమ్మెల్యే నిమ్మల వద్ద రైతాంగం ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిమ్మల విలేకరులతో మాట్లాడుతూ భారీ వర్షాలకు కల్లాలపై ఉన్న ధాన్యం రాశులు తడిసిపోవటం ,వరిచేలు నేల కొరగడం వలన ఎకరానికి 40వేలు వ్యవసాయ పెట్టుబడి పూర్తిగా రైతులు నష్టపోయారన్నారు. ధాన్యం కొనుగోలులో తేమశాతం నిబంధనలు సడలించినట్లు అధికారులు రెండు రోజుల కిందట అదే వారం రోజుల కిందటే చెప్పి ఉంటే బొబ్బిలి చేసుకొని రైతాంగం నష్టపోయేవారు కాదన్నారు. తుఫాను ప్రభావం కోస్తా ప్రాంతంలో తీవ్రంగా ఉంటుందని పది రోజుల కిందటే వాతావరణ శాఖ హెచ్చరికలు చేసిన ముఖ్యమంత్రి జగన్ పట్టించుకోకపోవడం వల్లనే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.తుఫాను ఉపద్రవం ముంచుకొచ్చిన తర్వాత ప్రభుత్వం తేమ శాతం నిబంధనలు సడలించడం, ప్రత్యేక అధికారులను నియమించడం వలన జరిగిన నష్టాన్ని తీర్చలేమన్నారు. తుఫాను ప్రభావ ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైనందువలనే రైతులతో పాటు మత్స్యకారులు, ఆక్వా రైతులు, ఇతర వ్యవసాయ రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. రైతులకు ఇన్సూరెన్స్ తో పాటు ఇన్పుట్ సబ్సిడీ అందించాలని ఎమ్మెల్యే నిమ్మల తెలిపారు.


వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## తడిసిన వరికుప్పలను పరిశీలిస్తున్న ఏవో మురళి కృష్ణ



లింగపాలెం ప్రభాతవార్త డిసెంబర్ 5....లంలోని మిచ్చాంగ్ తుఫాన్ వర్షాలకు రైతులు పొలాల్లోకి వెళ్లి ఏవో కోటగిరి మురలీకృష్ణ వ్యవసాయ శాఖ సహాయకులు ధాన్యం కుప్పలను పరదాలతో కప్పాలని తగు సూచనలు సూచించారు వరి పొలాలు సుమారు 70 ఎకరాలు తడిచినట్లు తెలిపారు ఆవేదన చేందనవసరం లేదని వీరికి తెలిపారు

## తుఫాను ప్రభావంతో లోతట్టు ప్రాంతాలు జలమయం



ప్రభాతవార్త కొయ్యలగూడెం: మీ చాంగ్ తుఫాన్ అల్పపీడనంతో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది ఏలూరు జిల్లా కు రెడ్ అలర్ట్ ఇవ్వడంతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు. కొయ్యలగూడెం మండలం పరంపూడి పంచాయతీ లో ఉన్న లోతట్టు ప్రదేశాలైన దళితుల పేట, తారకరామా నగర్, తో పాటు అనేక వార్డులు జలమయం అయ్యాయి. లోతట్టు ప్రాంతంలో ఉన్న గృహాల్లోకి నీరు చేరుకోవడం జరుగుతుందని ప్రజలు అంటున్నారు, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వ్యర్థాలు మురికి నీరు రోడ్లపైకి ఇళ్లల్లోకి చేరి దుర్వాసన వస్తుందని, ప్రజలు అంటున్నారు. గ్రామాలలో కనీస అవసరాలు అయినా నీరు, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, చెత్త సేకరణ వంటి పంచాయితీ చెయ్యవలసిన విధులను సక్రమంగా చేయకపోవడం వలన విపత్తులు వచ్చినప్పుడు ప్రజలకు జ్వరాలు, టైఫాయిడ్, మలేరియా, కలరా, వంటి ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తున్నాయని ఇప్పటికైనా ఉన్నతాధికారులు నాయకులు లోతట్టు ప్రాంతాలలో నివసించే వారిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నా రూ

## రైతులనుండి 6 లక్ష ల 37వేల మెట్రిక్ టన్నులు కొనుగోలుచేశాం : మంత్రి కారుమూరి

అత్తిలి – డిసెంబర్ 5( ప్రభాత వార్త ): మిచోంగ్ తుఫానువల్ల రైతులు ఏవిధంగానూ నష్ట పోరాదనే ఉద్దేశంతో యుద్ధ ప్రాతిపదికన 6 లక్షల 37 వేల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తుఫాన్ కు గురైన దువ్వ , వరిగేడు , బల్లిపాడు , అత్తిలి తదితర ప్రాంతాలలో మంత్రి కారుమూరి జోరున కురుస్తున్న భారీ వర్షం లో పర్యటించారు. కుప్పలు వేసుకున్న రైతులతో మాట్లాడారు. కోతకు సిద్ధంగా ఉన్న వరిచేలను పరిశీలించారు. తుపాను వల్ల ఏ ఒక్క రైతు నష్ట పోరాదని ముఖ్యమంత్రి ఇచ్చిన ఆదేశాలమేరకు ఆన్లైన్ లో 5 లక్షల 30 వేల మెట్రిక్ టన్నులు ఆఫ్ లైన్ లో లక్ష 7 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. రైతులకు 11 వందల కోట్లకు ఇప్పటికే 880 కోట్లు నగదును జమచేసినట్లు చెప్పారు. 2 వందల కోట్లు 2 వేలమంది రైతులకు 2 రోజుల్లో జమచేస్తామని మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో తేమ శాతాన్ని పట్టించుకోవద్దని ఆదేశించినట్లు తెలిపారు. స్వర్ణ రకం పడిపోయే స్వభావం ఉందని అదృష్టం వల్ల 98 శాతం వరి కోత అవ్వటం , మిల్లులకు తరలించటం జరిగిపోయిందన్నారు. 1318 రకం గాలికి తట్టుకుంటుందని ఈ పంటను వర్షాలు తగ్గిన వెంటనే నూర్పిడులు పూర్తిచేసి మిల్లులకు తరలించేలా చూస్తున్నట్లు తెలిపారు. రైతు బాగుండాలనే ఆకాంక్ష కల్గిన ప్రభుత్వం తమదని అందుకే ముఖ్యమంత్రి జగన్ అను క్షణం సమీక్ష చేస్తున్నారని తెలిపారు. తుపాను వల్ల తీర ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి భోజన వసతి సదుపాయాలు కల్పించినట్లు మంత్రి నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి వెంట ఎఎంసి చైర్మన్ భరణి ప్రసాద్ , తాసిల్దార్ ఏవి . రామాంజనేయులు , వ్యవసాయాధికారి టికె . రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను, వర్షప్రభావిత ప్రాంతాలలో..

### ప్రతేకధికారి కన్నబాబు, కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త : తుఫాన్ సహాయక చర్యలు పర్యవేక్షణ ప్రత్యేక అధికారి కె.కన్నబాబు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ రామ్ సుందర్ రెడ్డి తో కలిసి ఆచంట మండలం వేమవరంలో వరి చేలను పరిశీలిస్తున్న దృశ్యం.

## స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి .. 60 మందికి భోజనాలు, దుప్పట్లు పంపిణీ



భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త : ప్రస్తుత తుఫాన్ అన్ని ప్రాంతాలను అతలకుతలం చేస్తుందని, ప్రభుత్వాలు తక్షణ కర్తవ్యంగా అధికారులను అప్రమత్తం చేశాయని, అయితే ప్రభుత్వం పాటు స్వచ్ఛంద సంస్థలు సహాయ సౌజన్య కార్యక్రమాలు చేపట్టాలని శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి కోరారు. మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, డిటిలతో బాధితుల విషయాలపై చర్చించడం జరిగిందని, వారి తెలిపిన మేరకు దుర్గపురం రోడ్డులో 60 మందికి భోజనాలు, స్కూల్ హెడ్ మాస్టర్ బాబాజీ సాహెబ్ సహకారంతో దుప్పట్లు పంపిణీ చేశామని తెలిపారు. మా సంస్థల ద్వారా సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. రెవెన్యూ సిబ్బంది విఆర్వో రాంబాబు, జక్రయ్య పాల్గొన్నారు.

## తుఫాను తో కుదేలైన రైతన్న



వీరవాసరం , ప్రభాతవార్త , డిసెంబర్ 5: మిచాంగ్ తుఫాను తో రైతన్నల ఆశలన్నీ ఆవిరయ్యాయి. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంటచేలన్నీ పూర్తిగా నీటిమునిగాయి. తుఫాను వస్తుందని కంగారులో కోత మిషన్లతో కోసిన ధాన్యం సైతం కళ్ళాల్లోనూ, రహదారుల ప్రక్కన రాశులు గా రైతులు వేసి ఉంచడం జరిగింది. వీటి చుట్టూ వర్షం నీరు చేరడంతో రాశులు సైతం నీటితో మునిగిపోవడం జరిగింది. నీటిని తప్పించేందుకు సైతం సమయం లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో ధాన్యంరాశులు నీటిలో తేలియాడుతూ ఉండటంత రైతులు ఆశలన్నీ అడియాసలయ్యాయి. పంట ఎంత చేతికి వస్తుందో తెలియక రైతులందరూ దిగాలు పడిపోయారు. ఆరుగాలం శ్రమించిన పంట చేతికందే సమయంలో తుఫాను కారణంగా నీటి పాలవడంతో రైతుల ఆవేదన చెప్పనలవి కాకుండా ఉంది. అసలే అంతంత మాత్రంగా ఉన్న పంట మరియు ధరలతో నీరుగారిన రైతన్నకు తుఫాను ప్రభావంతో పూర్తిగా కష్టాలలో మునిగిపోయారు. రహదారులు సైతం నీట మునిగి ప్రయాణికులు పలు ఇబ్బందులు ఎదుర్కోవడం జరిగింది.

## ముంపునకు గురైన దువ్వ రోడ్లు .



అత్తిలి – డిసెంబర్ 5( ప్రభాత వార్త ):మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో గత రెండు రోజులగా కురుస్తున్న వర్షాలకు దువ్వలో లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమైమయ్యాయి. కమ్మవారి రామాలయం, నీలం వీధి, బ్యాంకు రోడ్, పాఠశాల రోడ్, సంత మార్కెట్, దుర్గవారి వీధి మొదలైన ప్రాంతాలు జలమైమాయ్యాయి. దీనితో డ్రైనేజీలు పొంగిపోర్లయి. వాహన రాకపోకలుకు ఆటంకలు తలెత్తయి. ఎడతెరుపు లేని వర్షంతో ప్రజలు ఇబ్బ%శీ%దులకు గురైన్నారు.గ్రామంలో ప్రధాన రోడ్లు వర్షపు నీటితో నిండిపోవడంతో అధికారులు జెసిబి లు తీసుకువచ్చి సహాయక చర్యలు ప్రారంభించారు. గ్రామ ప్రధాన వీధుల్లోనూ నీటి ప్రవాహంతో నిండిపోవడంతో సహాయక చర్యలు ముమ్మరం చేశారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలి....



భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాన్ ప్రభావం వల్ల రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయం లో వ్యవసాయ శాఖ, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు, ఇందులో భాగంగానే భీమవరం మండలం, వీరవాసరం మండలం తాసిల్దారులతో ఫోన్లో మాట్లాడి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తుఫాను ప్రభావం తగ్గే వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల గ్రామాల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రైతులు ఆందోళన చెందనక్కర్లేదని, ప్రతి ధాన్యపు గింజను కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సహకారం తీసుకుని నియోజకవర్గంలో పంట పొలాల పరిస్థితి, ఆరబెట్టిన ధాన్యం పరిస్థితిపై నివేదికలు తయారు చేయాలని ఆదేశించారు. రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. భీమవరం పట్టణంలో దుర్గాపురం స్కూల్లో, మెంటే వారి తోట స్కూల్లో, లంక పేట చర్చిలో, భీమవరం మండలం దొంగపిండి, నాగిడిపాలెం లోనరి గ్రామాలలో ప్రస్తుతానికి పునరావసకేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కేంద్రాలకు సంబంధించి ప్రత్యేక అధికారులను కూడా నియమించడం జరిగిందని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అధికారుల సూచనలను పాటించాలని కోరారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజలకు ప్రభుత్వమే అన్ని సదుపాయాలు కల్పిస్తుందని అన్నారు. ఈదురు గాలుల వల్ల కరెంటు వైర్లు తెగిపడిన చోట వెంటనే విద్యుత్తు పునరుద్ధరణ కార్యక్రమాన్ని కూడా చేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. భీమవరం పట్టణంలో వర్షపు నీరు ఎక్కువసేపు రోడ్లపై ఉండకుండా డ్రైనేజీ సిస్టం ద్వారా నీటిని యనమదుర్రు డ్రైన్ కి మళ్లించే విధంగా డ్రైనేజీ సిస్టం ను ఎప్పటికప్పుడు మెరుగుపరిచే విధంగా మున్సిపల్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ సమీక్షలో వ్యవసాయ శాఖ ఏడి సిహెచ్ శ్రీనివాస్ ఏవో నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల పాల్గొన్నారు.

## నేడుకూడా విద్యా సంస్థలు బంద్

భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త : తుఫాను తీరం దాటి బలహీన పడుతున్న సందర్భంలో అధిక వర్షాలు కురిసే పరిస్థితి ఉందని దీని దృష్టిలో పెట్టుకుని బుధవారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవును ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని అన్ని ప్రైవేటు, ప్రభుత్వ విద్యాసంస్థలు కచ్చితంగా ఉత్తర్వులను పాటించాలని ఆమె ఆ ప్రకటనలో తెలిపారు.

## తుఫాన్ ప్రభావ ప్రాంతాలలో తక్షణ చర్యలు చేపట్టాలి - వేంపాటి విష్ణు

కైకలూరు డిసెంబర్ 5 (ప్రభాతవార్త) : మిచౌంగ్ తుఫాన్ నేపథ్యంలో కైకలూరు నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రభుత్వం తక్షణమే తుఫాన్ ప్రభావ ఉపశమన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతాపార్టీ కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వేంపాటి విష్ణు రావు జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు. ముఖ్యంగా ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి వారికి ఆహార భద్రత కల్పించి అవసరమైన వారికి తక్షణ వైద్య సహాయం అందించాలన్నారు.రక్షిత మంచినీరు సరఫరా చేయాలి ,వర్షం నీరు నిల్వ ఉండకుండా మురుగు కాల్వలను శుభ్రం చేయాలి, అంటువ్యాధులు ప్రభలకుండా తక్షణమే యాంటీ లార్వా మందులను స్ప్రే చేయాలని, ఎస్ డి ఆర్ ఎఫ్ నిధులను విడుదల చేసి యుద్ధ ప్రాతిపదికన తుఫాన్ ప్రభావ ఉపశమన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.

## ఆందోళన చెందవద్దు అండగా ఉంటా- లావేటి శివాజీ




కైకలూరు డిసెంబర్ 5 (ప్రభాతవార్త): ఆందోళన చెందవద్దు అండగా ఉంటానని ఓబీసీ రాష్ట్ర నాయకులు లావేటి వీర శివాజీ భరోసా కల్పించారు. మంగళవారం మండవల్లి, కైకలూరు మండలాలలో భారీ వర్షాలతో ఇబ్బందులు పడుతున్న కొన్ని గ్రామాలను పర్యటించి వారి కుటుంబాలను ధైర్యం చెప్పి జాగ్రత్తగా ఉండాలని అయన సూచనలు చేశారు. గాలి వీచినప్పుడు బయటకు వెళ్లరాదని వరదలు వలన ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే నాకు ఫోన్ చేయాలని ఆహారం, వసతి ఏర్పాట్లు చేస్తానని హామీ ఇచ్చారు.

# ఎడతెరిపిలేని వర్షం అల్లాడుతున్న రైతాంగం



చాట్రాయి, డిసెంబర్ 5, ప్రభాతవార్త : తుఫాను ప్రభావంతో గత రెండు రోజుల నుండి ఎడతెరపు లేకుండా వర్షం కురుస్తుండటంతో పంటలు రక్షించుకునేందుకు అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. కోసిన పంట కల్లాల్లో ఉండగా ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఇబ్బందులు పడుతున్నారు. వరి కోత కొయ్యని పంటలు నేల కొరకడంతో వంట నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాట్రాయి మండలంలో 60 శాతానికి పైగా వరి పంట పూర్తయినప్పటికీ మిగిలిన పంట రక్షించుకునేందుకు రైతులు ఇబ్బంది పడక తప్పడం లేదు. ఇటీవలే పెట్టిన మొక్కజొన్న పంట నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఎలా ఉండగా మండలంలోని నరసింహారావు పాలెం గ్రామంలో మిర్చి పంట నేలకు ఒరిగింది. వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టామని ప్రస్తుతం పంట చేతికి వచ్చిందని ఈ సమయంలో తుఫాను మిర్చి పంటను దెబ్బతీసిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా మండలంలో అన్ని గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి శివశంకర్, తహసిల్దార్ విశ్వనాథరావు పర్యటించి పంట నష్టాలను అంచనా వేయటంతో పాటు పంటను రక్షించుకునేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరిస్తున్నారు. చాట్రాయి మండలంలో 30 సెంటీమీటర్ల పైగా వర్ష పాతం నమోదయినట్టు అధికారులు వెల్లడించారు. అయితే ఈ వర్షం కొందరు రైతులకు మేలు చేస్తుండగా మరికొందరికి నష్టం చేస్తోందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా మామిడి పంటకు ఈ వర్షం నష్టం చేకూర్చిపెడుతుందని అదే పామాయిల్ పంటకు మేలు జరిగే అవకాశాలు ఉన్నట్లు రైతులు తెలియజేస్తున్నారు. ఏది ఏమైనా మెట్ట ప్రాంతమైన చాట్రాయి మండలంలో ఎక్కువగా ఆరుతడి పంటలకు నష్టం జరిగే అవకాశాలు ఉన్నట్లు పలువురు తెలియజేస్తున్నారు.




## ముంపుకు గురైన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

- ముంపు పంటలను పరిశీలించిన
- ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు



నిడదవోలు డిసెంబర్ 5 (ప్రభాతవార్త): తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు పట్టణం మండలంలో తుఫాను కారణంగా భారీ వర్షాలు కురిసాయి. మంగళవారం ఉదయం నుండి ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తుండడంతో జనజీవనం స్తంభించింది. మండలంలో సుమారు 75% వరి కోతలు పూర్తయినప్పటికీ డెల్టాలో పలు గ్రామాలలో సుమారు 1500 మెట్రిక్ టన్నుల ధాన్యం పొలాలలోనే ఉన్నదని పిఏలే పంటలు కావడంతో కోతలు ఆలస్యమైనట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలుపుతున్నారు. మండలంలోని కలవచర్ల మునిపల్లి తదితర గ్రామాలలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్ నాయుడు పర్యటించి ముంపుకు గురైన పంట పొలాలను పరిశీలించారు. మండలంలోని మెట్ట ప్రాంతంలో ధాన్యం కోతలు పూర్తయినప్పటికీ అక్కడక్కడ డెల్టా ప్రాంతంలో కోతలు జరగాల్సి ఉ న్నాయని అయితే రంగు మారిన ధాన్యం అయినా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తుందని రైతులు అధైర్య పడవద్దు అని అన్నారు. రోడ్ల పైన ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని ఆయన కోరారు. అక్కడక్కడ ముంపు గురైన పొలాలను పరిశీలించి రైతులకు ధైర్యం చెప్పారు. ఉ దయం తాసిల్దార్ గంగరాజు మండల వ్యవసాయ అధికారి జి.సత్యనారాయణ పలు ముంపు పొలాలను పరిశీలించారు.

## అధిక వర్షాలకు అల్లాడుతున్న ప్రజలు



రైతులకు కోరుతున్నారు

మొగల్తూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త : గత మూడు రోజుల నుండి బంగాళాఖాతంలో మిచౌంగ్ తుఫాను ఏర్పడిన కారణంగా అధిక వర్షాలు కురవడంతో ప్రజలకు పనులు లేక తిండి లేక లబోదిబోమంటున్నారు చేతి వృత్తి పనివారు 26 రకాల పనివారు పని లేక తినడానికి తినలేని వాపోతున్నారు అలాగే పశువులు బయటకు మేపడానికి కూడా వీలు లేదని పచ్చి గడ్డి ఒట్టిగడ్డి లేక పస్తులు ఉన్నాయని రైతులు కన్నీరు అవుతున్నారు అలాగే ప్రజలకు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్ర లోనే పశువుల కూడా ఏర్పాటు చేసి ప్రభుత్వం నుండి ఉచితంగా దాన ఏర్పాటు చెయ్యాలని

### కోనయ్య కోడు ఉప్పొంగి గ్రామంలోకి చొచ్చుకొస్తున్న నీరు భయాందోళనలో ప్రజలు

మొగల్తూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త : గత మూడు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మొగల్తూరు మండలం మొగల్తూరు గ్రామ పంచాయతీ పరిధి చేనిగారికి పేటకు ఆనుకునిఉన్న కోనయ్య కోడు ముంపు కాలం నుండి వర్షపు నీరు గ్రామంలోకి చొచ్చుకు రావడంతో గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు ఈ వర్షం ఇలాగే కురిస్తే భారీ ఆస్తి నష్టం జరుగుతుందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు కోనయ్యకోడును ప్రక్షాళన చేసే ప్రభుత్వం తప్పే ఏర్పాట్లు చేస్తే గ్రామంలో వర్షపు నీరు చుక్క అనేది ఉండదని గ్రామస్తులు చెబుతున్నారు ఎన్ని ప్రభుత్వాలు మారినా కోనేకోడు మాత్రం తవ్వడం లేదు కోనయ్య కోడు తవ్వడం వల్ల రైతులకు వేలో నిలవన్న నీరు ఈ కోనయ్య కోడు లో కలుస్తుంది నీ రైతులు పంటలు బాగుపడతాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు మొగల్తూరు గ్రామంలో ఉన్న నీరంతా కోనయ్య కోడుకు చేరుకోవాలి అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి కో నైకోడును తవ్వించి రైతులకు మంచి మేలు జరిగేటట్లు విధంగా చూడాలని అలాగే వర్షాకాలంలో మునిగినీరు ఎక్కడ నిలబడకుండా కోనేకోడులో కలిసేటట్లు చూడాలని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

## జిల్లా స్థాయి క్రైస్తవ పాటల పోటీలు

పెనుమంట్ర-ప్రభాతవార్త :పెనుమంట్ర మండలం పొలమూరు ఎపిఫానియ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో డిసెంబర్-16 శనివారం మధ్యాహ్నం 2 గం.లకు క్రైస్తవ భక్తి పాటల పోటీలు నిర్వహించనున్నట్లు పెరిష్ పాస్టర్ రెవరెండ్ పత్తుల అశీష్ విక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 సం.నుండి 30 సం.మధ్య వయస్సు గల యువతీ యువకులు పాల్గొనవచ్చన్నారు విజేతలకు మద్దా వీరాస్వామి, నరసమ్మ జ్ఞాపకార్థం ప్రథమ, ద్వి తీయ, తృతీయ స్థానం పొందిన వారికి రూ. 3000/-, రూ.2000/-, రూ.1000/- రూపాయలతో పాటు యూత్ క్రిస్మస్ కార్యక్రమంలో శాలువా ,మేమెంటోలతో సత్కరించబడునని తెలిపారు..ఆసక్తిగల గాయనీ,గాయకులు డిసెంబర్ 15 లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు చర్చ్ ట్రెజరర్ తాడిపర్తి సుజాత ,898510 5608 మరియు 944086 0314 ను సంప్రదించాలని పాస్టర్ అశీష్ విక్టర్ తెలియజేశారు.

## యుద్ధ ప్రాతిపదికన విద్యుత్తు పునరుద్ధరణ పనులు


### ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ సాల్మన్ రాజు



ప్రభాతవార్త-ఏలూరు :మిచౌంగ్ తుఫాను వల్ల అంతరాయం ఏర్పడినచోట్ల యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ పనులుచేపట్టడం జరిగిందని ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి.సాల్మన్ రాజు తెలిపారు. జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు తుఫాను మూలంగా జిల్లాలో విద్యుత్ కు అంతరాయం కలుగకుండా ఒరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు విరిగివిద్యుత్ తీగెలపై పడటం, దెబ్బతిన్న ట్రాన్స్ ఫార్మర్ల ను యుద్ధప్రాతిపదికన తిరిగి పునరుద్ధరించడానికి జిల్లా అంతటా విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందిని ఏర్పాటు చేసి అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో ఎండిన పామాయిల్ చెట్టు విద్యుత్ లైన్ పై పడగా వాటిని తొలగించడం, ఉంగుటూరు మండలం చేబ్రోలులో చెట్ల విరిగి విద్యుత్ లైన్లపై పడినవాటిని తొలగించడం, కుక్కునూరు మండలం దాచారంలో విద్యుత్ లైన్ల పునరుద్ధరణతో పాటు జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు ఈదురు గాలులకు విరిగిన తెగిపడిన విద్యుత్ తీగెలు, ఒరిగిన విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ల మరమ్మత్తు పనులను వెనువెంటనే పూర్తిచేయడం జరిగిందని జిల్లా అంతటా విద్యుత్ కు అంతరాయం కలుగకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారని ఆయన తెలిపారు.

## పంచాయతీ వింగ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ 'మేజర్ డ్రైన్ క్లియరెన్స్

### -వట్లూరు పంచాయతీ పారిశుధ్య కార్మికుల సాహసానికి పలువురు ఫిదా



ప్రభాతవార్త-ఏలూరు : మిచౌంగ్ తుఫాను కారణంగా ఏలూరు జిల్లాలోని వట్లూరు-ఏలూరు ప్రధాన మురుగు కాలువ నీరు పొంగిపొర్లుతున్నాయి. పెదవేగి మండలం దుగ్గిరాల మీదుగా పెదపాడు మండలం సీతారాంపురం, సత్రంపాడు, వట్లూరు తదితర ప్రాంతాల నుంచి వచ్చే మురుగు నీరంతా సత్రంపాడు నెహ్రూ కాలనీ, మినీ బైపాస్ మీదుగా మురుగు తూములు కలవడం జరుగుతుంది. అయితే కాలువకు సంబంధించి తూములు మూసుకుపోవడం, కాలువ గర్భం పూడికతో నిండిపోవడం వలన గత రెండు రోజుల నుంచి ఎడతెరిపని వర్షాల కారణంగా కాలువ మురుగునీరు సక్రమంగా పారకపోవడంతో కాలువకు ఆనుకొని వున్న సమీప నివాస ఆవాసాలలో మురుగు నీరు రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. స్థానికులు ఎదుర్కొంటున్న విషయాన్ని చరవాణి ద్వారా జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ కు సమాచారం అందించడంతో వట్లూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి మేక శ్రీను సహకారంతో 20 పారిశుధ్య కార్మికులను వెంట తీసుకొని చెత్తతో మూసుకుపోయిన వట్లూరు- ఏలూరు ప్రధాన మురుగు కాలువ తూములు సరిచేశారు. అలాగే ప్రధాన కాలువ ఇరువైపులా ఉన్న మార్గాన్ని యంత్రాలతో వెడల్పు చేయించి మురుగు నీరు పారడానికి మార్గం సుగమం చేసారు. అయితే ఒకవైపు జోరువాన మరోవైపు మురుగు నీరులో వేగంగా పారుతున్న ప్రధాన కాలువలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు తెగించి కాలువలోకి దిగి మునుకుపోయిన తూములను సరిచేసి పలువురి ప్రశంసలు అందుకున్నారు. పంచాయతీ కార్మికుల తెగింపు లేకపోతే కాలువ మార్గంలో ఉన్న సుమారు 700 గృహాలు ముంపుకు గురయ్యేవని దాగివలన చాల ఇబ్బందికి గురయ్యేవారమని స్థానికులు వాపోయారు. తుఫాను, భారీవర్షాల నమయంలో నాలుగైదు రోజులు గృహ సముదాయాలలో మురుగునీరు నిల్వ ఉండడం వలన గతంలో అనారోగ్య బారిన పడేవారమని జిల్లా గ్రామ పంచాయతీ వారి సహకారంతో మురుగు నీరు నిల్వ సమస్య తీరిందని స్థానికులు అంటున్నారు. కార్యక్రమంలో డిపియం పులి సత్యనారాయణ, జూనియర్ అసిస్టెంట్ శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

**-జిల్లాలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక బృందాలు : డిపిఓ శ్రీనివాస్..!**

మిచౌంగ్ తుఫాను ఏలూరు జిల్లాలో భీభత్సం సృష్టించిన నేపథ్యంలో కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సూచన మేరకు జిల్లాలో పారిశుధ్య నిర్వహణకు 1440 మంది పారిశుధ్య కార్మికులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. మిచౌంగ్ తుఫాను కారణంగా పంచాయతీ కార్యదర్శులు, విస్తరణ అధికారుల సెలవులు నిలుపుదల చేయడం జరిగిందని, గ్రామస్థాయిలో అధికారులు అందరు ప్రజలకు అందుబాటులో ఉంటారని డిపిఓ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని, జిల్లా కేంద్రంగా టెలికాన్ఫరెన్స్ పెట్టి సమస్యలు ఎప్పటికప్పుడు సమస్యలు గుర్తించి పరిష్కరించడం జరుగుతుందని డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు. ప్రజలందరికి రక్షిత మంచినీరు అందించడం జరుగుతుందని, తుఫాను తగ్గుముఖం పట్టిన తర్వాత జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్ అన్నారు.

## నూజివీడు రైతాంగాన్ని ఆదుకోవాలి

నూజివీడు, డిసెంబరు05 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే నూజివీడు నియోజకవర్గంలోని రైతులందరూ వ్యవసాయంపైనే జీవిస్తున్నారని నూజివీడు ఏఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ మిచౌంగ్ తుఫాను వలన వారికి అపార నష్టం సంభవించిందని వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి పత్తి, మొక్కజొన్న, పొగాకు, మినుము, వేరుశనగ, ఇతర అన్ని రకాల పంటలకు నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ధాన్యం తడవకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



ప్రభాతవార్త కొయ్యలగూడెం :ఎడతెరపి లేకుండా కురుస్తున్న మిచాంగ్ తుఫాన్ కారణంగా మండలంలో గవరవరం,పొంగుటూరు, ఎర్రంపేట, రాజవరం, పలు గ్రామాలలో కోత కోసిన వరి ధాన్యాన్ని మంగళవారం తాసిల్దార్ పి. నాగమణి, వ్యవసాయ శాఖ అధికారి చెన్నకేశవులు, కలసి పరిశీలించారు. మండలంలో వరి కోత కోసిన ధాన్యం మొత్తం 2,826 టన్నులు ఉన్నదని , ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 434 టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం తరఫున కొనుగోలు చేయడం జరిగిందని, అన్నారు 713 టన్నుల ధాన్యాన్ని సంచులలో నింపి కొనుగోలుకు సిద్ధం చేయడం జరిగిందని, 182 టన్నుల ధాన్యాన్ని బరకాల ద్వారా గొడన్ లలో భద్రపరిచాము తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని అధికారి తెలియపరచారు.ప్రతి కొనుగోలు కేంద్రంలో సంచులు అందుబాటులో ఉన్నాయని , వర్షా ప్రభావం ఎక్కువగా ఉన్నందున ధాన్యం తడవకుండా రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ధాన్యం నిలవ ఉంచిన చోట నీరు లేకుండా చూసుకోవాలని రైతులకు చెన్నకేశవులు, తాసిల్దార్ పలు సూచనలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

### వర్షాలకు తడిసిన 1400 మెట్రిక్ టన్నుల ధాన్యం

**జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త :** మిచౌంగ్ తుపాను ప్రభావంతో గతరెండ్రోజులుగా కురిసిన వర్షాలకు జంగారెడ్డిగూడెం మండలంలో 1400 మెట్రిక్ టన్నుల వరకు కల్లాల్లో ధాన్యం తడిసినట్లు మండల వ్యవసాయాధికారి పోశారావు మంగళవారం తెలిపారు. 30 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, మరో 20 ఎకరాల్లో వరి కంకులు నేలవారాయని, 100 ఎకరాల్లో పొగాకు, 20 ఎకరాల్లో వేరుశెనగ పంట నీట మునిగినట్లు వివరించారు. నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ధాన్యాన్ని రక్షించుకునే పనిలో రైతులు



**నిడమర్రు, డిసెంబరు 5, ప్రభాతవార్త :** గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలకు రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఇప్పటికే పలువురు రైతులు కోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. మరికొందరు రైతులు ధాన్యాన్ని కల్లాలు, రోడ్లపై ఆరబెట్టారు. ఈ వర్షాలకు ధాన్యం రాశులపై బరకాలు కప్పి రక్షించుకుంటున్నారు. కల్లాల్లో ఉంచిన ధాన్యంలోకి నీరు చేరకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసే ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## పెదపాడు మండలంలో పంటపొలాలను పరిశీలించిన కలెక్టర్, జెసి



ప్రభాతవార్త-ఏలూరు : ధాన్యాన్ని తరలించే అవకాశం ఉంటె వెంటనే మిల్లులకు చేర్చాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ రైతులకు సూచించారు. పెదపాడు మండలం సీతారామపురం, వట్లూరు గ్రామాలలో భారీ వర్షాలకు మునిగిన పంట పొలాలను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణితో కలిసి మంగళవారం కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంత రైతులతో కలెక్టర్ వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం రైతులను అన్నివిధాలా ఆదుకుంటుందని భరోసా కలిగించారు. కళ్ళాలలో ఉన్న దాన్యాన్ని ఆర్బీకే ల ద్వారా ఆఫ్ లైన్ పద్దతిలో మిల్లులకు తరలించుకునేందుకు ప్రభుత్వం వీలు కల్పించిందన్నారు. ఖరీఫ్ ధాన్యంను పూర్తిస్థాయిలో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దన్నారు. సీతారామపురం రైతులు కళ్ళాలలో భద్రపరచిన ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ప్రస్తుతం పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు పంట నష్టానికి పరిహారం అందేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు సరఫరాకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. అనంతరం వట్లూరు లో నేలకొరిగిన వారి పంటను పరిశీలించారు. అక్కడ పంట పరిస్థితిని వ్యవసాయ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సమయంలో రైస్ మిల్లర్లు రైతులకు అండగా నిలవాలన్నారు. కలెక్టర్ వెంట ఏలూరు ఆర్డీఓ ఎన్ఎస్. కె.ఖాజావలి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ మంజుభార్గవి, జిల్లా రైస్ మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు ఆళ్ళ సతీష్ చౌదరి, తహసిల్దార్ విజయ్ కుమార్, వ్యవసాయశాఖ ఏడి వై. సుబ్బారావు, వ్యవసాయ శాఖాధికారి వి.ప్రవీణ్ కుమార్, ప్రభృతులు పాల్గొన్నారు.

# మునిగిన పంటలు

## తీవ్ర నష్టం మిగిల్చిన మి-చౌంగ్ తుఫాన్





జీలుగుమిల్లి-ప్రభాతవార్త :ఏలూరు ఏజెన్సీలో మిచౌంగ్ తుఫాన్ తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. చేతికొచ్చిన పంటలు కళ్లెదుటే నీట మునిగిపోతుండడంతో రైతాంగం తట్టుకోలేక పోతున్నారు. వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పండించిన వర్జీనియా పొగాకు, వరి, వేరుశనగ పంటలు చేతికి వస్తుందన్న తరుణంలో తుఫాన్ మిగిల్చిన నష్టం అంతా ఇంతా కాదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలు చేతికొచ్చాయి, ఇక భయం లేదు, ఊపిరి పీల్చుకునే సమయంలో మిచౌంగ్ తుఫాన్ ఇంత దెబ్బతీస్తుందని ఊహించలేదని ఏజెన్సీ రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణం ఆదుకుంటే తప్ప కోలుకోలేమని రైతుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఏజెన్సీ మండలమైన జీలుగుమిల్లి మండలంలో మంగళవారం 29.06 ఎం ఎం వర్షపాతం నమోదైనట్లు మండల వ్యవసాయ అధికారి గంగాధర్ ప్రభాతవార్తకు తెలిపారు. మండలంలో పొగాకు-150, వేరుశనగ-130, వరి-12 ఎకరాల్లో నీట మునిగినట్లు తెలిపారు. తుఫాను సందర్భంగా మండలంలో కామయ్యపాలెం, పీ.అంకంపాలెం, బర్రింకలపాడు గ్రామాల్లో మునిగిన పంటలను పరిశీలించినట్లు రైతులకు సూచనలు సలహాలు ఇచ్చినట్లు తెలిపారు. వర్షం ముగిసిన అనంతరం పంటనష్టం వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. నీట మునిగిన వరి, వేరు శెనగ పంటల్లో వర్షం అనంతరం నీరు తీసాక ఎకరాకు ఉప్పు ద్రావణం మొలకలు రాకుండా పిచికరి చేయాలని ఏవో సూచించారు.

## తెలుగు మహాసభలను జయప్రదం చేయండి: గజల్ శ్రీనివాస్



కామవరపు కోట, డిసెంబర్ 3, ప్రభాతవార్త.: తెలుగు మహాసభలను జయప్రదం చేయాలని ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం స్థానిక వీరభద్ర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ వీరభద్ర స్వామి అన్నదాన కమిటీ ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కఠిన నియమాలతో అయ్యప్ప స్వామీ దీక్ష చేపట్టిన వారికి ఫ్రెండ్ సర్కిల్ వారి ఆధ్వర్యంలో బిక్ష ఏర్పాటు చేయడం చాలా అభినందించిన దిగిన విషయం అన్నారు. ఆధ్యాత్మిక భావనలతో పాటు మాతృభాషను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉ ందని జనవరి 5, 6, 7 తారీఖులలో రాజమహేంద్రవరంలో జరిగే అంతర్జాతీయ రెండవ తెలుగు మహాసభలకు ప్రతి ఒక్కరు కూడా విధిగా హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. కమిటీ సభ్యులకు ఆహ్వాన పత్రికలను గజల్ శ్రీనివాస్ అందజేశారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజన ప్రసాదాన్ని స్వీకరించారు. సేవ్ టెంపుల్స్ రాష్ట్ర చైర్మన్ అయిన నేను కామవరపుకోటలోని శ్రీ భద్రకాళి సహిత వీరభద్ర స్వామి వారి ఆలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. భాష అన్న ఆలయాలన్నా తనకు ఎంత గౌరవం అన్నారు. ఆలయ అభివృద్ధికి అవసరమైతే తన ఆధ్వర్యంలో కచేరి ఏర్పాటు చేసి, వచ్చిన విరాళాలను ఆలయ అభివృద్ధికి అంద చేస్తామన్నారు. ఈ సందర్భంగా గజల శ్రీనివాస్ ను అన్నదాన కమిటీ, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహాసభల ప్రతినిధి వీరమల్ల మధు, అన్నదాన కమిటీ సభ్యులు కడిపి పాపారావు, బొల్లు సత్యనారాయణ, మారం రమేష్, తాళ్లూరు భీమేశ్వరరావు, ముత్తంశెట్టి రామకృష్ణ, కానూరు సతీష్, తడికమల్ల జగన్మోహిని, హిందీ మాస్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## మిచాంగ్ తుఫానుతో ఏలూరులో కుంభవృష్టి

### -ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన వేలాది ఎకరాలు

### -రోడ్లు నీట మనగడంతో నిలిచిపోయిన రాకపోకలు



ప్రభాతవార్త- ఏలూరు: మిచాంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది. ఈ నెల 4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షంతో వేల ఎకరాలు నెలకొరిగాయి. పనలపై వున్న ధాన్యం, మాసూళ్ళు పోసుకున్న ధాన్యపు రాసులు వర్షం దాటికి నీట మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరో నాలుగు రోజుల్లో ధాన్యం మొత్తం రైసు మిల్లులకు తరలించే సమయంలో మిచాంగ్ తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఏలూరు జిల్లాలోని పెదపాడు మండలం, దెందులూరు మండలం, పెదవేగి మండలం, ఏమడోలు మండలాల్లో వేలాది ఎకరాలు నీట మునగడంతో అధికార యంత్రాంగం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు నీట మునిగిన పంట పొలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రెవెన్యూ యంత్రాంగం వర్షంలో సైతం మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించింది. ఇంకో వైపు రోడ్లపై, పంట పొలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం తడిసిపోకుండా బరకాలు కప్పి రక్షించుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. అయితే మిఛాంగ్ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ఈ నెల 3వ తేదీనే రైతులకు అవసరమైన గోనె సంచులు, బరకాలను జిల్లా యంత్రాంగం ఆఘమేఘాలపై అర్బికె కేంద్రాల ద్వారా అందజయడంతో సాధ్యమైనంత వరకు ధాన్యం రాసులు వర్షంలో తడవకుండా వుండేందుకు కృషి చేశారు. అయితే పెదపాడు, పెదవేగి మండలాల్లోని పలు ప్రాంతాల్లో రైతుల పంట పొలాల్లో పనలపై ధాన్యం వుండటంతో అవి వర్షం ధాటికి పూర్తిగా నీట మునిగాయి. అదే విధంగా మెట్ట ప్రాంతమైన జంగారెడ్డిగూడెం డివిజన్లో కూడా కుండపోత వర్షంతో వేలాది ఎకరాలు నీట మునిగాయి, పొగాకు పంటకు పెట్టింది పేరైన జంగారెడ్డిగూడెం, నూజివీడు ప్రాంతాల్లో పొగాకు పంట నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా వుండేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని పెదపాడు, భీమడోలు మండలాల్లో మంగళవారం జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఏలూరు ఆర్డిఓ ఖాజావలితో కలిసి విస్తృతంగా పర్యటించారు. పంట పొలాల్లో నేలకొరిగిన పనలపై వున్న దాన్యం వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు భరోసా కల్పించారు. అదే విధంగా ఈ మండలాల్లో మాసూళ్ళు వేసిన ధాన్యాన్ని పరిశీలించి రక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## రాష్ట్ర స్థాయి పోటీలకు గొల్లపల్లి విద్యార్థిని



నూజివీడు, డిసెంబరు05 ప్రభాతవార్త: అన్నే రామ కృష్ణయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , గొల్లపల్లి విద్యార్థి ని పాఠశాల క్రీడా సమాఖ్య ఆధర్వం లో జరిగిన సెలక్షన్స్ లో అండర్ 14 విభాగంలో స్వే మార్షల్ ఆర్ట్స్ కు ఎంపికైందని పాఠశాల ప్రదానోపాధ్యాయుని రాధికారాణి మంగళవారం తెలిపారు. విసన్నపేట మండలం సెయింట్ తెరిస్సా స్కూల్ లో జరిగిన సెలక్షన్స్ లో ముసలి.మేఘన 8వతరగతి ఎంపికైందని తెలిపారు. విశాఖ పట్నం జిల్లా అరకులో ఈ నెల 9,10,11 తేదీలలో రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె.లక్ష్మి, మల్లేశ్వరి ,మోహన్ రావు, రంగారావు, సాకా రవి, విఠల్ బాబు, బాలు, కృష్ణ వేణి ,మనోహరం, సౌజన్య, కోటేశ్వరమ్మ నాన్ టీచింగ్ సిబ్బంది ధనలక్ష్మి ,రవి ,నారాయణ, మరియమ్మ కోచ్ అంజిబాబు పాల్గొని అభినందించడం జరిగినది.

## అధైర్య పడవద్దు సర్కార్ అండగా నిలుస్తుంది - ముదునూరి ప్రసాదరాజు



నరసాపురం ప్రభాతవార్త : అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంది అన్ని విధాల ఆదుకుంటుంది అని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు మీ చాంగ్ తుఫాను ప్రభావంతో బిక్కు బిక్కు మంటున్నా సముద్ర తీర ప్రాంతం ప్రజలకు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంది అన్ని విధాల ఆదుకుంటుంది అని తీర ప్రాంతం ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ధైర్యం చెప్పారు.

మంగళవారం ఆయన నరసాపురం నియోజకవర్గం మొగల్తూరు, నరసాపురం మండలంలో తీర ప్రాంతం పర్యటించారు. తుఫాను దృష్ట ప్రభుత్వం నరసాపురం మండలం బియ్యపు తిప్ప,వేముల దీవి తూర్పు, చినమైన వానిలంక, పెదమైన వానిలంక , మొగల్తూరు మండలం పేరుపాలెం సౌత్, మోళ్ళపర్రు, ఏటి మొండి, గ్రామాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను ఆయన పరిశీలించారు. పునరావాస కేంద్రాల్లో ఉన్న బాధితులను పరామర్శించారు. తుఫాన్ బాధితుల కొరకు తయారుచేసిన భోజన వసతులను పదార్థాలను పరిశీలించారు. స్వయంగా ఆయన భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. తుఫాను తీరం దాటే సమయంలో బలమైన గాలులు భారీ వర్షం లు కురియటం వలన చెట్లు కూలే అవకాశం విద్యుత్ తీగలు తెగిపడి ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది ప్రజలు ఎవరు బయట తిరగ వద్దు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లోనే ఉండాలని సూచించారు. ప్రభుత్వం అన్ని సదుపాయాలు మీకు కలిపిస్తుందని ఆయన చెప్పారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు తక్షణం పునరావాస కేంద్రానికి రావాలని ఆయన అన్నారు. పశువులకి ఎటువంటి నష్టము జరగకుండా ఎత్తయిన ప్రాంతాల్లో ఉంచాలని ఆయన అన్నారు. తీర ప్రాంతాల్లోని వెంబడి ఉన్న గ్రామాల ప్రజలు ఏటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా అధికారులతో సమీక్షించి అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు అన్నారు. అత్యవసర ఖర్చులు కొరకు ప్రతి జిల్లాకు రెండు కోట్లు రూపాయలు చొప్పున నిధులను మంజూరు చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తక్షణం స్పందించి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ఆదుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. నరసాపురం మొగల్తూరు మండలంలో 11 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి1,220 కుటుంబాలు 5,113, మంది ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించి భోజనం వసతి కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. 11 మంది గర్భిణీ స్త్రీలను గుర్తించి ఆయా గ్రామాల్లో స్థానిక ఆసుపత్రిలో ఉంచడం జరిగిందని చెప్పారు. ఎటువంటి అంటూ రోగములు ప్రబలకుండా 14,మెడికల్ క్యాంపులను పునరావాస కేంద్రాల వద్ద ఏర్పాటు చేయటం జరిగిందని ఆయన చెప్పారు. తుఫాను తీరం దాటిన రెండు రోజుల వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉ న్నందున మత్స్యకారులు ఎవరు సముద్రం లోకి వేటకు వెళ్ళవద్దు అని ఆయన అన్నారు. రైతులు ఆందోళన పడవలసిన అవసరం లేదని పూర్తిస్థాయిలో ప్రభుత్వం ఆదుకుంటుందని ఆయన అన్నారు. రైతుల వద్ద ఉన్న ధాన్యం తేమ ఉన్న రంగు మారినా కొనేందుకు ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. మొగల్తూరు మండలం పాతపాడు, కాళీపట్నం, నర్సాపురం పట్టణంలోని మోకా వారి పాలెం, లోతట్టు ప్రాంతాలను పరిశీలించారు. రైతులు మహిళలు వృద్ధులతో కలిసి ఆయన మాట్లాడారు తుఫాను దృష్ట తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. విద్యుత్ అంతరాయంలు కలగకుండా పర్యవేక్షించాలని ఆ శాఖ అధికారులు ఆయన ఆదేశించారు. పట్టణం ,గ్రామాల్లో శానిటేషన్ పై ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను రాష్ట్రప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ఆదేశించారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధు లు వివిధ శాఖల అధికారులు ఉ న్నారు.

# ఓటర్ల జాబితాలోని సవరణలకు పక్కా రికార్డులు నిర్వహించండి





భీమవరం: డిసెంబర్ 5 ప్రభాతవార్త : పద్దెనిమిది( 18 )సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా నమోదు కావడంతో పాటు రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవడమే లక్ష్యంగా ఓటర్ల జాబితా సవరణ చేపట్టడం జరిగిందని ఓటర్ల జాబితా సవరణ రోల్ అబ్జర్వర్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీ ఎన్. యువరాజ్ తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి ఓటర్ల జాబితా సవరణపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈఆర్ఓలు, ఎఈఆర్ఓ లతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, డిఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డి, భీమవరం ఆర్డీవో కె.శ్రీనివాసుల రాజు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోల్ అబ్జర్వర్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ సెక్రటరీ ఎన్. యువరాజ్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పుల సవరణలకు సంబంధించి ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా పక్కాగా రికార్డులు నిర్వహించాలని అన్ని నియోజకవర్గాల ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మార్గదర్శకాలను తు.చ తప్పక వంద శాతం పాటిస్తూ ప్రొసీజర్ ప్రకారం తప్పులు లేని ఓటర్ల జాబితా రూపొందించాలన్నారు. ఓటర్ల జాబితాలో కరెక్ట్ గా ఉన్నప్పటికీ ప్రొసీజర్ ఫాలో అవడం చాలా ముఖ్యం అన్నారు. రోల్ అబ్జర్వర్ గా తాను రాజకీయ పార్టీల ప్రతినిధులతోనూ, ఈఆర్ఓ, ఎఈఆర్ఓ లతో మొదటి సమావేశం నిర్వహిస్తున్నానని వచ్చే సమావేశాలలో క్షేత్రస్థాయిలో ఓటర్ల జాబితా పరిశీలిస్తానన్నారు. వచ్చిన క్లెయిమ్స్ అన్నింటిని పెండింగ్ లో పెట్టుకోకుండా ఎప్పటికప్పుడు ప్రొసీజర్ ప్రకారం క్లియర్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితాలో నమోదు, తొలగింపు, చేర్పులు, మార్పులకు సంబంధించి క్లెయిమ్స్ ను ర్యాండముగా తనిఖీ చేస్తానన్నారు. ప్రొసీజర్ ఫాలో కాకుండ పక్కా డాక్యుమెంటేషన్ లేకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. ఎలాంటి చిన్న తప్పులు జరిగినా ఎన్నికల సంఘం సీరియస్ గా తీసుకుంటుందని, ఈ మేరకు సంబంధిత ఈఆర్ఓ, ఎఈఆర్ఓలు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పారదర్శకమైన తప్పులు లేని ఓటర్ల జాబితాను తయారు చేయాలన్నారు. ముఖ్యంగా ఫామ్ 6,7,8 ల పెండింగులు, ఇతర ప్రక్రియ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు.

# కుంభవృష్టితో జలమయమైన హేలాపురి

## -జలదిగ్బంధనంలో జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి



ప్రభాతవార్త–ఏలూరు : మిచాంగ్ తుపాను ప్రభావంతో ఈ నెల 4వ తేదీ నుండి ఏలూరు జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో వాగులు, నదులు పొంగిపొర్లాయి. జిల్లా కేంద్రమైన ఏలూరు నగరంలో రోడ్లన్నీ పూర్తిగా జలమయమయ్యాయి. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి అనేక లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకున్నాయి. ఏలూరు వన్ టౌన్, టు టౌన్ ప్రాంతాలను కలుపుతూ నిర్మించిన అండర్ పాసు మార్గంలోకి పూర్తిగా నీరు చేరడంతో రాకపోకలు సాగకుండా ఆ అండర్ పాసు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. అంతేకాకుండా ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రి సైతం పూర్తిగా నీట మునిగింది. ప్రభుత్వాసుపత్రిలోని ప్రధాన ద్వారం ద్వారా ఆసుపత్రిలోకి నీరు చేరడంతో రోగులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వైద్యులు సైతం ఇదే వర్షపు నీటిలో రోగులకు వైద్య సేవలు అందించారు. మొత్తం జిల్లా కేంద్ర ఆసుపత్రి ప్రాంగనమంతా చెరువును తలపించడంతో వెంటనే ఆసుపత్రి సిబ్బంది మోటార్ల ద్వారా వర్షపు నీటిని బయటకు తరలించే చర్యలు చేపట్టారు. ప్రభుత్వాసుపత్రి వర్షపు నీటిలో మునిగిన సమాచారం అందుకున్న తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి బడేటి చంటి, జనసేన అధికార ప్రతినిధి రెడ్డి అప్పలనాయుడు తమ అనుచరులతో అక్కడకు చేరుకుని వర్షపు నీరు బయటకు తోడుతూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఏలూరు ప్రభుత్వాసుపత్రి ప్రాంగణంలో మెడికల్ కళాశాల మంజూరైనప్పటికీ మౌలిక సదుపాయాల కల్పనలో ప్రభుత్వం వైఫల్యం చెందిందని దుయ్యబట్టారు. ప్రభుత్వాసుపత్రి జలదిగ్బంధనంలో చిక్కుకున్న విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా వుండేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఏలూరు నగరంలోని



ప్రధాన ర హదారులైన ఆర్ఆర్. పేట, పవర్పేట, పత్తేబాద రోడ్డు, అశోక్ నగర్, శ్రీనివాస థియేటర్ రోడ్డు, చాణక్యపురికాలనీ రోడ్డు, సుబ్బమ్మదేవి స్కూల్ రోడ్డు, రైల్వే ట్రాకు రోడ్డు పూర్తిగా జలద్బింధంలో చిక్కుకుని చెరువులను తలపించాయి. అదే విధంగా వర్షపునీరు, వరద నీరు బయటకు తరలించే తమ్మిలేరు పొంగి పొర్లడంతో తమ్మిలేరు కాలువలో ఎటువంటి అడ్డంకులు లేకుండా నీటి ప్రవాహం జరిగేందుకు పంచాయతీ సిబ్బంది అందర్పాసుల వద్ద కాలువలో తూరలను శుభ్రపరిచారు. ఏది ఏమైనప్పటికీ మిచాంగ్ తుఫాను ఏలూరు జిల్లాను అతలాకుతలం చేసిందని చెప్పవచ్చు.

## మిచాంగ్ తుఫానుతో ఏలూరులో కుంభవృష్టి : -ఎడతెరిపిలేని వర్షంతో నీట మునిగిన వేలాది ఎకరాలు

### -రోడ్లు నీట మనగడంతో నిలిచిపోయిన రాకపోకలు

ప్రభాతవార్త– ఏలూరు: మిచాంగ్ తుఫాను భీభత్సం సృష్టించింది. ఈ నెల 4,5 తేదీల్లో ఏలూరు జిల్లాలో కురిసిన ఎడతెరిపి లేని వర్షంతో వేల ఎకరాలు నెలకొరిగాయి. పనలపై వున్న ధాన్యం, మాసూళ్ళు పోసుకున్న ధాన్యపు రాసులు వర్షం దాటికి నీట మునగడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మరో నాలుగు రోజుల్లో ధాన్యం మొత్తం రైసు మిల్లులకు తరలించే సమయంలో మిచాంగ్ తుఫాను రైతులను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఏలూరు జిల్లాలోని పెదపాడు మండలం, దెందులూరు మండలం, పెదవేగి మండలం, ఏమదోలు మండలాల్లో వేలాది ఎకరాలు నీట



మునగడంతో అధికార యంత్రాంగం నష్ట నివారణ చర్యలు చేపట్టింది. ఇప్పటికే వ్యవసాయ శాఖాధికారులు నీట మునిగిన పంట పొలాలను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మరోవైపు రెవెన్యూ యంత్రాంగం వర్షంలో సైతం మాసూళ్ళు పోసిన ధాన్యాన్ని రైసు మిల్లులకు తరలించింది. ఇంకో వైపు రోడ్లపై, పంట పొలాల్లో మాసూళ్ళు పోసిన ధాన్యం తడిసిపోకుండా బరకాలు కప్పి రక్షించుకునేందుకు రైతులు తీవ్ర అవస్థలు పడ్డారు. అయితే మిచాంగ్ తుఫాను హెచ్చరికల నేపధ్యంలో ఈ నెల 3వ తేదీనే రైతులకు అవసరమైన గోనె సంచులు, బరకాలను జిల్లా యంత్రాంగం ఆఘమేఘాలపై ఆర్బికె కేంద్రాల ద్వారా అందజ యడంతో సాధ్యమైనంత వరకు ధాన్యం రాసులు వర్షంలో తడవకుండా వుండేందుకు కృషి చేశారు. అయితే పెదపాడు, పెదవేగి మండలాల్లోని పలు ప్రాంతాల్లో రైతుల పంట పొలాల్లో పనలపై ధాన్యం వుండటంతో అవి వర్షం ధాటికి పూర్తిగా నీట మునిగాయి. అదే విధంగా మెట్ట ప్రాంతమైన జంగారెడ్డిగూడెం డివిజన్లో కూడా కుండపోత వర్షంతో వేలాది ఎకరాలు నీట మునిగాయి, పొగాకు పంటకు పెట్టింది పేరైన జంగారెడ్డిగూడెం,



నూజివీడు ప్రాంతాల్లో పొగాకు పంట నేలకొరగడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిచాంగ్ తుఫాను ప్రభావంతో రైతులకు నష్టం కలగకుండా వుండేందుకు ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ జిల్లాలోని పెదపాడు, భీమడోలు మండలాల్లో మంగళవారం జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి, ఏలూరు ఆర్డిఓ ఖాజావలితో కలిసి విస్తృతంగా పర్యటించారు. పంట పొలాల్లో నేలకొరిగిన పనలపై వున్న దాన్యం వివరాలను అడిగి తెలుసుకుని రైతులకు భరోసా కల్పించారు. అదే విధంగా ఈ మండలాల్లో మాసూళ్ళు వేసిన ధాన్యాన్ని పరిశీలించి రక్షణ చర్యలు పటిష్టంగా చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజలు ఆందోళన చందనవసరం లేదు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని జిల్లా యంత్రాంగం

మొగల్తూరు: డిసెంబరు 5 ప్రభాతవార్త : ప్రజలు ఆందోళన చందనవసరం లేదని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకున్నామని జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఉన్నదని తీర ప్రాంత లోతట్టు ప్రజలు ధైర్యంగా ఉండాలని తుఫాను ప్రభావం వలన జిల్లాలో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండ తగు చర్యలు చేపట్టామని యధాస్థితి వచ్చేంతవరకు పునరావాస కేంద్రంలోనే భాదితులు ఉండాలని, మత్స్యకారులు పడవలు, వలలు తదితర పనిముట్లును సురక్షిత ప్రాంతాల్లో భద్రపరుచు కోవాలని పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి, మత్స్య శాఖ కమిషనరు కె. కన్నబాబు అన్నారు మంగళవారం మొగల్తూరు మండలం పేరుపాలెం కేపీ పాలెం గ్రామాల్లో తుపాను హెచ్చరిక నేపథ్యంలో జిల్లాలో సహాయక చర్యలు పర్యవేక్షించేందుకు లైన్ పల్లిపాలెం, పునరావాస కేంద్రాలు, తదితర ప్రాంతాలలో ఆయన పర్యటించారు. పునరావాస కేంద్రాల్లో వండిన ఆహార పదార్థాలను పరిశీలించి, అక్కడున్న బాధితులతో ఆయన మాట్లాడారు. మెడికల్ క్యాంపులను, అక్కడ ఉన్న మందులను కూడా పరిశీలించారు. ప్రజలను, మత్స్య కారులను కలిసి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ పశ్చిమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం మండలాల్లో 25 పునరావాస కేంద్రాలను సిద్ధం చేశామని, 11 పునరావాస కేంద్రాలలో 1,220 కుటుంబాలు, 5,113 మందిని తరలించడం జరిగిందన్నారు. అలాగే 11 మంది గర్భిణీ స్త్రీలను ఆయా ప్రభుత్వ వైద్యశాలలకు తరలించామన్నారు. ప్రతి పునరావాస కేంద్రంలో మెడికల్ క్యాంపు ఉండేలా 14 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. బాధితులు పునరావాస కేంద్రాలకు తరలిరావాలన్నారు. పునరావాస కేంద్రాలలో తాగునీరు, భోజనం, కావలసిన మందులు, తదితర మౌలిక సదుపాయాలు కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకున్నామన్నారు. తీర ప్రాంతాలైన ఆచంట, నరసాపురం, మొగల్తూరు, యలమంచిలి మండలలోని అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ఎప్పటి కప్పుడు పరిస్థితులను అంచనా వేసి అందుకు అనుగుణంగా సహాయ చర్యలు చేపట్టాలన్నారు. రహదారులపై చెట్లు కూలితే తక్షణమే తొలగించడానికి కటింగు యంత్రాలు, జెసిబి లు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు బృందాలు చర్యలకు సిద్ధంగా ఉండాలన్నారు. రవాణాశాఖ, ఆర్ అండ్ బి, విద్యుత్ ,రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక, పంచాయతీ రాజ్, తదితర శాఖలు



ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు బృందంలో ఉంటారని ఆయన తెలిపారు. పునరావాస కేంద్రాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అన్ని మందులతో పాటు పాము కాటు మందులు ఖచ్చితంగా ఉంచాలన్నారు. పొలాలు, రహదారులు, ఇండ్ల మధ్య నీరు నిల్వ లేకుండా దిగువ ప్రాంతాలకు తరలించేలా ఇంజన్లు పెట్టి తోడించుటకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి కె .కన్నబాబు ఆదేశించారు జిల్లా ప్రత్యేక అధికారి వెంట ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, మండల ప్రత్యేక అధికారి వి.విజయ లక్ష్మి, జిల్లా మత్స్య శాఖ అధికారి ఆర్ వియస్ ప్రసాదు, తహాశీల్దారు బి.అనితా కుమారి, యంపిడివో ఉంద్రు బాబాజీ రాజు, తదితర మండలశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# పంట నష్టపోయినా రైతులను ప్రభుత్వం ఆదుకుంటుంది

## జిల్లా ప్రత్యేక అధికారి కన్నబాబు

పెనుమంట్ర–ప్రభాతవార్త :ఆచంట వేమవరంలో నేలకొరిగిన వరి చేలను పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక అధికారి, మత్స్య శాఖ కమిషనరు కె.కన్నబాబు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి పరిశీలించారు. మంగళవారం అచంటం మండలం అచంట వేమవరంలో నేలకొరిగిన వరి చేలను పరిశీలించి, ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని రైతులు ధైర్యంగా ఉండాలని ప్రత్యేక అధికారి కె. కన్నబాబు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి భరోసానిచ్చారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు ధాన్యం అమ్ముకునేందుకు పలు సడలింపులు జారీ చేసిందని అన్నారు. ఆన్లైన్ అవసరం లేదని, ఆఫ్లైన్ ద్వారా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి తమకు నచ్చిన రైసు మిల్లులకు త్వరితగతిన ధాన్యం తరలించుకోవాలన్నారు. జిపిఎస్ లేకపోయినా తమ స్వంత వాహనాలను కూడా వినియోగించు కోవచ్చునని ఆయన అన్నారు. ధాన్యం కుప్పల మీద ఉన్నవాటిని భద్రపరుచుకునుటకు రాష్ట్ర ప్రభుత్వం టర్పాలిన్లు సప్లై చేశామని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తేమ శాతంతో సంబంధం లేకుండా రైతు భరోసా కేంద్రాలను సంప్రదించి రైసు మిల్లులకు రైతులు తరలించు కోవచ్చునని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామన్నారు. నరసాపురం డివిజన్ మీద నాకు పూర్తి అవగాహన ఉందని, గతంలో నరసాపురం ఆర్డీవో గా పని చేశానని ప్రతి గ్రామం తిరిగానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. నష్టపోయిన వారికి ప్రభుత్వం పరంగా సాయం అందించుటకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రత్యేక అధికారి కె కన్నబాబు తెలిపారు. జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి మాట్లాడుతూ తుఫాన్ సహాయక ముందస్తు చర్యలు అన్ని తీసుకున్నామన్నారు.ఎటువంటి విపత్తులు జరిగినా ఎదుర్కొ కునుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. అధికార బృందం క్షేత్రస్థాయిలోనే ఉందని పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని అందుకు అనుగుణంగా అన్ని సహాయక చర్యలు తీసుకుంటున్నామన్నారు. యధాస్థితి వచ్చేంత వరకు, వ్యవసాయ శాఖ అధికారులు చెప్పేవరకు వరి కోతలను వాయిదా వేసుకోవాలని రైతులను జిల్లా కలెక్టరు కోరారు. వరి, ఉద్యానవన పంటలు తదితర వాటిని నష్టం అంచనాలను వేసి ప్రభుత్వపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి అన్నారు. గ్రామ సర్పంచి జక్కంశెట్టి.చంటి వెంకటాయిపాలెం, ఇసుక గరువు, వద్దిపర్రు



లకు పుంత రోడ్డులు అభివృద్ధి పరచాలని దీనివల్ల రైతులకు చాలా ఉపయోగ ఉంటుందని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతికి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో యం అచ్యుత అంబరీష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు, తహాశీల్దారు యస్ వి సుబ్రహ్మణ్యం, యంపిడివో నరసింహా ప్రసాదు, ఏవో నాగ రాజు, గ్రామ సర్పంచి జక్కంశెట్టి చంటి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, రెవిన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు, గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి అప్పల నువ్వు పరిశీలించిన మండల అధికారులు



చింతలపూడి ప్రభాతవార్త డిసెంబర్ 5....లం లో పాత చింతలపూడి వద్ద ఖాళీ స్థలంలో లో టార్పాలిన్స్ తో కప్పి ఉంచిన ధాన్యాన్ని తాసిల్దార్ కృష్ణ జ్యోతి వ్యవసాయ శాఖ అధికారి కె మీనా కుమారి కలిసి పరిశీలించడం జరిగింది వర్షం ఎక్కువగా ఉన్నందున రైతులు పల్లపు ప్రాంతం లో నీరు చేరకుండ జెసిబి తో గాడి తీసి నీరు పంపే ఏర్పాట్లు చేసుకున్నారు.రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని ఎప్పటికప్పుడు పరిస్థితిని జిల్లా ఉన్నంతధికారులకు నివేదిక పంపుతున్నామని రైతులకు చెప్పడం జరిగింది వ్యవసాయ నాయకులు వీఆర్ ఓ లు పలుగున్నారు

# పశువులకు దొమ్మ వ్యాధి నివారణ టీకాలు : డాక్టర్ మహేష్ కుమార్



పోదూరు, డిసెంబర్ 05, ప్రభాత వార్త :పశువులకు కలుషిత నీటి వల్ల దొమ్మ వ్యాధి ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎం. మహేష్ కుమార్ అన్నారు.మంగళవారం వద్దిపర్రు గ్రామంలో పశువులకు దొమ్మ వ్యాధి రాకుండా నివారణ టీకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ మోచింగ్ తుఫాను ప్రభావంతో వాతావరణం మార్పులు రావడంతో పంట కలువలు,మురుగు కాలువలు పరివాహ గ్రామాలలోని పశువుల కలుషిత నీటి వల్ల ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందని తెలిపారు. రైతులందరూ తమ పశువులకు టీకాలు వేయించవలనని ఆయన అన్నారు. రైతుకు చెందిన పశువైన చనిపోతే సంబంధిత రైతు భరోసా కేంద్రంలోని పశు సహాయకుని, తద్వారా పశు వైద్యులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా ప్రభుత్వం నష్టపరిహారం అందిస్తుందని తెలిపారు. పశువులకు దమ్మ వ్యాధి టీకాలు ప్రతి రైతు భరోసా కేంద్రంలో నందు అందుబాటులో ఉన్నావని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోరైతులు మరో మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా ధర్మరాజు



జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం డివిజన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా బాలిన ధర్మరాజు, తియ్యాల గణేష్‌లు ఎన్నికయ్యారు. మంగళవారం స్థానిక ధర్మన్న స్మారక భవనంలో డివిజన్ ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎరుబండి వీర్రాజు, సహాయ కార్యదర్శిగా తారిపిరెడ్డి కృష్ణ, కోశాధికారిగా కోట శివకృష్ణ 12ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. నూతన కార్యవర్గంతో ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షుడు సరియం రామ్మోహన్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇఫ్టూ రాష్ట్ర కోశాధికారి కేవీ.రమణ నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఎన్నికల అధికారులుగా గెద్దం రమేష్, శ్రీను వ్యవహరించారు. మాజీ అధ్యక్షుడు ఆవుల పుల్లారావు, బాలం నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మద్ది ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయ స్వామివారి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి ప్రీతికర మైన రోజు కావడంతో భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. తమలపాకులతో అష్టోత్తర పూజలను ఆలయ అర్చకులు జరిపించారు. పలువురు భక్తులు స్వామివారి ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి, మొక్కుబడులు తీర్చుకున్నారు. కాగా, ఆలయానికి మధ్యాహ్నం 1 గంటల వరకు వివిధ సేవల రూపేణా ఒక లక్షా 27వేల 173 రూపాయలు ఆదాయం సమకూరిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావులు భక్తులు సౌకర్యాలు కల్పించారు.

# 10న పూర్వ విద్యార్థులు ఆత్మీయ కలయిక

బుట్టాయగూడెం, డిసెంబరు 5, ప్రభాతవార్త : బుట్టాయగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1980వ సంవత్సరానికి చెందిన పదవ తరగతి పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక ఈ నెల 10న నిర్వహించనున్నట్టు పూర్వ విద్యార్థులు సంఘ అడ్వయిజర్ జి.నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థుల విద్యకు ఇతోధిక సాయం అందించనున్నట్టు తెలిపారు. ఆయనవెంట భోగవల్లి వెంకటేశ్వరరావు, మలకపల్లి నాగేశ్వరరావు, ఉడత సత్యనారాయణ, బేత సత్యనారాయణ, తటవర్తి సుబ్బారావు, బోను అప్పలనాయుడు, అల్లాడి ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

# తుపాను ప్రభావంపై అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



బుట్టాయగూడెం, డిసెంబరు 5, ప్రభాతవార్త : మిచౌంగ్ తుపాను ప్రభావంపై మంగళవారం బుట్టాయగూడెం మండలం దుద్దుకూరు క్యాంపు కార్యాలయంలో పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎటువంటి ప్రాణ, ఆస్తి, పంట నష్టం సంభవించకుండా ప్రజల్ని, రైతులను అప్రమత్తం చేయాలని ఎమ్మెల్యే బాలరాజు ఆదేశించారు. లోతట్టు ప్రాంత ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కల్వర్టు, వాగుల వద్ద హెచ్చరిక బోర్డులు, పోలీస్ పికెట్ ఏర్పాటు చేయాలని సూచించారు. తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారన్నారు. కోసిన పంటను, ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎక్కడైనా సమస్యలుంటే స్థానిక అధికారుల సమన్వయంతో ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు.

# ముందస్తు చర్యలతో తుఫాను లో జిల్లా అప్రమత్తం:కలెక్టర్ ప్రశాంతి



భీమవరం డిసెంబర్ 5 ప్రభాతవార్త :తుఫాను సహాయక చర్యల్లో భాగంగా జిల్లాలో అన్ని ముందస్తు చర్యలు పగడ్బందీగా చేపట్టి పక్కాగా అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు.మంగళవారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తుఫాను నేపథ్యంలో ఐ ఎం డి ఇచ్చిన సూచనల మేరకు పశ్చిమ గోదావరి జిల్లాలో కూడా మంగళవారం తెల్లవారుజాము నుంచి అధిక వర్షాలు నమోదవుతున్నాయి అని అన్నారు. వర్షం రాక ముందు రైతులను అప్రమత్తం చేసి 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, మిగిలిన ధాన్యంను దగ్గరలో ఉన్న వ్యవసాయ మార్కెట్ యార్డుకు తరలించామని, మరో కొంత శాతం రైతులు స్వతహాగా బరకాలతో కప్పి భద్రపరచుకున్నారని ఆమె తెలిపారు. అధిక వర్షాల వల్ల గ్రామాల్లో నీరు నిలవ ఉండే అవకాశం ఉన్నందున ఉ పాధి హామీ పథకం కూలీలతో నీటి నిల్వలను తొలగించేందుకు కార్యచరణ చేపడుతున్నామన్నారు. వాటర్ నిల్వ పెరిగి బ్యాక్ వాటర్, ఇరిగేషన్ డ్రైన్స్ బ్లాక్ చేయడం పొలాల్లో నీరు నిల్వ ఉండే అవకాశం ఉన్నందున ఈ రోజు సాయంత్రం వర్షం తగ్గిన వెంటనే ఇరిగేషన్ అధికారులను క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రభుత్వం అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించుకునేందుకు ప్రతి జిల్లాకు కేటాయించిన రెండు కోట్ల రూపాయలు నిధులతో ఎక్కడైతే యుద్ధ ప్రాతిపదికన అత్యవసర చర్యలు చేపట్టవలసి ఉందో అక్కడ డ్రెయిన్లు క్లియర్ చేసే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లాలో 24 గ్రామాలను లోతట్టు, తీర ప్రాంతాలను గుర్తించి ఆయా గ్రామాలలో మొత్తం 20 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవడం, మరి కొంతమందిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని అన్నారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న వారు, తుఫాను ప్రభావిత ప్రాంతాలలో ఉన్నవారు, పునరావాస కేంద్రాలకు తరలించిన వారందరికీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి కుటుంబానికి 2,500 రూపాయలు విపత్తు సహాయ నగదును జమ చేయడం జరుగుతుందన్నారు. పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి , అగ్నిమాపక శాఖల నుండి సిబ్బందిని రాపిడ్ యాక్షన్ బృందాలుగా విభజించి ప్రధాన రహదారుల్లో రవాణాకు ఇబ్బందులు లేకుండా వర్షపు నీరును తొలగించే చర్యలు చేపడుతున్నామన్నారు. గత రెండు రోజుల నుంచి గర్భిణీ స్త్రీలను ప్రభుత్వ హాస్పిటల్ లకు తరలించామన్నారు. తుఫాను విపత్తు వల్ల ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. పశుసంవర్ధక శాఖ సమన్వయంతో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు కూడా తీసుకున్నామని అన్నారు. ఇరిగేషన్, ఎన్ఆర్ఈజీఎస్ కార్మికులతో అధిక వర్షాల వల్ల పంట నష్టం జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం జరిగిందని ఆమె వివరించారు. సోమ, మంగళవారాలు ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడం జరిగిందని, ఈరోజు సాయంత్రం వరకు వున్న వాతావరణ పరిస్థితులను అంచనా వేసుకుని రేపు సెలవు గురించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# గ్రామస్థాయి అధికారులు శానిటేషన్ పై దృష్టి సారించాలని

## రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి

మొగల్తూరు డిశంబర్ 5 ప్రభాతవార్త :బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాను కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ నరసాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్ రాజు అన్నారు మంగళవారం మొగల్తూరు మండలం పేరుపాలెం మాలపర్రు దిబ్బల పల్లి పాలెం లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు అనంతరం ప్రజలు అధికారులతో మాట్లాడుతూ లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని అలాగే మత్స్యకారులు వేటకు వెళ్ళకూడదు అన్నారు పిడుగులు పడే అవకాశం ఉందని ప్రజలు బయటకు వెళ్లొద్దని అన్నారు గ్రామాలలో ఎప్పటికప్పుడు శారటేషన్ చేసి ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేయాలన్నారు ప్రస్తుత తుఫాను మచిలీపట్నం 180 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై మధ్యాహ్నం 12 గంటల లోపల బాపట్ల సమీపం వద్ద తీరం దాటే అవకాశం ఉందన్నారు ప్రజలు ఏ మాత్రం ఆందోళన చందన అవసరం లేదన్నారు లోతట్టు ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలు పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేసిన కేంద్రాలకు రావాలని కోరారు పంట నష్టపోయిన రైతులు అధైర్యపడవద్దని ప్రభుత్వ పరంగా ధాన్యాన్ని మిల్లర్లకు తరలించి కొనుగోలు చేస్తామన్నారు ఆయన వెంట వివిధ శాఖ అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు

ఆట



# కొరియాను ఓండించిన భారత్ జూనియర్ హాకీ టీమ్

**కౌలాలంపూర్:** జూనియర్ హాకీ ప్రపంచకప్‌లోభారత్‌శుభారంభంచేసింది. మంగళవారం జరిగిన తొలిపూల్ మానయచ్‌లో కొరియాను 4-2తో ఓడించింది. భారత ఆటగాడు అరైజీత్‌సింగ్ హుందాల్ హ్యాట్రిక్ గోల్స్‌తో చెలరేగాడు. 11,16,41నిమిషాల్లోమూడు గోల్స్‌చేసాడు.అమన్‌దీప్ 30వ నిమిషంలో గోల్‌సాధించాడు. కొరియా తరపున దోహ్యాన్‌లిమ్ 38వ నిమిషంలోను,మింక్వాన్‌కిమ్ 45వ నిమిషంలోను గోల్స్‌చేసారు. మొదటి క్వార్టర్‌లో అరైజీత్‌పెనాల్టీ కార్నర్‌తో గోల్‌చేసి మంచి ఆరంభం ఇచ్చాడు. రెండో క్వార్టర్‌లో అరైజీత్,అమన్‌దీప్ ఫీల్డ్ గోల్స్‌చేయడంతో మ్యాయచ్ అర్థభాగం ముగిసేసరికి భారత్ 3-0 ఆధిక్యంలో నిలిచింది. అనంతరం కొరియా ఆటగాళ్ల పుంజుకుని వెంటవెంటనే రెండు గోల్స్‌చేసారు. దీనికి కౌంటర్‌గా అరైజీత్ మరో ఫీల్డ్‌గోల్‌చేసి హ్యాట్రిక్‌సాధించాడు. ఈటోర్నీలో భారత్ 2001, 2016లో విజేతగా నిలిచింది. రెండేళ్లక్రితం భువనేశ్వర్‌లోజరిగినపోటీల్లో నాలుగోప్లేస్‌తో సరిపెట్టుకుంది. ఈసారి మాత్రం మెరుగైన ప్రదర్శనతో విజేత కావాలన్నలక్ష్యంతో ఉంది. కొరియాతోపాటు, కెనడా, స్పెయిన్‌తోకలిసి భారత్ పూల్‌సిలో ఆడుతుంది. పూల్‌ఎలో డిఫెండింగ్ ఛాంపియన్ అర్జెంటీనా, ఆస్ట్రేలియా, చిలీ, మలేసియా, పూల్‌బిలో ఈజిప్టు, ఫ్రాన్స్, జర్మనీ, దక్షిణాఫ్రికా,పూల్ డిలో బెల్జియం, నెదర్లాండ్స్, న్యూజిలాండ్, పాకిస్థాన్‌లు ఉన్నాయి. ప్రతిపూల్‌లో తొలిరెండుస్థానాల్లో నిలిచినజట్లు క్వార్టర్స్ చేరతాయి.

# వార్నర్‌పై జాన్సన్ విమర్శలు మిస్‌ఫైర్!





**కాన్‌బెర్రా:** పాకిస్థాన్‌తో టెస్టుసిరీస్‌కు డేవిడ్ వార్నర్ ఎంపికను తప్పుపడుతూ ఆసీస్ మాజీ పేసర్ మిచెల్ జాన్సన్‌చేసిన వ్యాఖ్యలు మిస్‌ఫైర్ అయ్యాయి. సొంతగడ్డపై ఆసీస్‌జట్టు పాకిస్థాన్‌తో టెస్టుమ్యాచ్ సిరీస్ ఆడనుంది. ఈనెల 14నుంచి మూడు మ్యాచ్‌ల సిరీస్ ప్రారంభం అవుతుంది. ఈసిరీస్‌లో టెస్టు ఫారానమట్‌కు వీడ్కోలు పలకనున్నట్లు వార్నర్‌ప్రకటించాడు. దీనితో ఆతడిని కూడా ఈసిరీస్‌కు క్రికెట్ ఆస్ట్రేలియా ఎంపికచేసింది. ఘనంగా వీడ్కోలుపలకాలని చూస్తోంది. దీనిపై జాన్సన్ స్పందిస్తూ అసలు వార్నర్‌ను ఎందుకు ఎంపికచేసారు. ఫామ్‌లో లేక టస్టుల్లో ఆడటానికి ఇబ్బందిపడుతున్న ఒక వ్యక్తికి ఎందుకు తన చివరి టెస్ట్ ఆడే ఛాన్స్ ఇచ్చారు అని ప్రశ్నించాడు. బాల్‌టాంపరింగ్‌లోప్రధానపాత్రపోషించిన వార్నర్‌కు ఘన వీడ్కోలు అవసరమనా అని అన్నాడు. దీనిపై మాజీ ప్లేయర్లు జాన్సన్ తీరు తప్పుపడుతున్నారు. వార్నర్‌కు మద్దతుగా నిలిచారు. డేవిడ్ వార్నర్, స్టీవ్‌స్మిత్‌లు ఆస్ట్రేలియా క్రికెట్‌కు ఎన్నో సేవలందించారని, వారు దేశానికి ఎలాంటి సేవలుచేసారు గుర్తించాలేకానీ విమర్శించడం పద్ధతికాదని ఉస్మాన్ ఖవాజా అన్నాడు. ఆసీస్ చీఫ్ సెలక్టర్ జార్జ్ బెయిలీ అసలు జాన్సన్ బాగానే ఉన్నాడా అని ప్రశ్నించాడు. మాజీ కెప్టెన్ క్లార్క్ కూడా వార్నర్‌కు మద్దతుగానిలిచాడు. వ్యక్తిగత దాడికి దిగడం మంచిది కాదన్నాడు.

# బ్యాడ్మింటన్‌తోనే నా జీవితం

## రిలేషన్‌షిప్‌పై పివిసింధు



**ముంబయి:** భారత అగ్రశ్రేణి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పివిసింధు ఇటీవల ఒక ఇంటర్వ్యూలో తన వ్యక్తిగత జీవితంపై సూటిగా స్పందించింది. నేను ప్రస్తుతం సింగిల్.నాకు బ్యాడ్మింటన్ తప్ప మరో ఆలోచనలేదు. నా లక్ష్యంన ఒలింపిక్స్ దానికోసమే కష్టపడుతున్నా అని సిందు చెప్పింది.
బ్యాడ్మింటన్ కాకుండా మరో భాగస్వామి ఉండాలని మీరు భావిస్తున్నారా అని అడిగితే దానిగురించి నేనెప్పుడూ అంతగా ఆలోచించలేదని, అదంతా విధి అని భావిస్తా ఎలా రాసిపెట్టి ఉంటే అలాజరుగుతుందని సింధు జవాబిచ్చింది. ఎవరితోనైనా డేటింగ్‌చేసారి అన్న ప్రశ్నకు లేదు అని బదులిచ్చింది. ఇప్పటికే ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించిన సింధు వచ్చే ఏడాదిజరగబోయే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవోతంద.ఇ మూడో ఒలింపిక్ పతకంపై గురిపెట్టిన ఈ సింధు ప్రస్తుతం బానయడినమంటన్ లెజెండ్ ప్రకాష్ పదుకొణె ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటోంది. ఇటీవల ఈ విషయాన్ని సింధు ఎక్స్‌లో పోస్టుచేస్తూప్రకాష్ పదుకొణెను తన మెంటార్‌గా పేర్కొంటూ పోస్టుపెట్టింది. మోకాలి గాయం కారణంగా ఇటీవలి ఫ్రెంచ్ ప్రీక్వార్టర్ ఫైనల్‌నుంచి మధ్యలోనే వైదొలిగిన సింధూ ఆ తర్వాత సయ్యద్ మోడీ టోర్నీకి దూరం అయింది. ఇపుడు ఆమె గాయంఉంచి కోలుకుంటోంది.

# మల్టీసిటీ ఫార్మాట్‌లో మహిళా ప్రీమియర్‌లీగ్

## ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన



**బెంగళూరు:** ఐపిఎల్ తరహాలోనే మహిళాప్రీమియర్‌లీగ్‌ను కూడా విభిన్న నగరాల్లోనిర్వహించాలని ఆర్సీబీ మహిళా జట్టు కెప్టెన్ స్మృతి మంధాన వెల్ల డించింది. అప్పుడే మహిళా లీగ్‌కూడా ప్రేక్షకుల ఆదరణచూరగొంటుందన్నారు. విభిన్న నగరాల్లో మా లీగ్ జరగాలనేది నాకోరిక అప్పుడు డబ్ల్యుపిఎల్ మరొక అడుగు ముందుకేసినట్లవుతుంది. నిర్వాహకులు ఆదిశగా ఆలో చిస్తారని భావిస్తున్నానని అన్నది. చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ ఆర్సీబీ నినాదాలమధ్య ఆడటం అంటే ఎంతో ఇష్టప డతానని స్మృతి వెల్లడించింది. భారత్‌లో మహిళలు క్రీడల్లో సతానత చాటుతున్నారని క్రికెట్‌లో ఇప్పటికే కామన్వెల్త్‌గేమ్స్, ఆసియా గేమ్స్‌లో పతకాలుసాధించామని తెలిపింది. పదేళ్లనుంచి పురుషులక్రికెట్‌తోపోలిస్తే మహిళాక్రికెట్ వృద్ధిలోకి వచినచందన్నారు. ఒలింపిక్స్, కామన్‌వెల్త్ వరల్డ్‌గేమ్స్, ఆసియా క్రీడల్లో మహిళలు ఎక్కువ పతకాలు సాధించారని, చిన్న గ్రామాలు, పట్టణాలనుంచి వచ్చిన ఎంతోమంది క్రీడలను ఇష్టపడుతున్నారని అన్నది. అందుకే మహిళా క్రీడాకారులకు ప్రోత్సాహం ఇస్తే మరింత మంచి ప్రదర్శన చూపిసానతరని స్మృతి మందాన అన్నది. డిజిటల్ హాకునకలు, టికెట్ల విక్రయాలతో రాబడికూడా భారీగానే వస్తుందని తెలిపింది. ఈనెల తొమ్మిదవ తేదీ ముంబయిలో మహిళాప్రీమియర్ లీగ్‌కు సంబంధించి వేలం జరగనున్న సంగతి తెలిసిందే.

# ఆఫ్రికా రికార్డును కొనసాగిస్తాం: షుక్రీ కాన్రాడ్



**జోహాన్స్‌బర్గ్:** నెలరోజులపాటు దక్షిణాఫ్రికాలో పర్యటనకు వెళుతున్న భారత్‌తో ఒక కొత్త సీజన్‌ప్రారంభించబోతున్నామని దక్షిణాఫ్రికా కోచ్ షుక్రీ కాన్రాడ్ అన్నాడు. టెస్టుల్లో భారత్‌పై ఆధిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నిసానతమన్నాడు. బవుమా కెప్టెన్సీలోని సఫారీజట్టు రోహిత్ సేనతో టెస్టుల్లో తలపడుతుంది. స్వదేశంలో కాబటి మాపై ఒత్తిడి ఉన్నా పరిస్థితులు సానుకూలంగా ఉంటాయనిభావిస్తున్నట్లు తెలిపాడు. మంచి ఆరంభం దక్కితే దానిని కొనసాగించేందుకు ప్రయత్నిస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుతో తలపడేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నామని, టెస్టుల్లో భారత్‌పై మాకు మంచి రికార్డు ఉంది. ఇపుడు బరిలోకి దిగుతున్న జట్టుపై నాకు పూర్తి నమ్మకం ఉందన్నాడు. దక్షిణాఫ్రికాకే గర్వకారణమైన రికార్డు కొనసాగిస్తామని కాన్రాడ్ అన్నాడు. రెండు జట్లు 42 టెస్టుల్లో తలపడ్డాయని, టీమిండియా 15 మానయచ్‌లు, దక్షిణాఫ్రికా 17 మానయచ్‌ల్లో గెలిచాయి. ఇక సఫారీజట్టు స్వదేశంలోనే 12 టెస్టుల్లో భారత్‌పై విజయం సాధించింది.



# బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తాం

## లండన్ కోచ్ బ్రెండెన్ మెక్‌కల్లం

**లండన్:** భారత్‌కు వచ్చే ఏడాదిజనవరిలో రానున్న ఇంగ్లండ్ జట్టు ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్ తలపడనుంది. 2023-25 సైకిల్‌ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ సైకిల్ పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉండాలని ఇరుజట్లకు ఈసిరీస్ కీలకమైనది. ఈనేపథ్యంలో ఇందుకోసం ఇప్పటికే ఆయా జట్లు వ్యూహాలు రచిస్తున్నాయి. ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఎంపికపై ఇప్పటినుంచే దృష్టిసారించాయి. గత రెండేళ్లగా ఇంగ్లండ్ టీమ్ టెస్టు క్రికెట్‌లో బజ్‌బాల్‌క్రికెట్‌తో దూసుకుపోతోంది. ఇంగ్లండ్ కోచ్ బ్రెండన్ మెక్‌కల్లమ్‌మాట్లాడుతూ ఇంగ్లండ్ జట్టు భారత్‌లో కూడా బజ్‌బాల్ క్రికెట్‌తోనే గెలుసానతమని ప్రకటించాడు. బజ్ బాల్‌తోకొన్ని మ్యాచ్‌ల్లో ఓటమిపాలయినా ఇంగ్లండ్ మాత్రం తన పంథా మార్చలేదు. ఆరీనసబీ ఇన్నొవేషన్ ల్యాబ్‌లీడర్స్ మీట్ ఇండియాలో పాల్గొన్న బ్రెండెన్ మెక్‌కల్లమ్ బజ్‌బాల్‌తోనే భారత్‌పై గెలుస్తామని ధీమా ప్రకటించాడు. గతంలోనే ఎన్నోసార్లు రుజువయిం దన్నాడు. బజ్‌బాల్‌ను కొనసాగిస్తామని, ఇంగ్లండ్ జట్టుపై మాకు నమ్మకం ఉందన్నాడు. తొలిటెస్టు జనవరి 25-29హైదరాబాద్‌లోజరుగుతుంది. రెండోటెస్టు విశాఖలో ఫిబ్రవరి 2-6మధ్య మూడో టెస్టుఫిబ్రవరి 15-19 తేదీల్లో రాజ్‌కోట్‌లోను, నాలుగోటెస్టు ఫిబ్రవరి 23-27మధ్య రాంచీ లోను, ఐదోటెస్టు మార్చి 7-11 తేదీలలో ధర్మశాలలోను జరుగుతాయి.

# వాణిజ్యం

# మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ఎస్అండ్‌పి

**న్యూఢిల్లీ, డిసెంబరు 5:** భారత్ 2030నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరిస్తుందని 'ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్' అంచనా వేసింది. 2023-24లో దేశ జిడిపి వృద్ధి 6.4శాతంగా నమోద య్యే అవకాశం ఉందని తెలిపింది. వచ్చే యేడాది ఇది 6.9శాతానికి, 2026-27 నాటికి ఏడు శాతానికి చేరుతుందని లెక్కగట్టింది. ఈ క్రమంలో 2030 నాటికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలుస్తుందని పేర్కొంది. ఈ మేరకు మంగళవారం ఓ నివేదికను విడుదల చేసింది. వచ్చే మూడేళ్లలో ప్రపంచ దేశాలతో పోలిస్తే భారత్ అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న దేశంగా నిలుస్తుందని ఎస్అండ్‌పి తెలిపింది. ప్రస్తుతం మన దేశం ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. మన కంటే ముందు అమెరికా, చైనా, జర్మనీ, జపాన్ ఉన్నాయి. అతిపెద్ద తయారీ కేంద్రంగా నిలవడమే ఇప్పు డు భారత్ ముందున్న సవాల్ అని ఎస్అండ్‌పి తెలిపింది. ఇది దేశానికి ఒక పెద్ద అవకాశమని పేర్కొంది. సేవల ఆధారిత ఆర్థిక వ్యవస్థ నుంచి భారత్‌ను తయారీ కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందని ఎస్అండ్‌పి నివేదిక అభిప్రాయపడింది. దీనికి బలమైన లాజిస్టిక్స్ ఫ్రేమ్‌వర్క్ అవసరమని పేర్కొంది. మరోవైపు భారత శ్రామిక వ్యవస్థ పూర్తి సామర్థ్యాన్ని ఇంకా వెలికితీయాల్సి ఉందని తెలిపింది. అందుకోసం కార్మికులు, ఉద్యోగుల నైపుణ్యాలను మెరుగుపర్చాలని సూచించింది. మహిళా భాగస్వామ్యాన్ని పెంచాలని తెలిపింది. వృద్ధి చెందుతున్న దేశీయ డిజిటల్ మార్కెట్, రాబోయే దశాబ్ద కాలంలో భారతదేశ స్టార్టప్ వ్యవస్థ విస్తరణకు ఉపకరిస్తుందని ఎస్అండ్‌పి తెలిపింది. ముఖ్యంగా ఆర్థిక, వినియోగదారు ఆధారిత సాంకేతికతల వృద్ధికి ఇది దోహదం చేస్తుందని పేర్కొంది. మౌలిక సదుపాయాలు, పెట్టుబడులు, ఆవిష్కరణల నేపథ్యంలో దేశ వాహన రంగం వృద్ధి దశలో ఉందని తెలిపింది.



# స్వస్తిక్ ప్లాస్కాన్ లిస్టింగ్ భేష్




**ముంబై, డిసెంబరు 5:** ఎస్ఎంఇ కేట గిరీలో వచ్చిన స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ బిఎస్‌ఇ ఎస్ఎంఇలో 39.65శాతంతో రూ.120.10 రేటు వద్ద బలమైన లిస్టింగ్ నమోదు చేసింది. అయితే కొంతసేపటికే ఐపిఒ షేర్ ధర రూ.16.10 స్థాయికి చేరుకుంది. అయితే ఆ తర్వాత ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో కొంత క్షీణతను స్టాక్ నమోదు చేసింది. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరుకు ఐపిఒ విక్రయ ధరను రూ.80 నుంచి రూ.86గా ప్రకటించింది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ లాట్ పరిమాణాన్ని 1600 షేర్లుగా నిర్ణయించింది. దీని ప్రకారం ఒక లాట్ పెట్టుబడి కోసం పెట్టుబడిదారులు రూ.1,37,600 కనీసం పెట్టుబడిగా పెట్టారు. కంపెనీ ముందుగా యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి రూ.11.60 కోట్లను సమీకరించింది. స్వస్తిక్ ప్లాస్కాన్ ఐపిఒ నవంబరు 24 నుంచి నవంబరు 29 వరకు పెట్టుబడిదారులకోసం తెరవబడింది. తాజా ఐపిఒ నుంచి రూ.40,76 కోట్లను సమీకరించాలని కంపెనీ నిర్ణయించింది. ఇందుకోసం కంపెనీ మొత్తంగా 47.39 లక్షల తాజా ఈక్విటీ షేర్లను జారీచేసింది. ఐపిఒకి ముందర కంపెనీలో 60 శాతం వాటాను కలిగి ఉన్న ప్రమోటర్లు ప్రస్తుతం 43.81 శాతం వాటాను కలిగి ఉన్నారు. కంపెనీ తాజా ఐపిఒ నుంచి సేకరించిన మొత్తాన్ని ఉత్పత్తి సామర్థ్యాలను పెంచుకునేందుకు, మెషినరీ కొనుగోలుకు, సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు, మూలధన అవసరాల కోసం వినియోగించనున్నట్లు ప్రకటించింది.

# జీతాల కోసం ఇల్లు తాకట్టు!

**ముంబై, డిసెంబరు 5:** దేశంలో అతిపెద్ద ఎడ్‌టెక్ స్టార్టప్ అయిన బైజూస్ దయనీయ పరిస్థితులను ఎదుర్కొం టోంది. ప్రస్తుతం ఉద్యోగుల జీతాలు, ఇతర చెల్లింపులకు కూడా డబ్బులు కొరవడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో బైజూస్ వ్యవస్థాపకుడు రవీంద్రన్ ఉద్యోగుల జీతాలకు అవసరమైన మొత్తాన్ని సమకూర్చుకునేందుకు ఏకంగా తన ఇంటిని తాకట్టుపెట్టినట్లు వెల్లడైంది. తన పేరుమీద ఉన్న ఇంటితో పాటు కుటుంబసభ్యుల పేరుపై ఉన్న ఇతర ఆస్తులను కూడా తాకట్టుకి వినియోగించినట్లు వెల్లడైంది. 12 మిలియన్ డాలర్లను అప్పుగా పొందేందుకు బెంగళూరులో రెండు ఇళ్లతో పాటు నిర్మాణంలో ఉన్న మరో విల్లాను దీనికోసం తాకట్టుపెట్టారని వినికిడి. గత వారాంతంలో కొంతమంది ఉద్యోగులకు జీతాలు అందనిమాట నిజమే. మిగిలిన వారికి తాకట్టు ద్వారా వచ్చిన డబ్బుతో చెల్లింపులు పూర్తిచేసినట్లు తెలిసింది. కంపెనీ మునిగిపోకుండా ఉండేలా చూసేందుకు వ్యవస్థాపకుడు అన్ని ప్రయత్నాలు చేస్తున్నట్లు కనిపి స్తోంది. ఇదే క్రమంలో స్టార్టప్ తన అమెరికా ఆధారిత పిల్లల డిజిటల్ రీడింగ్ ప్లాట్‌ఫారమ్‌ను సుమారు 400 మిలియన్ డాలర్లకు విక్రయించే ప్రక్రియలో ఉంది. ఇదే క్రమంలో బైజూస్ 2022 ఆడిటెడ్ ఫైనాన్షి యల్ రిపోర్టులను ఆమోదించేందుకు యాన్యువల్ జనరల్ మీటింగ్ కోసం తాజాగా పిలుపునిచ్చింది. ఫైనాన్షియల్ లను ఆమోదించడం సహా పలు విషయాలను సమావేశంలో చర్చించాలని కంపెనీ యోచిస్తోంది. గతంలో బైజూస్ మేనేజ్‌మెంట్ తన పెట్టుబడిదారులతో కంపెనీ సెప్టెంబర్ చివరి నాటికి 2022 ఫలితాలను, డిసెంబరు చివరి నాటికి 2023 ఫలితాలను విడుదల చేస్తుందని అంగీకరించింది. ఈ క్రమంలో తాజా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుత తరుణంలో కంపెనీ లిక్విడిటీ కోసం అవసరమైన నిధులను సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. లిక్విడిటీ పరిస్థితి ప్రమాదకరంగా మారినవేళ ఆస్తుల విక్రయంపై సీనియన్ మేనేజ్‌మెంట్‌ను కలవడానికి బైజు రవీంద్రన్ చర్చించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.




# యేడాది కనిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 5:** భారత సేవల రంగం వరుసగా రెండవ నెలా యేడాది కనిష్టానికి బలహీనపడింది. ఈ మేరకు ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నెలవారీ సర్వేలో వెల్లడించింది. కొత్త ప్రాజెక్టులు నెమ్మదించడం, ఔట్‌పుట్ తగ్గిన కారణంగా అక్టోబర్ నెలలో పిఎంఐ సూచి 58.4 పాయింట్ల నుంచి నవంబర్‌కు 56.9పాయింట్లకు తగ్గింది. ట్రాన్స్‌పోర్ట్, ఇన్ఫర్మేషన్, కమ్యూనికేషన్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ సహా దాదాపు 400 సేవల రంగ కంపెనీలకు చెందిన సమాచారం ఆధారంగా ఈ నివేదికను ఎస్అండ్‌పి గ్లోబల్ మంగళవారం విడుదల చేసింది. దేశీయంగా ద్రవ్యోల్బణ ఒత్తిడి తగ్గడం, డిమాండ్ స్థిరంగా ఉండడంతో సేవల రంగ కార్యకలాపాలు పెరిగాయి. కొత్త ప్రాజెక్టులు, ఔట్‌పుట్ తక్కువ విస్తరణ వల్లే వృద్ధి నెమ్మదించింది. అయినప్పటికీ వృద్ధి దీర్ఘకాల సగటు ఎక్కువగానే ఉందని నివేదిక అభిప్రాయపడింది. ఈ యేడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య సేవల రంగ పిఎంఐ సగటున 60 పాయింట్ల కంటే ఎక్కువగానే నమోదైంది. కొత్త క్లయింట్స్, డిమాండ్ మద్దతుతో ఈ వృద్ధి కొనసాగింది. కానీ మూడవ త్రైమాసికంలో ఇది నెమ్మదించింది. పిఎంఐ సూచి 50 పాయింట్ల ఎక్కువగా నమోదైతే వృద్ధిగానూ, 50 పాయింట్ల తక్కువగా నమోదైతే క్షీణతగా పరిగణిస్తారు.



# భారీ లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 5:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 431 పాయింట్లు పెరిగి 69,381 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 168 పాయింట్లు పెరిగి 20,855.10 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి 581 పాయింట్లు, నిఫ్టీ మిడ్ క్యాప్ సూచి 204 పాయింట్ల మేర లాభాన్ని నమోదు చేసింది. దీనికి తోడు అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు లాభాల విధ్వంసాన్ని సృష్టించాయి. అదానీ స్టాక్స్ దాదాపు 17శాతం మేర లాభపడ్డాయి. దీంతో వాటి మార్కెట్ విలువ 14 లక్షల కోట్ల రూపాయలను అధిగమించింది. ఎన్ఎస్ఇలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ పోర్ట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి, ఎస్‌బిఐ, బిపిసిఎల్, ఐసిఐసిఐ బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా, గ్రాసిమ్ ఇండియా, నెస్లే ఇండియా, మారుతి సుజుకి, సన్‌ఫార్మా, ఏసియన్ పెయింట్స్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, టాటా స్టీల్, ఎస్‌బిఐ లైఫ్, యుపిఎల్, బ్రిటానియా, కోటాన్ మహీంద్రా బ్యాంకు, జెఎస్‌డబ్ల్యు స్టీల్, సిప్లా, డాక్టర్ రెడ్డీస్‌తోపాటు మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో తమ ప్రయాణాన్ని ముగించి టాప్ గెయిన ర్లుగా నిలిచాయి. ఇదే క్రమంలో ఎల్‌టిఐఎం, హిందుస్థాన్ యూనిలీవర్, దివీస్‌ల్యాబ్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, బజాజ్ ఆటో, ఐషర్ మోటార్స్, బజాజ్ ఫైనాన్స్, విప్రో, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్ బ్యాంకు, అపోలో హాస్పిటల్స్, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఒఎన్‌జిసి, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఎయిర్‌టెల్ కంపెనీల షేర్లు నష్టాల్లో ముగిసాయి.



# మెటాకు స్పానిష్ మీడియా ఝలక్..

**వాషింగ్టన్, డిసెంబరు 5:** నిబంధనల ఉల్లంఘన నేపథ్యంలో గూగుల్ వంటి పలు దిగ్గజ కంపెనీలు విచారణను ఎదుర్కొంటున్నాయి. తాజాగా ఈ జాబితాలోకి ఫేస్‌బుక్ కూడా వచ్చిచేరింది. ప్రస్తుతానికి ఓ దేశమే గొంతెత్తినా, రానున్న రోజుల్లో ఇతర ప్రాంతాలకూ విస్తరించే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఫేస్‌బుక్ బాస్ మెటాకు గట్టి షాక్ తగిలింది. స్పానిష్ మీడియా ఏకంగా 5వేల కోట్ల మేర దావా వేసింది. భవిష్యత్తులో యూరోపియన్ యూనియన్ అంతటా ఇదే చర్య పునరావృతం కావచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. అడ్వర్టైజింగ్ మార్కెట్లో అనైతిక పోటీతత్వం విషయమై ఈ దుమారం చెలరేగినట్లు తెలుస్తోంది. స్పెయిన్‌కు చెందిన 83 మీడియా అవుట్‌లెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఒక సమూహం, ఫేస్‌బుక్ యాజమాన్యం చర్యలను ఖండించింది. 2018-2023 మధ్య ఈయూ డేటా ప్రొటెక్షన్ నియమాలను మెటా ఉల్లంఘించిందని ఆరోపించింది. ఈ వ్యవహారంపై విచారణ జరపాలని కోరుతూ కమర్షియల్ కోర్టులో వార్తాపత్రికలు సమిష్టిగా దావా వేసినట్లు ఓ మీడియా సంస్థ ఓ ప్రకటనలో తెలిపింది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారుల వ్యక్తిగత డేటాను మెటా మితిమీరి ఉపయోగించినట్లు స్పానిష్ మీడియా సంస్థలు ఆరోపించాయి. ఈ సమాచారం ఆధారంగా పర్సనల్ యాడ్స్ రూపొందించి, అన్యాయంగా ప్రయోజనాలను పొందినట్లు వాదించాయి. అయితే ఇప్పటివరకు దీనిపై తమకు లీగల్ నోటీసులేవీ అందలేదని మెటా వర్గాలు వెల్లడించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.